తెలుగు గత వారం రోజుల్లో పై విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha
Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
29-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 271 పేజీలు: 14 వెల: 6.50

భారతీయ అమెరికన్ల మద్దతు కమలాహ్యారిస్‌కే
5లో
వచ్చే యేడాది నుంచి వీసా లేకుండా రష్యా పర్యటన

# ఆర్థిక పరిపుష్టికి కార్యాచరణ


సోమవారం ఆర్థికశాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

### జీఎస్టీ వృద్ధిరేటు లక్ష్యాలను మించి ఉండాలి
### బకాయిల వసూళ్లపై శ్రద్ధ వహించాలి
### యేటా 15శాతం మించి వృద్ధిరేటు పెంచాలి
## ఆర్థికశాఖ అంతర్గత సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 28ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని సంక్షేమా భివృద్ధి రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశలో ప్రభుత్వం చేపట్టే దిశలో చేపడుతున్న ప్రతి పథకం, ప్రణాళిక విజయవంతంగా అమలు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆ దిశలో రాష్ట్రానికి అన్ని విధాలుగా ఆదాయ వనరులను వృద్ధి చేయాలన్నారు. జీఎస్టీ వృద్ధి రేటును లక్ష్యాలకు మించి పెంచాలనే దిశలో సూచనలు చేసారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో బకాయిలు, పన్నులు ఇతరంశాలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రానికి ఆయా ఆదాయార్జన రంగాలపై అధికార రంగం దృష్టిని కేంద్రీకరించాలన్నారు. వాణిజ్య, పారిశ్రామిక రంగాల నుంచి రావాల్సిన బకాయిలు వసూళ్ళపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉందన్నారు. సోమవారం సచివాలయంలో రాష్ట్రంలో ఆర్థిక శాఖకు సంబంధించిన సీఎం చంద్రబాబు అంతర్గత సమావేశాన్ని నిర్వహించారు. ఆదాయ వనరుల వృద్ధితో పాటు ఆయా కార్యక్రమాల తీరుపైన సీఎం చంద్రబాబు పలు కీలకాదేశాలు అధికారులకు జారీ చేసారు. వచ్చేనెలలో జరిగే శాసనసభా సమావేశంలో పూర్తిస్థాయి ఆర్థిక ప్రణాళిక అమలు, ఆయా ప్రాధాన్య తరంగాలకు నిధుల కేటాయింపు తదితరంశాలపై సీఎం చంద్రబాబు అధికారులనుంచి కీలక సమాచారం తీసుకున్నారు. దీపావళి నుంచి దీపం పథకం కింద తొలి విడుత ఉచిత గ్యాస్ సిలెండరు అందిస్తున్న నేపథ్యం, ఇందుకోసం నిధుల కేటాయింపు తదితరంశాలపైన సీఎం చంద్రబాబు మాట్లాడినట్లు సమాచారం వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 కింద ఏటా 15 శాతానికి మించి వృద్ధి రేటు సాధించే విధంగా జిల్లా మండల స్థాయి విజన్ >>2


సోమవారం న్యాయమూర్తులతో ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్

## ముగ్గురు అదనపు జడ్జిలు ప్రమాణం

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ మేరకు సోమవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరావు కుంచెం. తూటా చంద్ర ధనశేఖర్ చల్లా గుణరంజన్‌లచే అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ , జస్టిస్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలోని పలువురు న్యాయమూర్తులు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాద్ రెడ్డి ,హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై లక్షణరావు, పలువురు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సోమవారం హైదరాబాద్‌లో చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డును ప్రదానం చేస్తున్న అమితాబ్ బచ్చన్. చిత్రంలో అక్కినేని నాగార్జున, టి.సుబ్బిరామి రెడ్డి

## చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానం

### ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన అమితాబ్ బచ్చన్
### రచ్చగెలిచి, ఇప్పటికి ఇంటగెలిచా: చిరంజీవి

**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** అక్కినేని నాగేశ్వర్‌రావు (ఏఎన్నాఆర్) జాతీయ అవార్డు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన ఈవేడుకలకు ముఖ్య అతిధిగా బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ హాజరై చిరంజీవికి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి అక్కినేని కుటుంబసభ్యులు సహా,చిరంజీవి తల్లి అంజనాదేవీ ,విక్టరీ వెంకటేష్, రామ్‌చరణ్, నాని, సుబ్బిరామిరెడ్డి, నిర్మాత అశ్వినీదత్, బోయపాటి శ్రీను, నాగ్ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిరంజీవి మాట్లా డుతూ " సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నాఇల్లు అనుకునే >>2

# మహిళలకు అతిపెద్ద పండుగ

**తిరుపతి,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి,జనసేన, బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవులు లభిస్తాయని,దీపావళి కానుకగా అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లు అందజేస్తామని రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్‌స్టాంపులశాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఉచిత గ్యాస్‌సిలిండర్లు అందుకుంటున్న మహిళలు అతిపెద్ద పండుగ చేసుకోనున్నారని అన్నారు. 10లక్షల కోట్లరూపాయలు అప్పుల్లో ఉన్నామని, కేంద్రప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో, మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి అవగాహన లేక, పరిపాలన రాహిత్యంతో పలుసార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారం మోపారని విమర్శించారు. గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం జగన్‌దేనని, ఇప్పుడు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ముఖ్యమంత్రి,రాష్ట్రమంత్రులపై విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన అనగాని సత్యప్రసాద్ తొలి సారిగా సోమవారం ఉదయం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ తిరుపతిజిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యేలు, జనసేన ఎమ్మెల్యే, తిరుపతి జిల్లా టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. సోమవారం మధ్యాహ్నం జిల్లాకు చెందిన పార్టీల నేతలు, రాష్ట్రస్థాయి నేతలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం మీడియాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 130రోజుల పాల నను పూర్తి చేసుకున్నామని, ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే ముఖ్యమంత్రి అవిరామ కృషిచేస్తున్నారని అన్నారు.



సోమవారం తిరుపతిలో మీడియా మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

### దీపావళి కానుకగా ఉచితగ్యాస్ సిలిండర్లు
### పని చేసినవారందరికి త్వరలో పదవులు
### తిరుపతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రభుత్వం అమలుచేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు, ఫెన్షన్ పెంపు, రేషన్‌సరఫరా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు గురించి క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రజలకు తెలియజేయాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి ఉద్ఘాటించారు. దీపావళికి ఉచిత సిలిండర్లు అమ లుచేసి పండుగరోజు మహిళలు ఆనందంగా ఉండాలనేది చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రంలో జిల్లాల విభజనపై ఎలాంటి కసరత్తు చేయడంలేదని స్పష్టం చేశారు. మదనపల్లిలో సబ్‌కలెక్టర్ కార్యాలయం తగల బెట్టిన ఘటన, ఇప్పటికే బాధితుల నుండి 34,600 ఫిర్యాదులు అందాయని మంత్రి తెలిపారు. ఈ ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరుగు తోందన్నారు. వక్ఫ్‌బోర్డు భూముల అన్యాక్రాంతంపై కూడా విచారణ జరుగుతోందన్నారు. కూటమి నేతల్లో ఎక్కడా ఎలాంటి అసంతృప్తులు లేవని, అందరూ కలసికట్టుగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటుచేసిన వాటిల్లో పెద్దస్కామ్ జరిగిందని, విచారణ చేస్తున్నామన్నారు. కాలనీల్లో ఇళ్ళు వద్దన్నా, నివాసముండలేమని చెప్పినా వారికి ప్రత్యామ్నాయం ఆలోచన చేస్తామన్నారు. 130రోజుల్లో ప్రజా హితకార్యక్రమాలతో ముందుకువెళ తున్నామని, డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పాల్పడుతు న్నారని మంత్రి అనగాని ఎద్దేవాచేశారు. తల్లిని,చెల్లిని రోడ్డుకీడ్చిన జగన్‌లాంటి వ్యక్తిని ఇంతవరకు చూడలేదని అన్నారు.కుటుంబ సమస్యను పరిష్కరించుకుని ఆ తరువాత జనం గురించి జగన్ మాట్లాడాలని గట్టిగా రియాక్ట్ అయ్యారు. రాష్ట్రం కోసం, రాష్ట్రప్రజల సంక్షేమం కోసమే సిఎం చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నారని మంత్రి తెలిపారు. జగన్ కుటుంబ వివాదంతో మాకు సంబంధంలేదని, తిరుపతి జిల్లాలో సత్యవేడు నియోజకవర్గంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామన్నారు.



## గ్యాస్ పథకానికి రూ.895 కోట్లు విడుదల

విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి: ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం రాయితీ నిధులు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కంపెనీలు,పౌరసరఫరా సంబంధాల శాఖ తెరచిన ఖాతాలో ఈ నిధులు జమచేయనున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఎక్స్ ఆఫిషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు నెలలకు ఒక పర్యాయం సిలెండరును అందిస్తోంది.ఇందుకోసం అంటే మూడు సిలెండర్లు కలిపి రూ.2684.75 కోట్లు అవుతుందని అంచనా వేసింది.ఇందులో భాగంగా ఒక సిలెండరు రాయితీ మొత్తంగా రూ.895 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఈ దీపావళి నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు అందజేస్తోంది. ఈ సిలెండర్లు అందించిన 48 గంటలలోపు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ సొమ్మును జత పరుస్తోంది.



## రెండేళ్లలో 'సి-295' యుద్ధ విమానాలు రెడీ

### వడోదరలో తయారీని ప్రారంభించిన ప్రధాని మోడీ
### టాటా ఉంటే ఆయన సమక్షంలో జరిగేదన్న ప్రధాని

**వడోదర, అక్టోబరు 28:** గుజరాత్‌లో సి295 యుద్ధవిమానం, రవాణా విమానాన్ని తయారుచేసే కేంద్రానికి ప్రధానిమోడీ, స్పెయిన్‌ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు.గుజరాత్‌లోని వదోదరలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ ఏర్పాటు చేసింది. ఐరోపాకు చెందిన ఈసంస్థ బయటిదేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గత ఏడాది నుంచే భారత్‌కు రావడం మొదలయింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈప్లాంట్ మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్ స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. ఇటీవల భారత్‌ముద్దుబిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే నేడు ఇక్కడ మన మధ్య ఉం డేవారని, ఎక్కడ ఉన్నా ఆయన దీన్ని చూసి సంతోషిస్తారని మోడీ >>2

## బాణాసంచా పేలుడు ఏడిదలో ఒకరు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దీపావళి పండుగ ఆనందంగా జరుపుకోవాలనుకుని అందరూ కోరుకుంటారు. అజాగ్రత్తగా ఇంట్లో మందు గుండుసామాగ్రి నిల్వ ఉంచి ఔట్లు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పేలుడు ధాటికి పెంకుటిల్లు పైకప్పు కూలిపోయింది. ఔట్లు తయారు చేసు న్న వ్యక్తి మృతి చెందగా అతని భార్యకు తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. మండపేటరూరల్ ఎస్సై బాబు తెలిపిన వివరాల ప్రకారం మండపేట మండలం ఏడిద పంచాయతీ కార్యాలయం సమీపంలో కల్లు వెంకటకృష్ణ (30) దీపావళికి సంబంధించి ఔట్లు తయారు చేసేందుకు మందు గుండు సామాగ్రిని నిల్వ ఉంచాడు. వాటితో ఔట్లు తయారు చేసు న్నాడు. ఈనేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం అక్కడ >>2



## విద్యుత్ చార్జీలు పెంచడమే దీపావళి కానుకా?

### మాజీ సిఎం జగన్ ఎద్దేవా

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక విద్యుత్ చార్జీలు పెంచడమేనా? అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ప్రశ్నించారు. వచ్చే ఐదేళ్ల కరెంట్ చార్జీలు పెంచమంటూ ఎన్నికలక ముందు ఇచ్చిన హామీ ఏమైందంటూ వైఎస్ జగన్ నిలదీశారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేశారు వైఎస్ జగన్. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన వాగ్దానం గుర్తుచేస్తున్నా అంటూ చంద్రబాబు 2024 ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోను వైఎస్ జగన్ షేర్ చేశారు. తాము అధికారంలోకి వచ్చి ఉంటే విద్యుత్ చార్జీలు తగ్గించేవాళ్లం అని గతంలో చెప్పిన మీరు ఇప్పుడు ప్రజలు ఎంతగా వద్దని వేడుకున్నా వినిపించుకోకుండా రూ.6072.86 కోట్ల భారం వేయడం భావ్యమేనా? అని వైఎస్ జగన్ నిలదీశారు. ఇదే విషయంపై నిన్న చంద్రబాబును ప్రశ్నించిన వైఎస్ జగన్ తాజాగా వీడియోనుపోస్ట్ చేసి మరీ చంద్రబాబుపై పలు విమర్శలు చేసారు.చంద్రబాబు తప్పుడు వాగ్దానాలతో ప్రజల్లో భ్రమల్లో పెట్టారన్నారు.

## గత ప్రభుత్వ జీవోలు జిపిఐఆర్‌లో అప్‌లోడ్

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో రహస్యంగా ఉంచిన జీవోలను జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ గోప్యంగా ఉంచిన జీవోల న్నింటినీ ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈమేరకు సాధారణపరిపాలశాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం జీవోఐఆర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించి పాత జీవోలన్నింటినీ అం దులో అప్‌లోడ్ చేయాలని ఐటీ ఎలక్ట్రానిక్స్‌శాఖ అధికారులకు సూచించారు. వెబ్‌సైట్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటి వరకూ అన్ని ప్రభుత్వ ఉత్తర్వులూ జీవోఐఆర్ వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని సాధారణ పరిపాలన శాఖ పేర్కొంది.



సృజనాత్మక భవిష్యత్ నైపుణ్యాలపై వర్క్ షాప్‌లో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి.తదితరులు

## వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

### సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై యేటా లక్షమందికి ఉపాధి
### ప్రైవేటు సెక్టార్‌లో ఈయేడాది 2.5 లక్షల ఉద్యోగాలిచ్చేందుకు ప్రణాళికలు: సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతం చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని సొసైటీ పర్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్‌అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు.

సోమవారం విజయ వాడ సీడాప్ కార్యాలయంలో సృజనాత్మకత భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించి వర్క్ షాపులో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే 6 కొత్త పారిశ్రామిక విధానాలను ప్రక టించారని అవన్నీ పారిశ్రామికాభివృద్ధి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంనరతి మోడీ విజన్ అయిన వికసిత్ భారత్ 2047 ఆత్మనిర్భర్ భారత్‌కు మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శికతతో రూపొందించిన విజన్ మన తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

# అన్న క్యాంటీన్ పేరిట ఛారిటబుల్ ట్రస్టు

### విరాళాలకు ఆదాయ పన్ను మినహాయింపు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్లకు ఇచ్చే విరాళాలకు ఇక ఆదాయపన్ను మినహాయింపు లభించనుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వివిధ సంస్థల నుంచి కూడా విరాళాలు సేకరించనున్నారు. ఇందుకోసం అన్నక్యాంటీన్ పేరుతో ఛారిటబుల్ ట్రస్టును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందుకు ఆదాయపన్ను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల విభాగాల నుంచి అనుమతులు లభించాయి. వచ్చే నెలలో ట్రస్టు ప్రారంభమవుతుంది. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15న అన్నక్యాంటీన్లు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 204 క్యాంటీన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో మూడుపూటలా కలిపి రోజూ 1.50 లక్షల మందికిపైగా భోజనం చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రోజూ రూ. కోటికిపైగా రాయితీ కింద ఖర్చు చేస్తోంది. ఒక్కొక్కరికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ.90 కాగా ఇందులో రూ.15 వసూలు చేస్తూ మిగిలిన రూ.75 ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తోంది. అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చేందుకు పలువురు ముందుకు రావడంతో దీన్ని ఛారిటబుల్ ట్రస్టుగా మార్చాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక పట్టణాభివృద్ధిశాఖ చర్యలు చేపట్టింది. ట్రస్టు రిజిస్ట్రేషన్ పూర్తయింది. విరాళాల సేకరణకు ప్రత్యేకంగా వెబ్‌సైట్ సిద్ధం చేశారు. రాష్ట్రంలో మొదటిదశలో 100 అన్నక్యాంటీన్లలో పేదలకు భోజనం అందించేందుకు మూడు పూటలకూ కలిపి విడివిడిగా దాతల నుంచి విరాళాలు సేకరించేలా అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు. వంద క్యాంటీన్లలో అల్పాహారానికైతే రూ.5.95 లక్షలు చొప్పున విరాళాలు సేకరించనున్నారు. మూడు పూటలకూ కలిపి రూ.26.25 లక్షలు సమకూర్చాలి. విరాళాలిచ్చేవారికి ఆన్‌లైన్‌లోనే రసీదులు జారీ చేస్తారు. వీటిద్వారా ఆదాయపన్ను మినహాయింపుపొందొచ్చని అధికారులు చెబుతున్నారు. దాతల వివరాలు క్యాంటీన్లలో తెరలపై ప్రదర్శిస్తారు.



29-10pg2exHMNWJQER.qxd:29-10pg2exHMNWJQER.qxd 1/1/02 7:31 AM Page 1



# ఆర్థిక పరిపుష్టికి కార్యాచరణ

>> ప్రణాళికలను రూపొందించాలనిస్వర్ణాంధ్ర 2047 లో భాగంగా 2024-2029 ఏదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చుకుని ప్రతి శాఖ ద్వారా ఏటా 15 శాతం కంటే అధిక వృద్ధి రేటు సాధనకు కృషి చేయా ల్సిన ఆవశ్యకత ఉందని ఆదిశగా అన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 అప్డేట్ మరియు జిఎస్డీపి సెన్సిడైటేషన్ పై సోమవారంరాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ రాష్ట్రం లోని 686 మండలాలకు గాను విజయనగరం మచిలీపటనం నంద్యాల ఒంగోలు చిత్తూరు 5 అర్బన్ మండలాలు మినహా మిగతా మండలాలన్నిటిలో మండల విజన్ ప్రణాళికలు పూర్తి చేశారని అన్నారు. ముఖ్యంగా నిర్దేశిత 15 శాతం వృద్ధి రేటు సాధనకు గాను ఆయా జిల్లాలు, ప్రాంతాలు, రంగాలు వారీగా ప్రాము ఖ్యత గల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు రాయలసీమ జిల్లా ల్లో ఉద్యానవన రంగంలోను కోస్తా తీర జిల్లాల్లో ఆక్వారంగం తిరుపతి జిల్లాల్లో పర్యాటక రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే తీర ప్రాంత జిల్లాల్లో ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఉదాహరణకు శ్రీకాకుళం, విశాఖపట్నం కాకినాడ మచిలీపట్నం నెల్లూరు, వంటి జిల్లాల్లో మెరుగైన వృద్ధి రేటు సాధనకు అవకాశాలున్నాయని, తెలిపారు.



అమెరికాలో పెరోట్ బృందంతో మంత్రి నారా లోకేష్

# టెస్లా, పెరోట్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పెరోట్, టెస్లా సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానించారు. పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని ఆయనకు వివరించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో పోర్టులు, హైవేలు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై రాస్ పెరోట్ సానుకూలంగా స్పందించారు. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న టెస్లా సంస్థ సీఎఫ్‌వో వైభవ్ తనేజాతోనూ లోకేశ్ భేటీ అయ్యారు. ఆస్టిన్‌లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు తయారీ యూనిట్ల ఏర్పాటుకు అనంతపురం జిల్లా వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుందని వివరించారు.

2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుదుత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దీనికి టెస్లా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ బ్యాటరీ స్టోరేజీలో టెస్లా గ్లోబల్ లీడర్‌గా ఉందని వైభవ్ తనేజా తెలిపారు. రాష్ట్రంలో సౌరశక్తి వ్యవస్థలు, స్మార్ట్‌సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాల అమర్చడంలో భాగస్వామ్యం కావాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి సూపర్ ఛార్జింగ్ టెక్నాలజీ అమల్లోనూ పాలుపంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో టెక్నాలజీ పార్కులు ఏర్పాటు చేయాలని టెస్లా సీఎఫ్‌వోకు మంత్రి విజ్ఞప్తి చేశారు.





సోమవారం ఏడిదలో బాణాసంచా పేలుడు ధాటికి కూలిన ఇంటిపై కప్పు

# బాణాసంచా పేలుడు: ఏడిదలో ఒకరు మృతి

>> అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా ఔట్లు పేలాయి. పేలుడు ధాటికి వారు నివసిస్తున్న పెంకుటిల్లు పైకప్పు కుప్పకూలింది. శబ్దానికి చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులయ్యారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన వెంకటకృష్ణను మండపేట ప్రభుత్వాసుత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య కల్లు జయశ్రీకి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పక్క పోర్షన్‌లో ఉంటున్న మృతుడి తల్లిదండ్రులు కల్లు శ్రీనివాస్ సావిత్రులకు కూడా గాయాలయ్యాయి. వారికి ఇంటి పైకప్పు పెంకులు గట్టిగా తగిలాయి. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై ఐ.సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మండపేట అగ్నిమాకప దళ సిబ్బంది చేరుకున్నారు. దీనిపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనధికారికంగా ఇళ్లల్లో మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచితే ఇలాప్రాణాలపై వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా అనధికార మందుగుండు తయారీ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# ఆ'పాపం' కెసిఆర్‌దే!

## కాళేశ్వరం డిపిఆర్‌ను ఆమోదించింది ఆయనే

### జస్టిస్ ఘోష్‌కు కీలక డాక్యుమెంట్లు ఇచ్చిన మాజీ ఇఎన్‌సి

**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ బ్యారేజిలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్) ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని మూడు బ్యారేజిలకు సంబంధించిన సమావేశాల మినిట్స్,నోట్‌ఫైల్ లో రాసిన కీలక అంశాలను జస్టిస్ పిసిఘోష్‌కు మాజీ ఇఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు సోమవారం అందించారు. మూడు బ బ్యారేజిలలో నీరు ఎవరు నింపమని ఆదేశించారని జస్టిస్ ప్రశ్నించగా ఆనాటి ప్రభుత్వాధినేత కెసిఆర్ ఫైనల్‌చేసి నింపుమని ఆదేవించారని ఇఎన్‌సి వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ కుంగుబాటు ఆపరేషన్ మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోవడంతోనే జరిగిందని తెలిపారు. నల్లవెంకటేశ్వర్లు అన్నారం బ్యారేజికి చెందిన ఆక్సిస్‌చేంజ్ డాక్యూమెంట్లు, జియోటెక్నికల్ ఫౌండేషన్ టెస్టుల వివరాలకుసంబంధించిన తన వద్ద ఉన్నముఖ్యమైన డాక్యుమెంట్లు అందించారు.

మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని మహారాష్ట్రారైతులు ఆరోపిస్తూ జస్టిస్ పిసి ఘోష్‌కు లేఖను రాశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తాజా గా రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజి గడ్చిరోలి జిల్లాలో సిరొంచ తాలుకలో పదకొండు గ్రామాలకు చెందిన భూమిని సేకరించారని జస్టిస్‌కు వివరిస్తూ ఫిర్యాదు చేశారు. నిర్మాణం చేపట్టక ముందే సర్వే చేపట్టిన అధికారులు తప్పుడునివేదిక ఇచ్చారని రైతులు లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డలో ప్రభుత్వం కనీస ప్రమాణాలు పాటించలేదని వారు తెలిపారు. పదకొండు గ్రామాలకు చెందిన 378 హెక్టార్లు మాత్రమే సేకరణ చేస్తామని తెలిపినారనితీరాఇప్పుడు 563హెక్టార్లు ముంపకు గురవుతుందని వారు తెలిపారు. ముంపుపై రీ సర్వేచేసి నోటిఫై చేయాలని వారు కోరారు. భూములు కోల్పోయి ఇళ్ళు వున్నా వాటిని కూడా ముంపుగా ప్రకటించి నోటిఫై చేయాలని తరతరాలుగా వ్యవసాయం మీద ఆధారపడిన మాకు సాగుభూమి పోవడంతో మొత్తం జీవనాధరం కోల్పోతున్నామని తెలిపారు.

# జెత్వానీ కేసు..విద్యాసాగర్‌కు హైకోర్టులో చుక్కెదురు





**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయి నటి జెత్వానీ కేసులో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. విజయవాడ కోర్టు తనపై విధించిన రిమాండ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఇటీవల ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రిమాండ్‌రద్దుచేయాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం విద్యాసాగర్ పిటిషన్‌ను కొట్టివేసింది. అరెస్టు విషయంలో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది.

# వెంకటరెడ్డి కేసు..ఏపీఎండీసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మైనింగ్ శాఖ మాజీ డైరెక్టర్ వెంటరెడ్డి కేసు విషయంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు చేస్తున్నారు. ఇసుక టెండర్ల విషయంలో జరిగిన అవకతకవల్లో వెంటకరెడ్డి అరెస్టు అయిన విషయం తెలిసిందే . ప్రస్తుతం ఆయన విజయవాడజైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల వెంకటరెడ్డిని కస్టడీకి తీసుకొన్న ఏసీబీ అధికారులు పలు కీలక అంశాలపై విచారించారు.ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా సోమవారం ఉదయం నుంచి ఏపీఎండీసీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. సోదాలకు సంబంధించి ఏసీబీ అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.



అవార్డు స్వీకరించిన సందర్భంగా అమితాబ్ బచ్చన్‌కు పాదాభివందనం చేస్తున్న చిరంజీవి

# చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానం

>> పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజెండరీ పురస్కారం ప్రధానం చేయబోయారు. ఆసమయంలో చాలా ఆనందమేసి ధన్యుణ్ని అనుకున్నా, కానీ ఆరోజు కొన్ని ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కొందరు హర్షించని ఆసమయంలో ఆ పురస్కారం తీసుకోవడం సము చితం అనిపించలేదు. అందుకే ఆరోజు ఆ అవార్డుని ఒక్యాప్సుల్ బాక్స్‌లో పడేసి ..నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుంటా అని చెప్పాను. అంటే ఆరోజు నేను ఇంట గెలవలేదు. ఈరోజు ఏఎన్నార్ అవార్డును అందుకున్న రోజున ఇప్పుడు అనిపిస్తుంది "నేను ఇంట గెలిచాను ..రచ్చ గెలిచాను "అని..అందుకే ఈపురస్కారం గురించి చెప్పడానికి నాగార్జున ,వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా ఆనం దించాను. నాకు పద్మభూషణ్, పద్మవిభూషణ్, గిన్నిస్‌బుక్‌లో స్థానం..ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈఅవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నావాళ్లు నన్ను గుర్తించి నాకు అవార్డు ఇస్తుండటం నాకు గొప్పవిషయం అనిపించింది. అందుకే నాగార్జునతో నాకు అన్ని పురస్కారాలకు మించి అవార్డు అని చెప్పా..ఇదే మాట స్టేజిమీద చెప్పాలి అనుకున్నా .ఇప్పుడు చెప్పాను "అని చిరంజీవి తన ఆనందాన్ని తెలిజేశారు.

**మాఅమ్మ అక్కినేని వీరాభిమాని...** "మా అమ్మను ఇక్కడ ఫ్రంట్‌సీట్‌లో కూర్చో బెట్టడానికి ఓకారణం ఉంది. ఎఎన్నాఆర్ అభి మానుల్లో సీనియర్ మోస్ట్‌ఫ్యాన్స్ ఎవరన్నా ఉన్నా రంటే అది అమ్మే. ఎలాంటి ఫ్యాన్స్ అనేది తెలియాలంటే కొన్నేళ్ల క్రితం జరిగిన సంఘటన గురించి చెప్పాలి. అమ్మ మొగల్తూరులో గర్భిణీగా ఉంది. నెలలు నిండి ప్రసవానికి సిదమవుతుంది. ఆమె కడుపులో ఉన్న జీవి ఈచిరంజీవి. ఆసమయంలో నాన్నను అమ్మ ఒకోరిక కోరింది. "నాగేశ్వర్‌రావు సినిమా 'రోజులు మారాయి' రిలీజైంది. నేను వెళ్లి చూడాలి మళ్లీ తర్వాత అంటే కుదరదు. ప్రసవం అయితే బయటకు పంపరు "అంది. బస్సు వసతులు సరిగ్గా లేనప్పుడు జట్కాబండి ఏర్పాటు చేశారు నాన్న.బండిలో వెళ్తుండగా..బస్సుకు దారిచ్చే క్రమంలో తిరగబడింది. మొత్తంగా పొలంలో బండి సహా అమ్మ, నాన్న తిరగబడ్డారు. దీంతో తిరిగి ఇంటికి వెళ్లిపోదాం అని నాన్న అంటే లేదు లేదు నేనే సినిమాకు వెళ్ళాల్సిందే. అని పంతం పట్టి సినిమా చూసింది. అంత పిచ్చి అమ్మకు సినిమాలంటే ..అందులోనూ నాగేశ్వరరావు సినిమాలంటే మరీ అభిమానం" అని చిరంజీవి పేర్కొన్నారు.

**ఆరోజు అమితాబ్ మాటలు విన్నాక ..నానోట మాట రాలేదు.**

"నాగురువు, నా మెంటర్ స్ఫూర్తి దాత అమితాబ్ బచ్చన్‌కు ముందుగా ధన్యవాదాలు. నాకు ఎప్పుడు ఏమంచి జరిగినా,నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయి. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వది స్తుంటారు. ఆయన లాంటి బిగ్‌స్టార్ నాకు ఈఅవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం "అని అన్నారు. "పద్మభూషణ్ అవార్డు వచ్చిన ప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆసమయంలో అమితాబ్ నాగురించి "చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా"అని చెప్పారు. ఆమాటల విన్నాక నాలో చిన్న వణుకు అనిపించింది. నానోట మాట రాలేదు. ఆరోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి ఎలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్‌షా చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటినుంచి ఆమాటలు రావడం అంటే ఎంతపెద్ద విషయమో కదా.ఆయన మాటలు నాకు ఎంతాగానో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవి "అని అన్నారు.

# రెండేళ్లలో 'సి-295' యుద్ధ విమానాలు రెడీ

>> నివాళి అర్పించారు. స్పెయిన్‌ప్రధాని పెడ్రోసాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్ టాటాల భాగస్వామ్యం భారత వైమానికరంగ పురోగతికి బాటలు వేస్తుందన్నారు. ఇతర ఐరోపాదేశాలు భారత్‌కు వచ్చేందుకు ఇది ద్వారాలు తెరిచిందని తెలిపారు. రెండేళ్ల తర్వాత కచ్చితంగా తొలి విమానం డెలివరీచేస్తామని టాటాసన్స్ ఛైర్మన్ ఎన్‌చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఆరోజు మళ్లీప్రధాని ఇక్కడకు వచ్చి ఆవిష్కరించేందుకు వీలుగా తేదీని రిజర్వుచేసేలా పిఎంఒను కలిసి పనిచేస్తామన్నరు. టాటాగ్రూప్‌నకు చెందిన 200 మంది ఇంజనీర్లు ఇప్పటికే స్పెయిన్‌లోశిక్షణ పొందుతున్నారన్నారు. తాము 40 ఎస్ఎంఇలతోకలిసి పనిచేస్తున్నామని చంద్రశేఖరన్ వివరించారు. ఈ ప్రాజెక్టుకోసం 2012నుంచే దివంగత రతన్‌టాటా కృషిచేసినట్లు చెప్పారు. ఎయిర్‌బస్ సంస్థతో స్నేహ సంబంధాలునడిపి ఈభాగస్వామ్యానికి పునాదివేసారన్నారు. అంతకుముందు మోడీ పెడ్రోసాంచెజ్ వదోదరలో రోడ్‌షో నిర్వహించారు. రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ఎక్స్‌లో స్పందిస్తూ ఈనెల 28న భారత వైమానికరంగంలో ప్రత్యేక రోజు అన్నారు. భారత్‌కు 56 సి 295 విమానాల సరఫరాకు 2021 సెప్టెంబరులో రూ.21,935 కోట్లతో ఒప్పందం జరిగింది. వీటిలో 16 విమానాలు స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ సంస్థ కర్మాగారంనుంచి అందుతాయి. మిగిలినవి వదోదర యూనిట్‌లో సిద్ధం అవుతాయి. కాలం చెల్లిన ఆవ్రో748 విమానాల స్థానంలో భారత వాయుసేన వీటినిప్రవేశపెట్టింది. సి.295కి సంబంధించినవిడిభాగాల ఉత్పత్తి హైదరాబాద్‌లోని మెయిన్‌కన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో ఇప్పటికే ప్రారంభించారు.

**సి 295 విమానాల్లో కొన్ని ప్రత్యేకతలున్నాయి:** 40 నుంచ45 మంది పారాట్రూపర్లు 70 మందిప్రయాణీకులు వెళ్లవచ్చు. 5-10 టన్నులు వస్తువుల రవాణాచేసే సామర్థ్యంతో వీటిని తయారుచేస్తారు. భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ అభివృద్ధిచేసిన ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌సూఇట్‌లు 56 విమానాల్లో అమరుస్తారు. తక్కువ దూరం రన్‌వేతోపాటు తాత్కాలికంగా అభివృద్ధిచేసిన ప్రాంతాలనుంచి కూడా టేకాఫ్ చేసే సామర్థ్యం వీటికి ఉంటుంది. ఈ విమానాలకోసం 13,400 డీటైల్ భాగాలు, 4600 సబ్ అసెంబ్లీస్, ఏడు ప్రధాన బాగాల అసెంబ్లింగ్‌లప్రక్రియ భారత్‌లోనే జరగనుంది. దేశీయంగా 125 ఎస్ఎంఇలను టాటా గ్రూప్ గుర్తించింది. ఈ ప్రాజెక్టులతో ప్రత్యక్షంగా 600 మంది అత్యున్నతనైపుణ్యాలున్నవారికి ఉపాధిలభిస్తుంది. మరో మూడువేలమందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు, మూడువేలమంది మధ్యశ్రేణి నైపుణ్యాలున్నవారికి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టుకోసం స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ కేంద్రంలో సుమారు 240 మంది ఇంజనీర్లు శిక్షణ పొందుతారు.

# బడాబాబుల సంపాదనతో పిల్లలు హాంగామా

### జన్వాడ ఫామ్ హౌస్ కేసులో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు28:** జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్,బంజారా హిల్స్‌లో దాదాపు 55 నుంచి 60 పబ్బులు ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12,జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో ప్రతి రోజూ ఒక యాక్సిడెంట్ జరుగుతుంది. పబ్‌ల బయట డ్రైవ్‌లు పెట్టి ప్రమాదాలు నివారించాలి. బడా బాబులు సంపాదిస్తుంటే వారి పిల్లలు పబ్‌లలో హంగామా చేస్తూ ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్నారు' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పబ్‌లకు సైతం కొన్ని నిబంధనలు విధించాలని ఈ మేరకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌కు ఆయన సూచించారు. మరోవైపు జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారని, అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల కోర్టును ఆశ్రయించాడు. రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌ను విచారించిన హైకోర్టు... కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇచ్చింది. రెండు రోజుల తర్వాత పోలీసుల ముందు హాజరు కావాలని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 29-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.10.32
ఉత్తర సా.6.33
వర్జ్యం : తె.4.03-5.52
దు.ఉ.8.31-9.17
(2) రా.10.24-11.10
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు సన్నిహితుల సాయంతో బయట పడతారు.

**వృషభం:** రాజకీయ, కళారంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలమై సమయం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**మిథునం:** నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వుంటాయి.

**సింహం:** కొత్త బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలలోని వారికి అన్ని విధాలా కలిసి వచ్చే సమయం.వాహనాల పట్ల జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్పధనలాభం పొందుతారు.

**కుంభం:** బాధ్యతలు పెరిగి ఉక్కిరి బిక్కిరి కాగలరు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** పనులలో ఆటంకాలు ఎదురైనా చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 239263
2nd Prize Rs.7000/- 72829
3rd Prize Rs.3500/-
00333 00971 03471 10389 26205
41597 48477 50908 67548 88037
4th Prize Rs.200/-
0108 0178 1003 3780 4397
5287 6492 6586 7314 9027
5th Prize Rs.100/-
1989 2199 4815 5611 5713
6884 7073 9493 9623 9634
6th Prize Rs.50/-
0000 2809 4203 5564 6957 8084
0114 2844 4306 5583 6959 8341
0285 3062 4356 5584 6970 8409
0793 3239 4375 5592 7037 8498
0915 3381 4382 5596 7293 8573
1284 3400 4408 5658 7348 8781
1466 3466 4471 5729 7385 8945
1507 3716 4614 5835 7502 9189
1695 3901 4848 6001 7592 9300
1743 3965 4875 6190 7739 9397
2180 3982 5031 6313 7744 9429
2329 3990 5117 6613 7879 9708
2384 4010 5247 6649 7971 9777
2417 4094 5268 6676 8005 9780
2564 4115 5319 6702 8019 9855
2589 4166 5395 6726 8033
2623 4172 5397 6811 8040

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 620092
2nd Prize Rs.7000/- 19988
3rd Prize Rs.3500/-
06888 38223 42286 46812 57190
59509 61943 79961 80126 97516
4th Prize Rs.200/-
1892 2195 4029 4263 4312
4472 5382 7004 7376 7818
5th Prize Rs.100/-
1157 1568 1676 3042 3398
3597 4752 4823 5970 6742
6th Prize Rs.50/-
0007 1839 3785 5166 6286 8079
0072 1979 3878 5189 6486 8175
0223 2122 3880 5459 6513 8205
0388 2285 3909 5474 6596 8507
0501 2355 4063 5597 6676 8681
0574 2420 4178 5669 6769 8976
0607 2431 4192 5672 6817 8996
0764 2589 4243 5847 6918 9259
0774 2798 4279 5876 6976 9326
0996 2896 4344 5915 6994 9385
1092 3059 4389 5958 7013 9588
1155 3184 4501 6039 7211 9631
1194 3199 4620 6042 7322 9648
1301 3380 4847 6077 7344 9679
1692 3454 5003 6080 7558 9777
1763 3581 5055 6232 7807
1831 3740 5109 6235 7915

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 056330
2nd Prize Rs.7000/- 05840
3rd Prize Rs.3500/-
11097 17137 26245 32185 32792
44267 46125 69583 77490 91747
4th Prize Rs.200/-
0040 0122 1980 4438 4629
7366 7616 8420 8460 9771
5th Prize Rs.100/-
0197 1588 3222 3497 5354
7126 7289 9567 9580 9650
6th Prize Rs.50/-
0063 1440 3080 5652 6779 8443
0165 1446 3115 5730 6791 8522
0186 1612 3148 5733 6836 8683
0256 1620 3215 5817 6850 8904
0281 1805 3301 5850 6863 8935
0317 2021 3776 6034 7010 8998
0355 2094 3875 6075 7175 9002
0594 2204 3976 6087 7239 9035
0608 2264 3977 6256 7241 9137
0740 2490 4271 6272 7301 9270
0775 2555 4583 6322 7350 9620
0863 2561 4705 6355 7429 9685
1134 2651 4875 6574 7522 9721
1151 2724 5187 6638 7718 9819
1153 2761 5251 6643 7858 9937
1336 2847 5426 6684 8031
1360 2976 5435 6724 8370

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 435761
2nd Prize Rs.7000/- 92401
3rd Prize Rs.3500/-
11661 15921 17733 27091 28242
48673 59811 64242 81583 99111
4th Prize Rs.200/-
0390 1216 1523 2724 3379
4784 6050 7014 7168 9179
5th Prize Rs.100/-
1531 1867 2009 2360 2965
6149 6387 7167 7552 8814
6th Prize Rs.50/-
0346 1986 3932 5252 7026 8628
0366 2116 4023 5336 7051 8640
0508 2367 4190 5516 7113 8939
0546 2548 4203 5528 7151 9171
0572 2622 4293 5730 7224 9216
0813 2661 4545 5830 7785 9284
0839 2858 4617 5860 7829 9305
0857 2935 4627 5894 7901 9455
1160 2946 4650 5986 8122 9607
1219 3054 4787 6092 8188 9669
1322 3090 4790 6108 8419 9761
1380 3186 4845 6349 8436 9856
1444 3345 4890 6457 8461 9894
1456 3381 4926 6743 8469 9918
1663 3533 5068 6815 8509 9922
1687 3552 5138 6922 8546
1692 3605 5169 6948 8602

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 271427
2nd Prize Rs.7000/- 02201
3rd Prize Rs.3500/-
00893 09351 24708 32483 36106
73950 81274 94306 94836 97482
4th Prize Rs.200/-
1280 1939 3259 4771 4864
6183 6345 7004 9265 9937
5th Prize Rs.100/-
0594 1180 2524 2987 5667
7025 7355 7974 8809 9214
6th Prize Rs.50/-
0049 2642 4081 5351 6893 8223
0236 2690 4299 5481 7008 8372
0241 2710 4430 5506 7132 8456
0773 2741 4478 5510 7178 8621
0820 2818 4494 5749 7232 8730
0901 2833 4575 5800 7255 8814
1093 2835 4634 5952 7260 8848
1137 2859 4652 6045 7296 8975
1246 2976 4850 6072 7478 9036
1340 3166 4912 6110 7592 9101
1354 3226 4934 6220 7613 9169
1537 3239 5008 6237 7617 9220
1792 3485 5056 6337 7652 9519
1812 3615 5087 6342 7730 9538
1957 3825 5120 6540 8016 9732
2036 3918 5231 6646 8044
2484 4009 5240 6714 8201

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 534888
2nd Prize Rs.7000/- 82655
3rd Prize Rs.3500/-
03638 08893 19804 59502 72948
78388 82968 96303 96825 98606
4th Prize Rs.200/-
1362 1659 2911 3566 3751
4527 4809 4826 6767 8781
5th Prize Rs.100/-
0011 0341 2096 2413 3854
5156 5183 5584 6782 9453
6th Prize Rs.50/-
0224 2715 4409 6533 7885 8867
0381 2807 4532 6542 7918 8925
0560 2922 4672 6562 7968 9002
0674 3108 4752 6929 7988 9055
0688 3156 4804 6955 8003 9085
0797 3238 4871 7094 8168 9103
0822 3392 4891 7112 8270 9115
0962 3418 4934 7272 8319 9150
0967 3729 5003 7423 8433 9555
1210 3767 5004 7433 8484 9806
1392 3915 5150 7447 8498 9843
2280 3921 5380 7485 8555 9847
2300 3923 5654 7571 8651 9863
2306 3951 5847 7688 8669 9898
2341 3953 5996 7707 8815 9927
2406 4018 6181 7768 8819
2538 4042 6205 7825 8845

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 862638
2nd Prize Rs.7000/- 67684
3rd Prize Rs.3500/-
30202 31351 40787 44573 48621
49631 66007 74217 76592 80153
4th Prize Rs.200/-
0418 0843 1465 1854 2336
3158 4061 4814 6454 9987
5th Prize Rs.100/-
0942 1346 1439 4003 5464
6440 7066 7172 8877 9030
6th Prize Rs.50/-
0079 1061 3240 4696 6414 8182
0127 1203 3250 5040 6455 8202
0164 1354 3293 5115 6513 8222
0177 1536 3334 5145 6514 8303
0318 1542 3377 5230 6651 8314
0531 2133 3461 5300 6813 8391
0591 2192 3558 5515 6847 8497
0597 2318 3563 5551 7061 8523
0636 2445 3628 5671 7123 8718
0718 2603 3702 5733 7306 8896
0819 2639 3843 6006 7330 9011
0838 2659 3939 6172 7449 9032
0868 2697 3996 6297 7583 9149
0924 2779 4038 6298 7750 9728
0960 3011 4271 6302 7922 9781
0988 3079 4517 6324 8039
1060 3208 4640 6338 8157

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 948993
2nd Prize Rs.7000/- 63438
3rd Prize Rs.3500/-
02996 35818 37168 40056 45245
57637 63435 78827 98362 99843
4th Prize Rs.200/-
0308 0322 0460 1812 3908
5956 6592 7816 8492 8696
5th Prize Rs.100/-
0495 1956 2306 3076 5697
5827 6231 7878 8153 9213
6th Prize Rs.50/-
0259 2235 3854 5265 6827 8444
0293 2320 4010 5283 6927 8465
0310 2380 4079 5380 6951 8575
0397 2452 4178 5645 6971 8703
0575 2556 4179 5670 7137 8915
0579 2802 4234 5769 7396 9077
0691 2891 4421 5778 7422 9178
1055 2914 4609 5826 7448 9288
1117 2921 4618 5907 7501 9298
1336 2933 4649 6109 7709 9431
1461 3188 4666 6311 7773 9496
1687 3364 4762 6359 7861 9733
1796 3384 4827 6427 7971 9797
1843 3462 4859 6464 7984 9929
1865 3551 4880 6498 8020 9979
2086 3807 4918 6562 8325
2125 3824 5166 6665 8368

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 132535
2nd Prize Rs.7000/- 23536
3rd Prize Rs.3500/-
12009 18820 35016 37601 37880
44111 55516 71810 75832 82462
4th Prize Rs.200/-
1060 2482 2759 3472 3902
5132 7652 8031 9258 9551
5th Prize Rs.100/-
0723 3126 3471 3595 3855
5078 6997 7108 8202 9325
6th Prize Rs.50/-
0550 2775 5010 6363 7407 9120
0729 2986 5215 6377 7503 9254
0733 3181 5248 6439 7530 9372
0951 3430 5314 6475 7540 9465
0977 3489 5572 6593 7558 9600
1089 3497 5660 6655 7579 9674
1145 3568 5801 6659 7585 9730
1204 3760 5904 6749 7835 9804
1253 3801 5927 6771 8148 9809
1261 3887 5963 6851 8177 9823
1574 3928 5981 6885 8518 9835
1579 3971 5990 6920 8543 9840
1823 3977 6000 6956 8600 9843
2067 4314 6047 7014 8650 9863
2229 4404 6138 7214 8737 9920
2581 4414 6266 7241 8860
2644 4474 6328 7389 9009

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 637161
2nd Prize Rs.7000/- 54895
3rd Prize Rs.3500/-
00571 09206 22954 27182 38991
50592 62694 66292 79134 86483
4th Prize Rs.200/-
0448 2698 3065 4530 4589
5285 5404 6283 7723 8833
5th Prize Rs.100/-
0042 0554 1998 2257 3197
3769 5079 5711 6074 8270
6th Prize Rs.50/-
0060 1374 3502 5097 6806 8651
0113 1394 3542 5156 6976 8661
0170 1460 3640 5220 7061 9096
0211 1773 3862 5230 7079 9116
0311 1882 3866 5265 7083 9297
0413 2144 4131 5377 7316 9437
0549 2181 4136 5450 7347 9509
0623 2355 4231 5459 7584 9567
0715 2382 4281 5984 7616 9589
1002 2651 4480 6125 7638 9654
1114 2676 4497 6148 7783 9730
1149 3015 4571 6214 7902 9912
1202 3098 4579 6222 7995 9918
1257 3202 4647 6416 8005 9987
1278 3252 4678 6581 8013 9994
1316 3306 4704 6703 8322
1370 3413 4973 6728 8506

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 564843
2nd Prize Rs.7000/- 86704
3rd Prize Rs.3500/-
18149 18744 29868 31969 42713
53312 64292 75569 86174 97304
4th Prize Rs.200/-
0832 4627 4950 5607 6237
6416 6561 7344 8028 8162
5th Prize Rs.100/-
0278 1253 1438 4563 6685
8216 8513 8683 8957 9143
6th Prize Rs.50/-
0025 1832 3790 5383 7510 8868
0262 1872 3803 5557 7590 8925
0394 1874 3842 5924 7656 9138
0518 2217 3866 5926 7778 9175
0682 2281 3867 5952 7895 9210
0739 2386 3999 6004 7916 9247
0979 2517 4122 6153 8069 9356
1058 2609 4450 6175 8072 9409
1133 2741 4658 6315 8225 9441
1154 2785 4796 6347 8249 9445
1206 2933 4824 6412 8418 9549
1378 3185 4859 6571 8431 9621
1487 3207 4869 6583 8543 9831
1585 3313 4875 6752 8568 9886
1597 3513 4960 6776 8624 9974
1754 3725 4973 6878 8718
1791 3783 5280 7350 8795

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 728744
2nd Prize Rs.7000/- 96566
3rd Prize Rs.3500/-
17371 17827 28350 39441 41837
63326 63658 85346 85494 96237
4th Prize Rs.200/-
0783 5041 6004 6170 6201
7485 8143 8261 8425 9140
5th Prize Rs.100/-
0309 1049 1663 2624 2743
3997 5097 6645 7461 9286
6th Prize Rs.50/-
0212 1743 3600 5220 6804 8531
0300 1809 3762 5315 7056 8826
0369 1873 3792 5339 7208 8897
0524 2043 3871 5395 7345 8941
0676 2174 4031 5538 7383 8973
0692 2242 4364 5560 7464 8998
0781 2257 4396 5613 7505 8999
0887 2418 4459 5630 7594 9246
0963 2524 4468 5648 7754 9475
0986 2590 4561 5671 7901 9561
1156 2720 4652 6273 7932 9601
1334 2861 4678 6281 8069 9700
1340 2929 4856 6295 8169 9760
1445 2947 4880 6381 8303 9764
1531 3126 5060 6421 8339 9956
1648 3359 5142 6466 8382
1741 3489 5183 6625 8421



సిఎంకు తాను వేసిన చిత్రాన్ని బహూకరిస్తున్న విద్యార్థిని లాస్య

# అభిమాన నేతకు విద్యార్థిని జ్ఞాపిక

## - సంతోషం వ్యక్తంచేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి :** తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పటమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం, తన స్వహస్తాలతో గీసిన చంద్ర బాబు రేఖా చిత్రాన్ని తీసుకుని సోమవారం ఆమె సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో ఆయన ఆనందంతో మురిసిపోయారు. సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిదికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక అంటూ చిత్రంపై రాసింది. ఇది ముగ్ధుడైయ్యారు.

# జగన్ మీడియా ముందుకు రావడం విడ్డూరం

## - రెడ్‌బుక్ దెబ్బ అంటూ తప్పుడు మాటలు వద్దు
## - వైఎస్సార్సీ ప్రారంభంలో ఉన్న వారు నేడు లేనే లేరు
## - కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
## - దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మీడియా ముందుకు రావటం విడ్డూరంగా వుందని, అధికారంలో ఉన్నప్పుడు కనిపించని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరచూ మీడియా ముందుకు రావటం హాస్యాస్పదంగా ఉందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని సీతంపేటలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అస్తమానను రెడ్ బుక్ సంప్రదాయం వచ్చిందని విశాఖలో ఇల్లు కూల్చివేతతో మొదలుపెట్టారని ఆక్షేపించారు. పాలన మొదలుకాగానే లోనే విశాఖలో భూములు స్వాధీనం, ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారన్నారు. ముద్దులు పెడతారు తరువాత రోడ్డుపైకి తీసుకువస్తారని మాయ మాటలు ప్రజలు నమ్మరన్నారు. గుడ్ బుక్ ఎక్కడ ఉందని దొంగల దౌర్జన్యాలను ప్రోత్సహిస్తారన్నారు. శవరాజకీయాలు కు కీలకం గా నాయకుడు జగన్ అని అన్నారు. వైసీపీ పార్టీ ప్రారంభం లో ఉన్నవారు నేడు ఎవరు లేనే లేరు అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా పనిచేస్తుందని, రాష్ట్రంలో అద్భుతంగా కూటమి ప్రభుత్వం పాలిసు_ందన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా ను పెంచి పోషించిన ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. మరో నాయకుడు ఎదుగుదల అంగీకరించకుండా ఒంటరి పోకడతో పాలించిన ముఖ్యమంత్రి జగన్ అని వివరించారు. లక్షలు కోట్లు స్కాం, ఇసుక, మైనింగ్ శాఖలో చేశారు. నేడు ఉచిత ఇసుకపై మాటలాడటం విడ్డూరంగా వుందన్నారు. గత పాలనలో జరిగిన అవకతవకలు పై విచారణ చేయాలని ముఖ్యమంత్రి కోరుతున్నాం అని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ను నిర్వీరం చేసి అక్రమ సంపాదన వైసీపీ నాయకులు సంపాదించుకున్నారు. జగన్ పై షర్మిల మాట్లాడిన మాటలు అన్నీ నిజాలు అని తెలిపారు. విజయ సాయిరెడ్డి కి అన్ని తెలిసిన జగన్ భజన చేస్తున్నారని ఆక్షేపించారు. వైసీపీ పార్టీ మునిగిపోతుందని



భయం తో గుడ్ బుక్ డ్రామ చేస్తున్నారు. జగన్ ఓడిపోవాలని వైసీపీ నాయకులకు కూడా ఓటు వేయలేదని వివరించారు. దొంగలు దౌర్జన్యాలు ప్రోత్సహిస్తారు అని, నమ్ముకున్న వారు పుట్టగతులు లేకుండా పోయారు అని అన్నారు. మోస పోయారు తలుపులు తెరిస్తే పది మంది కూడా బయటకు వెళ్లి పోతారు అన్నారు. పోలవరం పూర్తి చేయలేదు, మద్యపానం నిషేధం, రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు ఏది ఎక్కడా...? నాలుగు నెలల్లో ప్రజా వ్యతిరేకత వచ్చింది అని జగన్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎక్సైజ్ శాఖలో 20వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తో ఈ శాఖ ఉనికి కోల్పోయిందని ఇసుక ర్యాంప్‌లు మెటల్ మీద దోపిడీ చేసి బతికే వారు. వైసీపీ హాయాంలో ఎక్సైజ్ శాఖ నిర్వీర్యం అయ్యేలా ప్రభుత్వ మద్యం షాపులు ఏర్పాటు చేశారన్నారు. మిధున్‌రెడ్డి మూడు కోట్లు వంతున ముడుపులు వసూలు చేశారు. మైన్స్ రెండు కోట్లు వసూలు చేశారు. రాజ్‌రెడ్డి ద్వారా మిధున్‌రెడ్డి లీలలు బయటకు వస్తాయి. ఈ కుంభకోణాలు మీద విచారణ చేయాలని సీఎం ను కోరానన్నారు. ఎంవీవీ అవినీతి పరుడు, దురా ్మర్గుడు అని, అక్రమంగా నిర్మాణాలు చేయటం ఎంవివికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. విజయసాయిరెడ్డి మాట వింటారు అనే ఒక్క సాకుతో విసి ప్రసాద్‌రెడ్డి ఏయూని బ్రష్టు పట్టించారు అని తెలిపారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో చత్తీస్‌గఢ్ గవర్నర్ రామన్‌దేక



**తిరుమల,అక్టోబర్ 28ప్రభా తవార ్రపతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరని ్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్ధించినట్లు ఛత్తీస్‌ఘడ్ గవర్నర్ రామన్‌దేక తెలిపారు. సోమవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - టిటిడి ఇఒ శ్యామలరావు


**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో వెలసిన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లుచేయాలని, భక్తులకు సౌకర్యవంతంగా అన్ని సదుపాయాలు కల్పించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. నవంబర్ 28నుండి డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, ఆలయం ముందు, ఆలయ మాఢవీధులు, తోళప్పగార్డెన్స్, శిల్పారామంప్రాంతాల్లో ఏర్పాట్లు, పుష్పాలంకరణలు,వాహనసేవల విశేషాల్లో భక్తులకు దర్శనాలు వంటివాటిపై ఇఒ సమీక్షించారు.

# జగన్ ఆస్తుల కోసం దారుణంగా వ్యవహారిస్తున్నారు:వైఎస్ షర్మిల

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఆస్తుల కోసం దారుణంగా దిగజారి వ్యవహారిస్తున్నాడని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. తన ఆస్తుల్లో నలుగురు మనవలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని విజయసాయిరెడ్డి తన బిడ్డల మీద ప్రమాణం చేయగలరా? అని ఆమె సవాల్ విసిరారు. జగన్ మోచేతి నీళ్లు తాగి రాజకీయంగా ఆర్థికంగా బలపడిన విజయసాయిరెడ్డి ఇలా కాకపోతే ఇంకెలా మాట్లాడతారని ఆమె మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ పై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేతను కుమారుడి పెళ్లికి ఆహ్వానిస్తే తన చీర గురించి విపరీతార్థాలు తీసేవాళ్లకు సభ్యత, సంస్కారం ఉంటాయని ఎలా అనుకోవాలని విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో విజయసాయిరెడ్డి చేసిన విమర్శలపై షర్మిల తీవ్రంగా స్పందించారు. సమావేశంలో చదివింది జగన్ స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా? అని విజయసాయిరెడ్డిని ఎక్స్ వేదికగా ఆమె ప్రశ్నించారు. వైఎస్ఆర్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు. రెండుసార్లు ఆ పార్టీని వైఎస్ఆర్ అధికారంలోకి తెచ్చారు . బంగారు బాతును ఎవరూ చంపరు. వైఎస్ఆర్ మరణానికి కారణమైతే మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లు గాడిదలు కాశారా? విచారణ ఎందుకు చేయించలేదు? జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా? చంద్రబాబు కళ్లలో ఆనందం చూడ్డానికో ఆయన్ని ఆకట్టుకోవడానికో పనిచేయాల్సిన అవసరం వైఎస్ఆర్ బిడ్డకు ఎన్నటికీ రాదని మాట ఇస్తున్నా. వైఎస్ఆర్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబును పిలిచారు. అలాగే నేనూ పిలిచా అని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ఆర్ మరణం తర్వాత ఛార్జిషీట్‌లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్‌కాదా? కేసుల నుంచి బయటపడాడానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? చేయకపోతే జగన్ సీఎం కాగానే పొన్నవోలుకు అదనపు అడ్వొకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు తన స్వప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకీడ్చిన విషపునాగు జగన్ కాదా? అని ఎంపీ విజయసాయిరెడ్డిని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. వైఎస్ జగన్ సపోర్టుగా వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. ఆ పార్టీ నేతలకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆస్తుల గురించి నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ ఆబద్ధమని మీ బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పగలరా? అని విజయసాయిని షర్మిల సూటిగా ప్రశ్నించారు.. మీరు చదివింది జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా? ప్రశ్నించారు. మీరూ వైఎస్ జగన్ మోచేతి నీళ్లు తాగిన వాళ్లే, రాజకీయంగా ఆర్థికంగా జగన్ వల్లబలపడిన వాళ్ళే . మీరు ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారులే. వైఎస్ఆర్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు. రెండు సార్లుకాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చింది వైఎస్సార్. బంగారు బాతును ఎవరు చంపుకోరు. సొంత కళ్లను ఎవరు పొడుచుకోరు. వైఎస్సార్ మరణానికి చంద్రబాబు కారణం అయితే మీరు అధికారంలోకి ఉండి 5 ఏళ్లుగాడిదలు కాశారా? ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయట పెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉంటే 5 ఏళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వెయ్యలేదు ? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా? అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వైఎస్ షర్మిల, మాజీ సీఎం జగన్ నడుమ ఆస్తుల వివాదం ముదిరి పాకన పడుతుంది. పరస్పరం లేఖాస్త్రాలు సంధించుకుంటున్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఆమెపై ఆరోపణలు చేస్తున్నారు. వీటికి షర్మిల దీటుగా బదులిస్తున్నారు.

# విజయవాడలో విషాదం.. హోటల్ కిటికీ నుంచి పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో శ్రీదుర్గమ్మ దర్శనానికి వచ్చి ఓ కుటుంబానికి తీరని శోకం మిగిలింది. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె మృతి చెందడంతో ఆతల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. హాయిగా విహార యాత్రలు పుణ్యక్షేత్రాలు వెళ్లి తిరిగి వస్తున్న ఆ కుటుంబం తీవ్ర దు:ఖ సాగరంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడలో విషాదం చోటు చేసుకుంది. హోటల్ కిటికీ నుంచి పడి నాలుగేళ్ల చిన్నారు మృతి చెందింది. గతరాత్రి బద్రీ నాగరాజు కుటుంబం హోటల్ మినర్వా గ్రాండ్‌లో బసచేసింది. అయితే వారు పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం కోసమని విశాఖ నుంచి బయల్దేరి శ్రీశైలం వెళ్లి అక్కడ దేవుడిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో విజయవాడకు వచ్చారు. బెజవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న కనక దుర్గను దర్శించుకునేందుకు హోటల్ మినర్వా గ్రాండ్‌లో దిగారు. అయితే ఈ రోజు కనక దుర్గ అమ్మవారిని దర్శించుకుని విశాఖ వెళ్లాలనుకుని భావించిన ఆ కుటుంబానికి తీవ్ర విషాదం మిగిలింది. ఈ రోజు ఉదయం తన అన్నతో కలిసి దొంగ పోలీస్ ఆట ఆడుతున్న క్రమంలో చిన్నారి రుహిక, దాక్కొవానికి కిటికీ తలుపు తెరిచింది. ఈ క్రమంలో నాల్గవ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ కాలు జరాపడి చిన్నారి మృతి చెందింది. మరో గంటలో హోటల్ రూమ్‌ను చెక్అవుట్ చేస్తారనే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే తమ కళ్ల ముందే కూతురు చనిపోవడంతో నాగరాజు కుటుంబం తీవ్రవిషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం దర్యాప్తు చేపట్టారు. సీఐ ప్రకాష్ మాట్లాడుతూ పాపకిటికీలోంచి పడిపోయేటప్పుడు ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారని అన్నారు. వారు హౌసన కీపింగ్ వర్క్ చేస్తున్నారని తెలిపారు. కాపాడేందుకు పరుగు పరుగున వచ్చినప్పటికీ అప్పటికే పాప కింద పడిపోయిందని పేర్కొన్నారు.



వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-తిరుక్కురళ్

# కొత్త విసిల పాలనలో వర్సిటీలు గాడిలో పడేనా?

**ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి. 75 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. అభివృద్ధి నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పన చేపట్టాలి. విశ్వవిద్యాలయాలలో దశాబ్దాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే విశ్వవిద్యాలయాలలో అందిస్తున్న కోర్సులలో మాడిఫికేషన్ జరగాలి. బోధనా పద్ధతులలో, మార్పురావాలి. పరిశోధనాస్థాయి పెరగాలి. విశ్వవిద్యాలయాలలో పోటీ వాతావరణం నెలకొనాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలలో గుణాత్మకమైన మార్పును ఆశించగలుగుతాం. విశ్వవిద్యాలయాలు పూర్వ వైభవాన్ని పొందాలంటే నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్లు క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు, ప్రభుత్వం వారికి పూర్తి స్వేచ్ఛ, సహాయసహకారాలు అందించినప్పుడే సాధ్యమవుతుంది.**



డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు విద్యా కేంద్రాలే కాదు ఉద్యమ కేంద్రాలుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్నాయి. నాటి నిజాం వ్యతిరేక ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు స్త్రీల సాధికారత లాంటి అనేక సామాజిక అంశాలపై గళం ఎత్తే వేదికలుగా విశ్వవిద్యాలయాలు ముందు వరుసలో నిలబడి పనిచేసినాయి. దేశంలోనే తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఫార్మసీ రంగంలో దేశంలో తన సత్తా చాటిన కాకతీయ విశ్వవిద్యాలయం, నూతన ఆవిష్కరణలలో ముందు వరుసలో నిలబడిన జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నేడు నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకులలో వెనకబడి తమ పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయనే చెప్పాలి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయాల పరిస్థితి, ప్రమాణాలు మరింత దిగజారాయనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడిన విధంగా తయారైందనే భావన వ్యక్తం అవుతుంది. గడచిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాల పట్ల వ్యవహరించిన తీరు వాటి పరిస్థితిని దిగజార్చిందనే చెప్పాలి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చూపిన చొరవ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయటంలో చూపెట్టకపోవటం వలన విశ్వవిద్యాలయాలు సమస్యలకు నిలయంగా మారినాయి. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్త ప్రభుత్వం అధికారంచేపట్టే నాటికి రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం కొత్త వైస్‌ఛాన్సలర్లను నియామకం చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసి 2016లో వైస్‌ఛాన్సలర్లను నియమించారు. వారి పదవీ కాలం కూడా ముగిసిన మరొక రెండుసంవత్సరాల తరువాత 2021లో మరొకసారి వైస్‌ఛాన్సలర్‌లను అప్పటి ప్రభుత్వం నియమించింది. అంటే గత ప్రభుత్వ హయాంలో దరిదాపు నాలుగు సంవత్సరాలు విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్‌ల నియామకమే జరగలేదు. రెండు పర్యాయాలు ప్రభుత్వం నియమించిన వైస్‌ఛాన్సలర్లపై ముఖ్యంగా రెండో పర్యాయం నియమించిన వైస్‌ఛాన్సలర్స్ పై అనేక అవినీతి ఆరోపణలు రావటంతో విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ దెబ్బతిన్నది. ఏకంగా ఇద్దరు వైస్‌ఛాన్సలర్లపై విజిలెన్స్ విచారణ, మరొక వైస్ ఛాన్సలర్ ఏసిబికి పట్టుబడటమే కాదు, వైస్‌ఛాన్సలర్‌లు సమర్థవంతంగా, అవినీతిరహితంగా పనిచేయలేదనే విమర్శలు కూడావచ్చాయి. మరొకవైపు విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయటానికి బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవటం, బోధనా, బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టకపోవటం,మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టకపోవటం, కేటాయించిన కొద్దిపాటి అభివృద్ధి నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయకపోవటంతో ఒక రకంగా విశ్వవిద్యాలయాలకు ఆ పదిసంవత్సరాలుచీకటి రోజులుగానే గడిచిపోయాయి అనే భావన వ్యక్తంఅవుతుంది. మే 21నాటికి రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్‌ల పదవీకాలం ముగిసిపోయిన నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నా, సెర్చ్ కమిటీలను ఏర్పాటుచేసి కొత్త వైస్‌ఛాన్సలర్‌ల నియామకాని



కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఐదు నెలల కాలవ్యవధిలోనే తొమ్మిది విశ్వవిద్యాలయాలకు నూతనంగా 9 మంది వైస్‌ఛాన్సలర్లను, రెండు విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్లను నియమించి, మరొక మూడు విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్ల నియామకానికి ప్రక్రియ మొదలుపెట్టారు. వైస్‌ఛాన్సలర్‌ల నియామకానికి ముందు కొన్ని పేర్లపై ఊహాగానాలు వచ్చాయి. తుది ఎంపికలో ఆ వైస్‌ఛాన్సలర్ల పేర్లు ఉండటంతో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నా మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వైస్‌ఛాన్సలర్ల నియామకంలో సామాజిక కోణానికి, అకాడమిక్ సౌండ్‌నెస్‌కు పెద్దపీట వేసినట్లుగా కనిపిస్తుంది. కాబట్టే 100 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న రాష్ట్రంలో అతిపెద్ద ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మొదటిసారిగా ఒక దళిత ప్రొఫెసర్‌ని వైస్‌ఛాన్సలర్‌గా నియమించారనే చెప్పాలి. ఒక దశాబ్దం పైగా విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిణామాలతో విశ్వవిద్యాలయాలలో పాలన గాడి తప్పినట్లుగానే కనిపిస్తుంది. అయితే కొత్తగా నియామకమైన వైస్ ఛాన్సలర్‌లుఎంత మేరకు విశ్వవిద్యాలయాలలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్ది సమస్యలను పరిష్కరించి పాలనను గాడిలో పెట్టగలుగుతారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది. ప్రభుత్వం నియమించిన వైస్‌ఛాన్సలర్ల అకాడమిక్ ప్రొఫైల్ బాగున్నప్పటికీ వారిలో నిర్వహణా సామర్థ్యం, పాలనా సామర్థ్యం ఎంత అనేది వారి వ్యవహారశైలి పైన వారు తీసుకునే నిర్ణయాల పైన ఆధారపడి ఉంటుంది. చాలా సందర్భాలలో అకాడమిక్‌గా మంచి ప్రొఫైల్ ఉన్నవారు నిర్వహణా నైపుణ్యం లేక వైఫల్యం చెందినట్లుగానే గత అనుభవాలు చెబుతున్నాయి.కొత్తగా బాధ్యతలు చేపడుతున్న వైస్‌ఛాన్సలర్లకు విశ్వవిద్యాలయాలలో అడుగుపెడుతున్న వేళ సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. అయితే ఆ సమస్యలను వారు ఎంత మేరకు పరిష్కరించగలుగుతారు అనేది వారి నిర్వహణా సామర్థ్యంపైన, వారికి ప్రభుత్వం అందించే సహాయం, స్వేచ్ఛ (స్వయం ప్రతిపత్తి)పైనే ఆధారపడిఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రాథమిక విద్యలో, ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ ప్రయత్నాలలో భాగంగానే విద్యా కమిషన్ ఏర్పాటు, స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారు.ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి. 75 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. అభివృద్ధి నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పన చేపట్టాలి. విశ్వవిద్యాలయాలలో దశాబ్దాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే విశ్వవిద్యాలయాలలో అందిస్తున్న కోర్సులలో మాడిఫికేషన్ జరగాలి. బోధనా పద్ధతులలో, మార్పురావాలి. పరిశోధనా స్థాయి పెరగాలి. విశ్వవిద్యాలయాలలో పోటీ వాతావరణం నెలకొనాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలలో గుణాత్మకమైన మార్పును ఆశించగలుగుతాం. విశ్వవిద్యాలయాలు పూర్వ వైభవాన్ని పొందాలంటే నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్లు క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు, ప్రభుత్వం వారికి పూర్తి స్వేచ్ఛ, సహాయసహకారాలు అందించినప్పుడే సాధ్యమవుతుంది. ఉన్నత విద్యామండలి కూడా విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటానికి ఉన్నత విద్యలో మార్పులు తీసుకురావటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉంది. విద్యకు ఉపాధికిమధ్య అంతరాన్ని తొలగించాలని 2024 ఆర్థిక సర్వే భావిస్తున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని సాధించాలంటే విశ్వవిద్యాలయాలదే ప్రధాన పాత్ర. నూతనంగా నియామకమైన వైస్‌ఛాన్సలర్లు రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన సందర్భంలో వారిని ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠను పెంచే విధంగా పనిచేయాలని సూచించారు కాబట్టి కొత్త వైస్‌ఛాన్సలర్లు విశ్వవిద్యాలయాలను గాడిలో పెట్టే ప్రయత్నాలు చేస్తారని అందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆశిద్దాం. ●

## వికేంద్రీకరణే పంచాయతీలకు మోక్షం!

అధికారంలో ఉన్న పార్టీలు మారినప్పుడేకాదు, ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా ఏవో కొత్త ఆలోచనలున్నాయని, ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందులో భాగంగానే పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేయడం ఆనవాయితీ అయిపోయింది. ఎన్ని మార్పులు, చేర్పులు చేసినా పంచాయతీలకు మాత్రం కొత్తగా అధికారాలు ఇవ్వకపోయినా రాజ్యాంగం కల్పించిన మేరకు నిధులు, విధులు కేటాయించడానికి పాలకులకు మనసు ఒప్పడంలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు మరోపక్క చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా అందరూ పంచాయతీరాజ్ వ్యవస్థను అంతో ఇంతో నిర్వీర్యం చేసినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. అందుకే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు అడ్డుపడుతూనే ఉన్నారు. చివరకు ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవానికి నేడుదేశంలో కానీ, రాష్ట్రాల్లో కానీ సమర్థవంతులుగా పేరుతెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా పైకి వచ్చినవారే. సర్పంచులుగా, అప్పటి సమితి అధ్యక్షులుగా జిల్లా పరిషత్ అధ్యక్షులుగా పనిచేసినవారికి ప్రజాసమస్యలు ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల అవగాహన ఉంటుంది. తమ తరపున మాట్లాడటానికి తమ నాయకుడు (సర్పంచు) ఉన్నాడనే ధైర్యం అప్పట్లో ఆ గ్రామ ప్రజల్లో ఉండేది. అందుకే కొందరు నాయకులు తమకు ఎలాంటి పదవులు ఇస్తామని ఆశచూపినా సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా కొనసాగడానికి ఇష్టపడేవారు. స్వాతంత్ర్యానికి పూర్వం కానీ ఆ తర్వాత కూడా స్థానిక సంస్థలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు.అసలు భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామ వ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలుండేవి.వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒక రూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ముఖ్యాంశం.భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వందగ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం సాగిన పిదప ఇవి ఏమేరకు లక్ష్యసాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు, చేర్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలు అధ్యయనం చేసేందుకు1957లో బలవంత్‌రాయ్ మెహత అధ్యక్షతన వేసిన కమిటీ ఆ మరుసటి యేడాది ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం,స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆసూచనల మేరకు దేశంలో మొదటిసారిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టం వచ్చింది.ఆ తర్వాత ఎన్నో మార్పులు, చేర్పులు, కమిటీలు అధ్యయనాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణబిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఇందులో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పటికీ అదే కొనసాగుతున్నది. పదవులు పెంచారు. పెంచిన పదవులకు విధులు,నిధులు లేవు. కూర్చోవడానికి కుర్చీలుకూడా నేటికీ లేవు. రాజ్యాంగం కల్పించిన అధికారాలను కూడా స్థానికసంస్థలకు అప్పగించడానికి పాలకులకు మనసు రావడం లేదు. ఇలా పంచాయతీరాజ్ వ్యవస్థను వారూవీరు అనకుండా అందరూ నిర్వీర్యం చేసినవారే. అయినా గ్రామస్వరాజ్యం గురించి పదేపదే చెబుతుంటారు. కేరళరాష్ట్రంలో కొంతమేరకు దీనినిఅమలు చేశారని చెప్పొచ్చు. అక్కడ గ్రామ సభల్లో స్థానికులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమంపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నారు.అందులో అట్టడుగు వర్గాలవారు మహిళలు, యువత పాల్గొనేటట్లు ఏర్పాట్లు చేశారు. తద్వారా సమ్మిళిత నిర్ణయాధికార భావనను అమలు జరుపుతున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా అభివృద్ధి ప్రణాళికలు కార్యక్రమాలు వంటివన్నీ స్థానిక అవసరాలను, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా వికేంద్రీకరణ ప్రణాళిక అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయి. ముఖ్యమైన నిర్ణయాత్మక ప్రక్రియల్లో సాధారణ పౌరులు పాలుపంచుకుంటున్నారు. స్థానిక యంత్రాంగం పారదర్శకత,జవాబుదారీతనం దిశగా నడుస్తూ అవినీతిని తగ్గించి ప్రజల్లో స్థానికసంస్థల పట్ల నమ్మకాన్ని పెంచుతున్నారు.రాష్ట్రాలకు మరిన్నిఅధికారాలుకావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న రాష్ట్రపాలకులు స్థానికసంస్థలకు అధికారాలివ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

కష్టాల్లో ఉన్నాననీ, తాను హీనుడనీ, ఏమీ సాధించలేననీ, పగలూరాత్రి అనుకుంటూ ఉండే మనిషి ఎందుకూ కొరగాడు.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలి

**అధికవర్షాలకు** తోడు చెత్త పేరుకుపోయి, రాష్ట్రవ్యాప్తంగా అపరిశుభ్రతతో ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. డ్రైన్లు,వాగులు, వంకలు, చివరకు నదుల్లోకి కూడా వ్యర్థ పదార్థాలుచేరుకుని ఎక్కడికక్కడ మురుగునీరుపారక పరిస్థితి అదుపు తప్పిడయేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో పేదప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంతా పచ్చదనం,పరిశుభ్రత కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.వివిధపురపాలక సంఘాల్లో మరమ్మత్తులకు నోచుకోక మూలనపడిన చెత్త తరలింపు వాహనాలకు మరమ్మత్తులు చేయించి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించారు. అలాగే డ్రైయిన్లలోకి, పంట కాలవల్లోకి,నదుల్లోకి వ్యర్థపదార్థాలను వేయకుండా కట్టడి చేయాలి. తాగు నీటిచెరువులు,ఫిల్టర్ బెడ్లు, ట్యాంకులలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరిగేలా చూడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మూసీ ప్రక్షాళన మంచి ప్రణాళిక

**దుర్గంధం,** దోమలు, ముసురుకుని ఉండే మూసీకి, ప్రక్షాళన మంచి ప్రణాళిక. మూసీ పరిసరాలలో నివసించే వారికి అనారోగ్యాలు, తరచుకలుగుతూ వారినిబాధిస్తాయి. అలవాటైన చోటని భ్రమతో అక్కడే ఎప్పటికీ ఉండాలనుకోవడం మురికినీటి మూసీ ప్రాంత వాసులకు ప్రమాదకరం. వారి సంరక్షణకై ప్రభుత్వంచేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రతిఘటించడం, తమకుతామే ముప్పుని కొని తెచ్చుకోవడమే అని గ్రహించి సహకరించి ప్రభుత్వాలకు మద్దతు పలకాలి.

-ఆర్.కె, హైదరాబాద్

### ప్రజాస్వామ్య విలువలు కొనసాగాలి

**దేశాలు** అభివృద్ధిపథంలో నిలవాలి అంటే ప్రజాస్వామ్య విలువలుకొనసాగాలి. నిబంధనలు, చట్టాలు పూర్తిస్థాయి లోఅమలు కావాలి అని నోబెల్‌పురస్కార గ్రహీతలు చెప్పడం గొప్పవిషయం. దేశంలో ఆర్థిక సామాజిక అసమానతలు పెంపొందడానికి కారణం వ్యవస్థ నిర్వీర్యం కూడా కారణమని చెప్పడం. ప్రజాస్వామిక వాదులకు గొప్ప విజయంగా చెప్పొచ్చు. బ్రిటిష్ వలసవాదం కారణంగానే ఆర్థిక సామాజిక అసమానతలు పెంపొందించడానికి కారణం అని చెప్పడం. పారిశ్రామిక విప్లవం వలన వచ్చిన మార్పుల భారత్ ఒకరకంగా మూల వస్తువులను సరఫరా చేసే మార్కెట్‌గా మారింది.

-భారత్ అవినాష్, జనగామ

### మూడు డి.ఏలు ప్రకటించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అయిదు కరవు భత్యాలకు కేవలం ఒక డి.ఏమాత్రమే విడుదల చేయడం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సుమారు కొత్త ప్రభుత్వం ఏర్పడి యేడాది దగ్గర పడుతున్నా అన్ని వర్గాలకు వరాలు ఇచ్చి కేవలం ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. మొన్న సి.యం అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదనిచెప్పడం, తర్వాత ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూడా ఉద్యోగ సంఘాల భేటీ నిర్వహించడం చివరగా ఆశతోమూడుడిఏలు ప్రకటిస్తారని భావించినఉద్యోగ, ఉపాధ్యాయులకు కేబినెట్ సమావేశంలో ఒక డి.ఏ మాత్రమే విడుదల చేయడంతో నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం మారోమారు పునరాలోచన చేసి మూడు డి.యేలు ప్రకటించాలి..

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే

**ఆంధ్రప్రదేశ్** గురించి దేశమంతా గొప్పగా చెప్పుకోవాలన్నా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అద్భుత విజయాలు సాధించాలన్నాముఖ్యమంత్రి చంద్రబాబునాయకత్వంలోనే అది సాధ్యపడుతుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్వంగా, తల ఎత్తుకునేలా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి.విరివిగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. పారిశ్రామికీకరణకు ఊతమిచ్చే ఐటీని ప్రోత్సహించాలి. గ్రామాలలో అందమైన కొలను లాంటి చెరువులు పునరుద్ధరించి, రాష్ట్రమంతా మొక్కలు నాటి పచ్చదనం నింపాలి. అలాగే ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా బృహత్తర ప్రణాళిక చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అవినీతిని అరికట్టాలి

**ఇటీవల** ఉభయరాష్ట్రాల్లోకొన్ని లక్షలప్రజలకుఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి.అత్యంత ఉన్నతఅధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులాఅవినీతి, అధికార దుర్వినియోగం చేస్తూ బయటపడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు.ఆహోదాకి విలువ, ప్రజలకురక్షణ అప్పుడే సాధ్యం. ఏ ప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. ప్రస్తుత వాతావరణం ఉన్నత విలువలు కలిగిన హోదా అపహ్యాం అవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

పంతొమ్మిదివందల దెబ్బైఒకటిలో ఒడిశాను అతలాకుతలం చేసిన తుఫాను, ప్రకృతి ప్రతాపానికి నిదర్శనంగా మిగిలింది. ఈ తుఫాను అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. అధిక వేగంతో వీచని గాలులు,భారీ వర్షాలు, తీరప్రాంతాల్లో భారీ అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వేల మంది మృతిచెందగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వ్యవసాయ భూములు, ఇల్లు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీరప్రాంత వృక్షసంపద, జీవవైవిధ్యం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒడిశా ఆర్థికవ్యవస్థ దెబ్బతిని,పునర్నిర్మాణానికి ఎంతోకాలంపట్టింది. ఆర్థిక నష్టం అంచనాకు అందనిది. 1971లో ఒడిశాను అతలాకుతలం చేసినతుఫాను భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాల ప్రతాపాన్ని చాటిచెప్పింది. ఈ తీవ్ర తుఫానువల్ల ఊహాతీత విధ్వంసం జరిగింది. తుఫాను ఉప్పెన ఒడిశా తీరంలోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. పదివేల మందికి పైగా మరణించారు. యాభైవేల పశువులు చనిపోయాయి. వందల వేల చెట్లు నేలకూలాయి. తుఫాను ఎనిమిది లక్షల కంటే ఎక్కువ ఇళ్లను ధ్వంసం చేసింది. రోజుల తరబడి కమ్యూనికేషన్లు, విద్యుత్ లైన్లు తెగిపోవడంతో విపత్తు వార్త బయటి ప్రపంచానికి అందకుండా చేశారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయి, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ తుఫానుతో భారీ వర్షాలు, 300 కి.మీ.ల వేగంతో వీచిన గాలులు, తీరప్రాంతాల్లో అతిపెద్ద అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వ్యవసాయ భూములు ఇళ్లు, తీర ప్రాంతంలో ఉన్న వృక్ష సంపద, జీవవైవిధ్యం తీవ్రంగా నష్టపోయాయి. ఒడిశా ఆర్థిక వ్యవస్థ ఈ తుఫాను ప్రభావం నుంచి కోలుకోవడానికి సంవత్సరాల సమయం పట్టింది. ఈ సంఘటన అనంతరం, విపత్తుల నిర్వహణలో ముందస్తు చర్యలు, అవగాహన పునర్నిర్మాణ ప్రణాళికలు ఎప్పటికప్పుడు మున్ముందుకు రావాల్సిన అవసరం స్పష్టమైంది.ప్రకృతి వైపరీత్యాలంటే ప్రకృతిసృష్టించే భారీ సంఘటనలు. ఇవి పర్యావరణాన్ని, జీవ సారాన్ని, ప్రజల ఆస్తి, ప్రాణాల్ని ప్రభావితం చేస్తాయి. తుఫానులు, వరదలు, భూకంపాలు, సునామీలు, కరవు,అగ్నిపర్వతాలు వంటి విపత్తులు మనకు పెద్ద ముప్పుగా నిలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలుకాకుండా మానవ చర్యలవల్ల కూడా విపత్తులు సంభవిస్తాయి. ఉగ్రవాదం, యుద్ధాలు,అణుబాంబులు, పరిశ్రమల కాలుష్యం వంటి మానవ నిర్మిత విపత్తులు మన భద్రత, ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవిప్రజల ప్రాణాలకు ముప్పుగా మారడంతోపాటు పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తాయి.భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తూనే ఉన్నాయి. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ ప్రకారం గత మూడున్నర దశాబ్దాల్లో భారత్‌లో దాదాపు 431రకాల ప్రకృతి విపత్తులు సంభవించాయి. ఈ విపత్తుల వల్ల 1,43,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, 15కోట్ల మందికిపైగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావానికి గురయ్యారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ఈ విపత్తుల కారణంగా భారతదేశజాతీయ ఆదాయంలో యేటా సుమారు 2.25శాతం నష్టం సంభవిస్తోంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 20సం॥ కాలంలో ప్రకృతివైపరీత్యాలు భారతదేశంలో సుమారు 7,950కోట్ల డాలర్ల నష్టాన్ని కలిగించాయి. ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు సన్నాహాలు, విపత్తు నిర్వహణ ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు.సహాయ చర్యలను మరింత సమర్థంగా అమలుచేయడానికి ప్రజలలో అవగాహన పెంపొందించాలి. విపత్తుల నిర్వహణ కోసం పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి ముందడుగు వేయాలి. విపత్తులకు ముందుగానే పునరుద్ధరణ ప్రణాళికలు తయారు చేయడం,ప్రజలకు శిక్షణఇచ్చి అప్రమత్తం చేయడం వంటి చర్యలవసరం. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు విపత్తు నిర్వహణపై దృష్టి సారించాలి. తీర ప్రాంతాలలోని మడఅడవులు, చిత్తడినేలలు,హరితవనాలను పునరుద్ధరించడానికి చర్యలుతీసుకోవాలి.ప్రకృతివైపరీత్యాల నివారణకు తగిన నిధులను సమకూర్చడం, గ్రీన్ కవర్‌ను పెంపొందించడం జీవవైవిధ్యాన్ని కాపాడేచర్యలు అత్యవసరం. ●

## 'జీవో 29'పై రాద్ధాంతం అనుచితం!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

గ్రూప్ వన్ పరీక్ష, జీవో 29 విషయంలో బిఆర్ఎస్ ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం కేవలం ఈ పరీక్షలు సజావుగా సాగకుండా చూడటమే ఉద్దేశంగా సాగుతున్నాయి. అధికారంలో ఉన్న పదేళ్లలో కనీసం గ్రూప్ వన్ పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేక నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్ లాంటి పార్టీ ఇప్పుడు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సరిగా నిర్వహించడం, మెయిన్స్ పరీక్ష కూడా సజావుగా సాగుతుండటం చూసి భరించలేక ఈ గందరగోళం సృష్టించింది. మెయిన్స్ పరీక్ష రాస్తున్న 31 వేల మంది జీవితాలను ఆగం చేసేవిధంగా ఎలాగైనా ఈ పరీక్ష జరకుండా చూడాలని అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదల గల నాయకులు కావడం వల్ల తాను అధికారం చేపట్టిన సంవత్సరంలోపే గ్రూప్ వన్ పరీక్ష సరిగ్గా నిర్వహించి నిరుద్యోగులకు ఈ రాష్ట్రం ఇచ్చే అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వాలని కంకణం కట్టుకున్నారు. ఇంతటి నిబద్ధతతో పకడ్బందీగా పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడి జరగబోతుండడం ఉద్యోగాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్‌కు కంటగింపుగా మారింది. నిరుద్యోగులు అంటేనే చులకన భావంతో కెసిఆర్‌కు బాధలు చెప్పుకోవడానికి సమయం ఇప్పించని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నిరుద్యోగుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారు. వారు నిరుద్యోగుల పక్షానమాట్లాడే ముందు గత పదిసంవత్సరాలుగా ఒక్క గ్రూప్ వన్‌పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారు. జీవో 29పేరిట లేని అపోహలు ఎందుకు కల్పిస్తున్నారో, ఎందుకు ఒక దారుణమైన తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేస్తున్నారో జవాబుముందుగా చెప్పాలి. కేవలం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విజయవంతంగా నిర్వహించారు అన్న క్రెడిట్ రాకుండా చూడటానికి వీలుగా ఈ కృత్రిమ ఉద్యమాలు చేస్తున్నారనేది సుస్పష్టం. ఇక్కడ నిరుద్యోగుల పక్షాల ఉద్యమం కంటే ఎక్కువగా ప్రతిపక్ష నాయకుడో నిరూపించుకోవడానికి ఒకరిని మించి ఒకరు ప్రయత్నిస్తున్నట్లుగా కన్పిస్తుందనడంలో సందేహం లేదు. తాము గ్రూప్‌వన్ పరీక్షలు 10సంవత్సరాలలో నిర్వహించలేపోయాం కాబట్టి రేవంత్ రెడ్డి కేవలం ఒక్క సంవత్సరంలోనే ఎలానిర్వహిస్తారో అన్న దుగ్ధ వీళ్లని నిలువనీయడం లేదు.జీవో 29ద్వారా అందరికీ సమన్యాయం ఇవ్వడం, ఏ ఒక్క కేటగిరికీ అన్యాయం జరగకపోవడం వీరికి ఎందుకు కనబడటం లేదు. అర్థంకావడం లేదు.జీవో 29లో తప్పిదాలుంటే సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టు, సుప్రీంకోర్టు పరీక్ష జరగాలి, పరీక్షలు ఆపలేం అని చెప్పదు కదా? అయినా ఇంకా ఎందుకు రాద్ధాంతం చేస్తు న్నారో




వివరణ ఇవ్వాలి. ఇంత అవగాహన ఇంత ఆవేదనే ఉంటే మీ ప్రభుత్వ హయాంలో గ్రూప్ వన్ రెండుసార్లు ఎందుకు రద్దయింది. ఒక్కసారి కూడా పోస్టులు ఎందుకు నింపలేకపోయారు. మీరు ఎన్నుకున్న పద్ధతి మీకు కోర్టులో చుక్కెదురైన సంగతి నిరుద్యోగులకు ప్రజలందరికీ తెలుసు. మళ్లీ అదేతరహాలో అదే తప్పుచేస్తూ పరీక్షనిర్వహిస్తే అదేవిధంగా రద్దవుతుందన్నది కనీస అవగాహన ఉన్న వారికి ఎవరికైనా తెలుసు. ఇవన్నీ తెలిసికూడా ప్రభుత్వం అదే పనిచేసి అదే విధంగా పరీక్షలు రద్దుచేయడంభావ్యమా?గత రెండు పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా కొన్ని నోటిఫి కేషన్ల ద్వారా మీరు నింపిన అనేక పోస్టులలో అవినీతి జరిగింది నిజం కాదా? దొరికితేనే దొంగఅన్నట్టు కేవలం లీక్ బయటపడిన పేపర్లకు సంబంధించిన నోటిఫికేషన్ మాత్రమే రద్దు చేశారు. మిగతా నోటిఫికేషన్లు ఎందుకు రద్దుచేయలేదు. అందులో మీ అనుయాయులకు ఉద్యోగాలు వచ్చినాయని, లీకులు,అక్రమాలకు నిరుద్యోగ యువత ఎన్నికల్లో సమాధానం చూపెట్టింది కదా? పసలేని ప్రశ్నలతో పరాజితపాలు కావడం దేనికి? అసలు మీకు ఈ గ్రూప్‌వన్ నోటిఫికేషన్ గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏ కేటగిరిలోనైనా 1:50 అభ్యర్థులు లేరా అన్నది మీరు బహిరంగంగా ప్రకటించండి.జీవో 29 ప్రకారం ప్రతి కేటగిరి నుండి 1:50అభ్యర్థులుమెయిన్స్ రాయడానికి అదనంగా323మంది వివిధ కేటగిరిలకు చెం దినవారికి అవకాశం ఇచ్చింది. ప్రిలిమ్స్ ముందే 1:50ప్రకారం మెయిన్స్‌కు ఎంపిక చేస్తామని చెప్పినప్పటికీ ఎలాంటి ఆందోళన చేపట్టని బిఆర్ఎస్ నాయకుల మెయిన్స్ జరిగే కొద్దిరోజుల ముందు 1:100 అని ఎలా గందరగోళం సృష్టిస్తారు. ఈ ఆందోళనలన్నీ ప్రభుత్వ వ్యతిరేక కుట్రలు అని, అందులో తమ భాగస్వామ్యం కావడం తప్పనితెలిసి ఎందుకు పాలుపంచుకుంటున్నారు. ఒకే నోటిఫికేషన్‌లో రెండు స్థాయిలో రిజర్వేషన్ అమలు చేయకూడదన్న సుప్రీంకోర్టు నిబంధనను ప్రభుత్వం ఎలా ఉల్లంఘింప చేయాలని కుట్ర చేస్తున్నారు. ఇదితప్పని తెలిసీ, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ఉద్యమాలు చేస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బిజెపి, బిఆర్ఎస్ పుణ్యం అని తెలిసి కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎందుకు బదనాం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికైనా మేము ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసేస్తాం లేదా తగ్గిస్తామని టిఆర్ఎస్ ప్రకటించిందా? ప్రకటించగల రా? అలాంటప్పుడు ఆ పార్టీ నాయకులను ఎందుకు మీరు కలిసి గవర్నర్ దగ్గరికి తీసుకువెళ్లారు.తెలంగాణ యువతకు ఉన్నతఉద్యోగాలు రాకుండా చేయాలని కుట్రపన్నుతున్న బిఆర్ఎస్‌ది కేవలం కొంగ జపమేనని నిరుద్యోగ యువత గ్రహించాలి. జీ.వో 29 సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా జనరల్ మెరిట్ ఆధారంగా ఉంది. ఏ ఒక్కవర్గానికి అన్యాయం జరగదు అనితెలిసికూడా బిఆర్ఎస్ చేస్తున్న ఆందోళనకు సజావుగా సాగుతున్నగ్రూప్ వన్ పరీక్షలు,హాజరవుతున్న అభ్యర్థులు చెంపపెట్టుపెట్టారు. ఇక బిజెపి ఈఅపవాదు ఊహించక మేమేం తక్కువనాఅన్న రీతిలో సినిమా పక్కిలో ఎంట్రి ఇచ్చి నిష్క్రమించారు. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

29-10Pg5exH.qxd:29-10Pg5exH.qxd 1/1/02 5:52 AM Page 1



# భారతీయ అమెరికన్ల మద్దతు కమలా హ్యారిస్‌కే!

## తాజా సర్వేలో వెల్లడి..

## తుది దశకు అధ్యక్ష ఎన్నికల ప్రచారం

**వాషింగ్టన్, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం వాడీవేడిగా కొనసాగుతోంది. ఈ క్రమంలో వెలువడిన తాజా సర్వేల్లో భారతీయ అమెరికర్ల మద్దతు డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌కే ఉందని వెల్లడైంది. 61 శాతం మంది భారతీయ అమెరికన్లు హారిస్‌వైపే ఉన్నారని 'ఇండియన్ అమెరికన్ ఆటిట్యూట్ సర్వే' వెల్లడించింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు 31 శాతం మంది మద్దతు ఉందని తెలిపింది. యూగవ్, కార్నేగి ఎండౌమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ సంయుక్తంగా ఈ సర్వేను నిర్వహించాయి. ఇండియన్ అమెరికన్‌ల మద్దతు హారిస్‌కే ఎక్కువగా ఉన్నప్పటికీ ఇది డెమోక్రటిక్ పార్టీకి ప్రతికూల అంశమే. ఎందుకంటే 2020 నాటి ఎన్నికల నాటితో పోల్చుకుంటే, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థికి వారి మద్దతు తగ్గింది. అప్పట్లో జోబైడెన్‌కు 68 శాతం మంది అనుకూలంగా ఉన్నారు. అదే సమయంలో ట్రంప్‌నకు 22శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వగా, తాజాగా ఆ సంఖ్య 31 శాతానికి పెరగడం గమనార్హం. డెమోక్రాట్లుగా గుర్తింపు పొందే భారతీయ అమెరికన్ల 56 శాతం నుంచి 47శాతానికి తగ్గింది. అలాగే ఆ పార్టీ వైపుమొగ్గు చూపేవారి సంఖ్య 66 శాతం నుంచి 57 శాతానికి పడిపోయింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడుతోన్న తొలి భారతీయ అమెరికన్ అయిన కమలకు ఈ గణాంకాలు ఆందోళన





కలిగించేవే. ఇదిలా ఉంటే ఈ ఎన్నికల్లో భారతీయ అమెరికన్లు తీవ్ర ప్రభావం చూపనున్నారు. అమెరికాకు వలస వచ్చిన వారిలో మెక్సికన్ల తర్వాత భారతీయులదే రెండోస్థానం. ఈ యేడాది ఎన్నికల్లో భారతీయ అమెరికన్ల ఓట్లు కీలకంగామారాయి. సంఖ్యాపరంగా చూస్తే ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్నా నానాటికి భారతీయ అమెరికన్ల ప్రభావం పెరుగుతుండటంతో వారిని విస్మరించే పరిస్థితిలేదు. అందుకే రెండు ప్రధాన పార్టీలు వీరి ఓట్లను దక్కించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికులురూపొందించి, అమలు చేస్తున్నాయి.

## అమెరికాలో ట్రంప్ గెలిస్తే లక్షలాది కోట్లు ఆదా: ప్రపంచ కుబేరుడు మస్క్

**న్యూయార్క్:** త్వరలో జరగనున్న అమెరికా ఎన్నికల్లో మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడి ఎన్నికైతే రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అన్నారు. బైడెన్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఫెడరల్ బడ్జెట్‌లో దుబారా ఖర్చులు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ అధికారంలోకి వస్తే ఎలాన్ మస్క్‌ను కొత్త ప్రభుత్వ పార్లమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ విభాగానికి అధిపతిగా నియమిం



చనున్నట్లు కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ ఛైర్మన్ హోవార్డ్ లుట్నిక్ ప్రకటించారు. ఇందులో భాగంగా ఆయన మస్క్‌ను ప్రస్తుత ప్రభుత్వం అనవసర ఖర్చుల కోసం వృధా చేస్తున్న దాంటో ఎంతవరకు ఆదా చేస్తారు అని అడిగిన ప్రశ్నకు ఎలాన్ మస్క్ జవాబిస్తూ దాదాపు రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. రెట్టింపు ఖర్చులనీ ప్రజల నుంచి వసూలు చేస్తున్న ప్రత్యక్ష, పరోక్ష పన్నులే అన్నారు. దీని ద్వారా దేశ ప్రజల ధనమే వృథా అవుతోందని.. ట్రంప్ ప్రభుత్వ సమర్థత విభాగం ఈ సమస్యను పరిష్కరిస్తుందని మస్క్ పేర్కొన్నారు. దీని వల్ల అమెరికా ఎప్పుడూ చూడని ఎత్తులకు చేరుకుంటుందన్నారు. ట్రంప్ మద్దతుదారులు తమ కుటుంబసభ్యులు, స్నేహితులతోపాటు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని, ముందస్తు పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. అయితే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని.. అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ బాధ్యతల్లో ప్రసంగిస్తున్నట్లుగా ఉన్న ఓ చిత్రాన్ని పోస్ట్ చేశారు. ప్రభుత్వ పెట్టుబడులను క్రమబద్ధీకరించి వృథాను అరికట్టేలా ఓ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ట్రంప్‌తో ఇటీవల జరిగిన చర్చలో ఎలాన్ మస్క్ ప్రతిపాదించారు.



# వీసా లేకుండా రష్యా పర్యటన

## వచ్చే సంవత్సరం నుండి అమలులోకి

**మాస్కో, అక్టోబరు 28:** భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న రష్యా వీసారహిత పర్యటనలకు అనుమతిచ్చే అంశంపై కొంతకాలంగా చర్చలు జరుపుతోంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాలు కీలక దశలోఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 2025 స్ప్రింగ్ సీజన్‌నుంచి వీసా-ఫ్రీ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు రష్యాకు చెందిన ఉన్నతాధికారి ధ్రువీకరించారు. ఈ ఒప్పందానికి సంబంధించి పురోగతి కనిపిస్తోందని దీంతో భారత్ నుంచి పర్యాటకుల సంఖ్యగణనీయంగా పెరగనున్నట్లు అంచనా వేస్తున్నామని మాస్కో సిటీ టూరిజం కమిటీ ఛైర్మన్ ఎవ్జెనీ కోజ్లోవ్ తాజాగా వెల్లడించారు. 'టూరిజం విషయంలో రష్యాకు భారత్ ఇప్పటికే కీలక మార్కెట్‌గా అవతరించింది. ఈ యేడాది తొలి ఆరునెలల్లోనే 28,500 మంది భారతీయులు మాస్కోలో పర్యటించారు. గతేడాది ఇదే సమయంలో పోలిస్తే ఈ సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. వాణిజ్యం, వ్యాపార సంబంధిత కారణాలతో రష్యాలో పర్యటించడం ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా సుదీర్ఘ సంబంధాల దృష్ట్యాభారత్‌ను కీలక మార్కెట్‌గా పరిగణిస్తున్నాం' అని మాస్కో అధికారి పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 1నుంచి భారత్ నుంచి రష్యా వచ్చే ప్రయాణికులు ఇ-వీసా దరఖాస్తు చేసుకునే (నాలుగురోజుల్లో జారీ అవుతుంది) వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. సంఖ్యాపరంగా గతేడాది అత్యధిక వీసాలు పొందిన తొలి ఐదు దేశాల్లో భారత్ నిలిచింది. మొత్తంగా గతేడాది 9500 భారత పర్యాటకులకు ఇ-వీసాలు జారీ అయ్యాయి.

రష్యాకు వచ్చే విదేశీ పర్యాటకుల్లో ఇది ఆరుశాతమని మాస్కో అధికారులు వెల్లడించారు. యేడాది పొడవునా పండగలతోపాటు సమావేశాలు, ప్రదర్శనలు, సదస్సులతో 'వాణిజ్య టూరిజం'కు మాస్కో కేంద్రంగా మారుతోందని రష్యా అధికారులు పేర్కొన్నారు. వీటికి తోడు భారతీయ వివాహాది శుభకార్యాలకు రష్యాలోని పలు ప్రాంతాలను ఎంపిక చేసుకునేందుకు వీలుగా ఆకర్షించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అతిథుల కోసం హోటల్ గదుల సంఖ్యను 25 వేలకు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.



## ఆర్మీ అంబులెన్స్‌పై ఉగ్రదాడి

### కాల్పుల్లో ఉగ్రవాది ఒకరు మృతి

**జమ్ము, అక్టోబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో ఉన్న వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉగ్రవాదులు ఒక ఆర్మీ అంబులెన్స్‌పై దాడులుచేసారు. ఆర్మీకాన్వాయ్ వెళుతున్న తరుణంలో ఎల్వోసీ వద్ద ఈ కాల్పులుజరిపారు. అయితే ఆర్మీ సిబ్బంది వెంటనే తేరుకుని ప్రతిగా కాల్పులుజరపడంతో ఒక ఉగ్రవాది మరణించినట్లు సైనిక అధికారులు తెలిపారు. అంబులెన్స్‌కు కనీసం డజనుకుపైగా బుల్లెట్లు తగిలినట్లు పోలీసులు తెలిపారు. జోగ్వాన్ ప్రాంతంలో ఆర్మీ వాహనాలపై కాల్పులు జరపగడంతో సైనికులు పోలీసుల భద్రతా బలగాలు మొత్తం ఆపరేషన్‌కు దిగాయి. వాస్తవానికి చొరబాట్లు పెరుగుతుండటంతో భట్టాల్‌ప్రాంతంలోని ఖౌర్‌లో సైనికదళాలు ఆపరేషన్ ప్రారంభించాయి. అధికారిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు ఒక దేవాలయంలో ప్రవేశించి ఒక మొబైల్ కాల్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యలో అంబులెన్స్ వస్తున్నట్లు గుర్తించిన ఉగ్రమూకలు కాల్పులుప్రారంభించారు. గతరాత్రే సరిహద్దుల్లోనుంచి జమ్ములోకి ఈ ఉగ్రవాదులు ప్రవేశించినట్లు తెలుస్తోంది. జమ్ము కేంద్రంగా ఉన్న వైట్‌నైట్ కార్ప్స్ ఆర్మీ ప్రతినిధి మాట్లాడుతూ ఉగ్రవాదులు ఆర్మీకాన్వాయ్ వాహనాలపై కాల్పులుజరిపారని తెలిపారు. ఇందుకు ప్రతిగా కాల్పులుజరిపామని ఎలాంటి గాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ముగ్గురు ఉగ్రవాదులున్నారని, అస్సాన్ మందిర్‌వద్ద ఉన్నట్లు గుర్తించి అప్రమత్తం అయినట్లు తెలిపారు. ఆర్మీ అంబులెన్స్‌పై కొన్ని రౌండ్ల కాల్పులు జరిపారని, ఈ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఆర్మీ ప్రతినిధి తెలిపారు.

# కొప్రి పచ్‌పాఖడి నియోజకవర్గంలో ఏక్‌నాథ్‌షిండే నామినేషన్

**ముంబయి, అక్టోబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ప్రారంభం అయింది. ముఖ్యమంత్రి శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ తదితరప్రముఖులు సోమవారం నామినేషన్లు దాఖలుచేసారు. కొప్రిపచ్‌పాఖడి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఏక్‌నాథ్‌షిండే, బారామతి నియోజకవర్గం నుంచి అజిత్‌పవార్‌లు నామినేషన్లు వేసారు. ఆయన మేనల్లుడు శరద్‌పవార్ మనుమడు యుగేంద్రపవార్ బారామతి నియోజకవర్గంనుంచి ఎన్సీఈపీ ఎస్పీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే అజిత్ పవార్ భార్య సునేత్రపవార్‌ను ఓడించగా మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పవార్‌వర్సెస్ పవార్ మధ్య బారామతిలో ఆసక్తికరమైన పోటీ నెలకొంది. నామినేషన్ వేసేందుకు ముందు అజిత పవార్ రోడ్‌షోలో పాల్గొన్నారు. యుగేంద్ర పవార్‌పై పోటీపట్ల మాట్లాడుతూ పోటీలో ఎవరున్నా ఈసారి కూడా బారామతిప్రజలు తననే ఎన్నుకుంటారనే నమ్మకం తనకున్నదన్నారు.

పోటీ దురదృష్టకరమే అయినా కుటుంబంలోని తామంతా పార్టీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్‌తోనే ఉండాలని నిర్ణయించినట్లు యుగేంద్ర యాదవ్ అన్నారు. శరద్‌పవాం వల్లనే బారామతి పరిసరాలు పూర్తిగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. బారామతిప్రజలు పవార్ సాహెబ్ వెంటనే ఉన్నారని, అది లోక్‌సభ ఎన్నికల్లో రుజువైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అదే



ఆదరణ చూపుతారనే నమ్మకం ఉందని తెలిపారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 20న పోలింగ్‌ఝరుగుతుంది. నవంబరు 23న ఫలితాలు వెలువడతాయి. బిజెపి 105 సీట్లు, శివసేన 56 సీట్లు, కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకోగా 2014లో బిజెపి 122సీట్లు, శివసేన 64 సీట్లు, కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకున్నాయి.

## ఖమేనీ ఖాతాను సస్పెండ్ చేసిన 'ఎక్స్'!

**టెహ్రాన్, అక్టోబరు 28:** ఇరాన్‌పై గతవారం ఇజ్రాయెల్ జరిపిన దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఆ దాడుల్లో టెహ్రాన్‌కు భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ సుప్రీంనేత అయాతుల్లా అలీ ఖమేనీ తన కొత్త సామాజిక మాధ్యమ ఖాతాలో చేసిన పోస్ట్ చర్చనీయాంశంగామారింది. ఇజ్రాయెల్‌ను బెదిరిస్తూ ఆయన పోస్ట్ చేయడంతో ఆ ఖాతాను రెండు రోజులకే ఎక్స్ సస్పెండ్‌చేసింది. ఇరాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఇదిజరిగిన కొన్ని గంటల తర్వాత ఖమేనీ.. హిబ్రూ భాషలో ఓ ఎక్స్ ఖాతాను తెరిచారు. అందులో ఇజ్రా యెల్‌ను హెచ్చరిస్తూ పోస్ట్ చేశారు. ఇరాన్‌ను తక్కువ అంచనా వేసి జియోనిస్టు పాలన తప్పు చేసింది. ఇరాన్‌కు ఎలాంటి శక్తి, సామర్థ్యం, చొరవ, కోరిక ఉందో మేం చూపిస్తాం అని రాసుకొచ్చారు. దీంతో ఈ ఖాతాను మైక్రో బ్లాగింగ్ సైట్ ఎక్స్ సస్పెండ్ చేశారు. మరోవైపు ఖమేనీ పేరుతో ఉన్న మరో అధికారికఖాతా యధావిధిగా కొనసాగుతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా ఖమేనీ ఆరోగ్యంఇటీవల క్షీణించినట్లు వార్తలు వచ్చాయి. గత వారం ఆయన తీవ్రమైన కడుపు నొప్పి, జ్వరంతో బాధపడగా ఆయన అధికారిక గృహంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలు అమర్చి ఆయన పేగుకు వైద్యులు శస్త్రచికిత్స చేశారని తెలిసింది. ప్రస్తు తం ఆయన ఆరోగ్యం కొంత మెరుగుపడిందని, విశ్రాంతి తీసుకుంటున్నారని ఇరాన్ మీడియా వెల్లడించింది.

# దేశంలో అత్యధిక డిజిటల్ అరెస్టులు..




**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** డిజిటల్ అరెస్టుల పేరిట ఆన్‌లైన్‌లో మోసాలను ప్రధాని మోడీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి అప్రమత్తంగా ఉం డాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్ల డించింది. దేశంలో చోటుచేసుకుంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46 శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున నున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. అత్యధికంగా ట్రేడింగ్ స్కామ్ ల్లో రూ.1,420 కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ పేరిట మోసాల్లో రూ.222. 58 కోట్లు, డిజిటల్ అరెస్టుల్లో రూ.120.3 కోట్లు, డేటింగ్, రొమాన్స్ పేరిట రూ.13.23 కోట్లు పోగొట్టుకున్నారు. వీటి సంఖ్య ఏటా పెరిగిపోతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలపై ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్ 30 నాటికే మొత్తం 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇక 2023లో 15.56 లక్షలు, 2022లో 9.66 లక్షలు, 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఇండియన్ సైబర్ కోఆర్డినే షన్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఈ దేశాల్లో సైబర్ క్రైమ్ బృందాలు సమగ్రమైన మోసపూరిత వ్యూహాలను అమలుచేస్తాయి. వీటి కోసం అవి తప్పుడు ఎంప్లాయిమెంట్ అవకాశాలను చూపిస్తూ రిక్రూట్‌మెంట్ చేసుకొంటాయి అని వివరించారు. హైదరాబాద్‌కు చెందిన 44 ఏళ్ల టెకీని సైబర్ నేరగాళ్లు బెదిరించి 24 గంటలు డిజిటల్ అరెస్టు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. మెసేజ్‌లు వచ్చాయి అవి స్పామ్ అని అతడు పట్టించుకోలేదు. ఒక కొరియర్ ఏజెంట్, ముంబయి పోలీసులు ఫోన్లు చేస్తున్నట్లుగా అతడికి ఫోన్లు వచ్చాయి. అతడి ఆధార్‌నెంబర్‌కు మనీలాండరింగ్‌తో సంబంధం ఉందని పేర్కొన్నారు. ఖాతాను చెక్ చేసేవరకు వాట్సాప్ వీడియోలో ఉండాలన్నారు. బ్యాంకులు తెరిచేవరకు ఉండాలని చెప్పారు. హఠాత్తుగా కాల్ కట్ కావడంతో బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు అదృష్ట వశాత్తూ బ్యాంకులు మూసిఉండటంతో అతడి ఖాతా నుంచి డబ్బులు పోలేదు.

## మిత్రపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఆలోచనలు సరైనవి కావు

### కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన శివసేన నేత సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 28:** సోలాపూర్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తన అభ్యర్థిని ప్రకటించడంపై శివసేన నేత సంజయ్‌రౌత్ మండిపడ్డారు. మేము ఇప్పటికే అభ్యర్థిని ప్రక టించిన సోలాపూర్ సౌత్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బరిలోకి దిగుతున్నట్లుగా ఆ పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలో ఈ విధంగా ఉండటం బహుశా టైపింగ్ పొరపాటని అనుకుంటున్నాను. మా వైపు నుంచి కూడా అలా జరిగే అవకాశం ఉండొచ్చు, కాని పక్షంలో ఆ తప్పు మేమూ చేయాల్సి వస్తుంది. ఇటువంటి చర్యల వల్ల మహావికాస్ అఘాడిలో సమస్యలు వచ్చే ప్రమాదముంది అని ఆయన హెచ్చరించారు. సీటు షేరింగ్‌లో భాగంగా శివసేన పోటీ



చేయాలని నిర్ణయించు కున్న మిరాజ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్థానిక కాంగ్రెస్ నాయకులు పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని సమాచారం వచ్చిందని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ ఆలోచనలు సరైనవి కావని అన్నారు. కాగా సోలాపూర్ సౌత్ స్థానంలో పోటీ చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్లుగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో వ్యాఖ్యానించలేమని సంజయ్‌రౌత్ కూటమి నేతలతో చర్చించాలని సూచినట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్, ఉద్ధవ్‌ఠాక్రే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ ఎన్సీపి ప్రతి పక్ష మహావికాస్ అఘాడిలో కూటమి సభ్య లుగా పోటీ చేస్తున్నాయి. రేపటితో నామినేషన్ల దాఖలు అంశం ముగుస్తుంది. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనుం డగా నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



## సల్మాన్‌ఖాన్ వ్యవహారాలకు దూరంగా ఉండు

### ఎంపి పప్పుయాదవ్‌ను బెదిరించిన లారెన్స్ గ్యాంగ్

**ముంబయి, అక్టోబరు 28:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్ధిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. స్వతంత్ర ఎంపి పప్పుయాదవ్‌కు ఆ గ్యాంగ్ నుంచి బెదరింపులు వచ్చాయని తెలుస్తోంది. బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు చెందిన వ్యవహారాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హెచ్చరికలు చేసినా పట్టించుకోకుంటే చంపేస్తామని, లారెన్స్ బిష్ణోయ్ గంటలకు రూ.లక్ష చెల్లించి జైల్ సిగ్నల్ జామర్లను నిలిపివేస్తున్నాడని, ఆ తర్వాత యాదవ్‌తో నేరుగా మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నాడని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి పేర్కొన్నట్లు సమాచారం.

# జనాభాగణన,డీలిమిటేషన్ కసరత్తులపై కేంద్రం ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా జాప్యంచేస్తూ వచ్చిన జనాభా గణనను 2025లో ప్రారంభించి 2026 కల్లా పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశిం చుకుంది. అలాగే ఆ తర్వాతనే దేశవ్యా ప్తంగా నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు పూర్తిచేస్తారని అంచనా. 2028 కల్లా నియోజకవర్గాల పునిర్విభజన, జనా భా గణనను కూడా పూర్తిచేస్తారు. కుల గణను మినహాయించి దశాబ్దానికి ఒకపర్యా యం నిర్వహించే జనాభా గణనను 2025లో ప్రారంభిస్తారు. బీహార్ మరికొన్ని రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రతిపక్ష విమర్శలను అధిగమించి అన్ని సమస్యలను అధిగమించేందుకు జనాభా గణనను చేపడుతున్నట్లు కేంద్రం చెపుతోంది. వాస్తవానికి ఈ జనాభా గణ నను 2021లో ప్రారంభించాలి. కొవిడ్ మహమ్మారి విజృంభణ కారణంగా అప్పట్లో జనాభా గణనను వాయిదావేసారు. అయితే కేంద్రంమాత్రం జనాభాగణన చేపడు తు న్నట్లు వస్తున్న వార్తలను ధృవీకరిం చడం లేదు. ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏదీ లేదని చెపుతోంది. దశాబ్దానికి ఒకపర్యాయం నిర్వహించే సెన్సస్‌ను 2011లో నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ జనాభాగణన జరగలేదు. వివిద రాజకీయ పార్టీలు నిరంతరం జనాభా గణన నిర్వహించాలని డిమాండ్‌చేస్తూనే వస్తున్నా కేంద్రం మాత్రం జనాభా జోలికి వెళ్లలేదు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం మోడీ ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తింది. ప్రత్యేకించి కులగణనపైనే విమర్శలు ఎక్కుపె ట్టారు. అందుకే ఇపుడు కులగణనను పక్కనపెట్టి దేశవ్యాప్తంగా జనాభా సర్వేను చేపటనున్నట్లు తెలుస్తోంది. జనాభావృద్ధి, అభివృద్ధిసూచీలు, ఇతర అత్యవసర అంశాలన్నీ కూడా ఈ నివేదికలో పొందుపరుస్తారు. దీర్ఘకాలి కప్రణాళికలు, సుస్థిర సుపరిపాలనకు దోహదంచేసే అంశాలు ఈ జనాభా గణనలో చోటుచేసుకుంది. ప్రభుత్వం ఇందుకోసం భారీ ఎత్తున సిబ్బందిని నియమించి ప్రత్యేకించి జనాభా గణనకోసమే నియమించి నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలని భావిస్తోంది. వాస్తవానికి భారత్ ప్రతి పదేళ్లకోసం జనాభాగణన చేస్తుంది. 1881 నుంచి అదే కొనసాగు తోంది. భారత జనాభా 2011 జనాభాప్రకారం చూస్తే 121.1 కోట్లమందికి పెరిగారు. 2020 ఏప్రిల్ ఒకటవ తేదీన జనాభా గణన చేసారు. ఆతర్వాత కొవిడ్‌కారణంగా వాయిదాపడింది. 2011 నుంచి ఇప్పటి వరకూ కూడా ఐక్యరాజ్యసమితి2023 ఏప్రిల్ నివేదిక ఆధారంగానే భారత జనాభాను ధృవీకరించింది. మొదటిసారిగా చైనాను భారత్ జనాభా అధిగమించింది. 142 కోట్ల మందికి భారత్‌జనాభా చేరినట్లు ఐక్యరాజ్యసమితి స్వయంగా ప్రకటించింది. స్పష్టమైన గణాంకాల్లోచెప్పాలంటే 142,57,75,850 మందిగా ఉన్నట్లు తేల్చింది. జనాభా లెక్కలపూర్తి వివ రాలను 2026 నాటి కల్లా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆతర్వాతనే నియోజకవర్గాల పునిర్వ భజన ప్రణాళికను అమలుచేస్తారు. ఈ కసరత్తులు మొత్తం 2028 కల్లా పూర్తి అవుతాయి.

# వారణాసి యువజన కాంగ్రెస్ నేతకు అత్యాచారం బెదరింపులు

## అదేమని ఫిర్యాదుచేస్తే ఎదురు కేసులు నమోదుచేసిన యుపి పోలీస్



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజనవిభాగం మహిళా నాయకురాలిపై యుపి ప్రభుత్వ పోలీసులు అనుసరిస్తున్న వైఖ రిని కాంగ్రెస్ మహిళా నేతలు దుయ్య బట్టారు. బిజెపి కార్యకర్త వకరు ఆమెపై అస భ్యంగా ప్రవర్తిస్తూ రేప్‌చేస్తామని బెదిరిస్తుండటంతో ఆమె ఆ నాయకుడిని చెంపదెబ్బలు కొట్టింది. దీనితో యుపిలోని బిజెపి ప్రభుత్వం మహిళా కాంగ్రెస్ నాయకురాలిని వేధిస్తున్నారని హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేష్ ఫొగట్, మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కా లాంబాలు దుయ్యబట్టారు. వారణాసి కేంద్రంగా పని చేస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకురాలు రోష్ని కుశాల్ జైస్వాల్ ఈబిజెపి కార్యకర్త ఇంటికి వెళ్లి రెండుసార్లు చెంపదెబ్బలు కొట్టింది. పోలీసులు ఆమె చేసిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోక పోవడంతో ఆమే స్వయంగా ఆతడికి దేహశుద్ధి చేసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనితో జైస్వాల్‌ను యుపి పోలీసులు టార్గెట్ చేసారని, బిజెపి నాయకులు సైతం ఆమెను వేధిస్తున్నారని, కాషాయం పార్టీ కార్యకర్త రాజేష్ సిం గ్‌నే సమర్థిస్తూ తప్పులు కప్పిపుచ్చుకుంటున్నారన్నారు. జైస్వాల్ భర్త, ఆమె సోదరుడు మరో ఐదుగురు సభ్యులను జైళ్లలో వేసి వారి ఆస్తులను జప్తుచేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. పిఎం నరేంద్రమోడీ నియోజకవర్గం కుమార్తె అయిన రోష్నిజైస్వాల్‌ను విస్మరిస్తున్నారని వారు మోడీపై ధ్వజమెత్తారు. బేటీ బచావో నినాదం ఏమయిందని వారు ప్రశ్నించారు. నాలుగేళ్లుగా రోష్నిని వెంట పడుతూ రేప్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులుచేసినా పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫిర్యాదులుచేసిన పట్టించుకోపకోవడంతో రోష్ని ఆతని ఇంటికి వెళ్లి తనభర్త, సోదరుడితో కలిసి వెళ్లి ప్రశ్నించిందని, ఈ వాగ్వాదంలో రోష్ని సింగ్ రెండుసార్లు రాజేష్‌ను కొట్టిందని, అందుకోసం ఆమె కుటుం బాన్ని జైలులోపెట్టారని లాంబా ధ్వజమెత్తింది. సెప్టెంబరు 15వ తేదీ జరిగిన ఈఘర్షణకు సంబంధించి ఆతనిభార్య పోలీసు ఫిర్యాదు చేయడంతో మాపార్టీనేతలను అరెస్టు చేసారన్నారు. రాజేశ్‌సింగ్ ఇపుడు స్వేచ్ఛగా తిరుగు తున్నాడని, రోష్నికుటుంబం జైలులో ఉందని ఆరోపించారు. తన తొమ్మిదేళ్ల చిన్నారితోకలిసి వృద్ధ తల్లితండ్రులను కలుపుకుని న్యాయంకోసం పోరాడుతోం దన్నారు. కాషాయం దుస్తుల్లో ఉండటంతో పోలీసులనుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

అసలు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని వినేష్ ఫొగట్ ప్రశ్నించింది. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఒక నేరగాడు బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లాంటి వారికి 50శాతం జనాభా ఉన్న మహిళా శక్తిగురించి తెలియకపోవచ్చని మహిళాశక్తి పోరాడితే ఎవ్వరూ ముందుకు రారని గుర్తుం చుకోవాలని హెచ్చరించారు. రోష్ని జైస్వాల్‌కు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

29-10Pg6exHMNWJQE.qxd:29-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1



# సంప్రదాయ నిబంధన వ్యాపారులకు వరం, భక్తులకు సంకటం

## అర్థరాత్రి నిర్ణయాలు:దోపిడికి మార్గాలు శ్రీకాళహస్తీశ్వరాలయంలో అగమ్యగోచరం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాయంలో అధికారులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు కొందరు వ్యాపారులకు వరంగా మారగా భక్తులకు సంకటంగా మారింది. అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న భక్తుల మనోభావాలకు అనుగుణంగా వ్యవహారించాల్సి న పాలకులు మార్పులు,సంస్కరణలు అవాశ్యం అనటంతో ఇదేమీ చోద్యమని ముక్కున వేలేసుకుంటున్నారు. అర్థరాత్రి అనాలోచిత నిర్ణయాలతో దోపిడికి మార్గాలు తెరచినట్లు అవుతుందనే విమర్శలు బాహాటంగా చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40రోజులుగా పరిపాలిస్తున్న ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు కీలక నిర్ణయాలు తీసుకకుంటూ ప్రసంశలందుకుంటుండగా కొన్ని నిర్ణయాలతో ఆభాసుపాలౌతున్నారు. విమర్శలకు గురౌతున్నారు. అయితే వాటిని పరిగణలోకి తీసుకొని సరిదిద్దాల్సి న పాలకులు సమర్థించటం గమనిస్తే పాలకుల ఆదేశాలు,సమాలోచనలతోనే అమలు చేస్తున్నారేమో అనే విమర్శలు చోటు చేసుకుంటుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 30 సంవత్సరాల నుంచి రాహుకేతుదోష నివారణ పూజలను నిర్వహిస్తున్నారు. దశల వారిగా మార్పులతో సాగుతున్న పూజల్లో ఇటీవల కాలంలో 'డ్రెస్ కోడ్' అంటూ పురుషులు తప్పని సరిగా పంచెలు ధరించాలని నిబంధన విధించారు. అయితే ఈ నిర్ణయానికి సంబంధించి బాగా ప్రచారం చేసిన తరువాత అమలు చేయాలనే సూచనలను అధికారులు పెడచెవిన పెట్టారు. ఆలస్యం చేస్తే అమలు సాధ్యం కాదని అమలుకు ఆదేశించారు. దాంతో ఇదో దోపిడి వ్యవస్థగా మారింది. ఇది మంచి వ్యాపారంగా కొందరు వ్యాపారులు మలచుకుంటున్నారు. ముఖ్యంగా తేరువీధి, బిక్షాల గాలిగోపురం శివయ్య గోపురం వద్ద ఈ దోపిడి విచ్చల విడిగా సాగుతుంది. ముఖ్యంగా తమిళనాడునుంచి భక్తులు అర్థరాత్రి వస్తుంటారు. వారికి ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలంటే ఎంతో భక్తి భావంతో వస్తుంటారు. అలాగే కర్నాటక భక్తులు అర్థరాత్రి దాటిన తరువాత ఇక్కడకు చేరుకకుంటున్నారు. వారికి రాహుకేతుదోష నివారణ పూజలకు మగవారు తప్పని సరిగా పంచెలు ధరించాలనే నిబంధన తెలియదు. ఇది వ్యాపారులకు వరంగా మారింది. ఏ పథకం అయినా అమలు చేసే సమయంలో సాధ్యాసాధ్యాలను, పాలకులతో సమాలోచనలు జరిపిన తరువాత బాగా ప్రరాచరం చేసిన తరువాత అమలు చేయాలి. కానీ అధికారులు అమలుకు ప్రకటించటం దానిని పాలకులు సమర్థించటంతో భక్తుల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకకుంటుంది. దీనిని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. బలవంతంగా ప్యాంటు వేసుకొని వచ్చిన భక్తులకు 'పంచెలు చుట్టేస్తున్నారు'. రూ. 200లు కూడా ఖరీదు చేయని పంచెలను రూ. 500లు దోచుకకుంటున్నారు. ఆలయానికి భక్తులు అర్థరాత్రి దాటిన తరువాత వస్తుంటారు. ఈ వాతావరణాన్ని గుర్తించిన వ్యాపారులు వేకువ జాము 2గంటలనుంచే వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. వచ్చిన సామాన్యభక్తుల జేబులు ఖాళీ కాగా కొంత కాలాన్ని ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలంటే భయపడే పరిస్థితి చోటు చేసుకకుంటుంది. అంతరాలయంలో అమలు చేయలేని అధికారులు:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొంత కాలంగా అంతరాలయ దర్శనానికి డ్రెస్ కోడ్‌ను విధించిన అధికారులు అమలు చేయలేని స్థితి చోటు చేసుకుంది. ప్రస్తుతం రాహుకేతుదోష నివారణ పూజలకు డ్రెస్ కోడ్ అంటే వేలాది మంది పాల్గొనే పూజలకు ఈ నిబంధనలతో కొందరు అక్రమ వ్యాపారుల పంట పండినట్లే అయ్యిందనే విమర్శలు చోటుచేసుకుంది. గతంలో ఎన్నడూ లేని నిబంధనలను అధికారులు అమలు చేస్తుంటే పాలకులు ఎందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది.



# చిన్నారిపై లైంగిక దాడి

## విజయనగరంలో దారుణం, నిందితుడి అరెస్టు

**విజయనగరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని గంట్యాడ మండలంలో దారుణం జరిగింది. అభం శుభం తెలియని మూడున్నరేళ్ళ చిన్నారిపై ఓ మానవ మృగం లైంగిక దాడికి తెగబడింది. ఆదివారం జరిగిన ఈ సంఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాబట్టే ప్రభుత్వం వెంటనే స్పందించింది. పోలీసులు కూడా హుటాహుటిన దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన మూడున్నరేళ్ళ చిన్నారి అత్యాచారానికి గురైంది. ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే పోలీసులు సదరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు చెయ్యాల్సిందిగా విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావును ఆదేశించారు. కాగా లైంగిక దాడికి గురైన చిన్నారిని చికిత్స నిమిత్తం ఘోషా ఆస్పత్రికి తరలించారు. సంబంధిత వైద్యాధికారులు ఆ పాపకి అవసరమైన చికిత్సలన్నీ అందించారు. ప్రస్తుతం ఆ పాప ఆరోగ్యం నిలకడగా ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఘోషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ పాపను చూసేందుకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. పాప ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆమె వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చూసినప్పుడు మానవత్వం ఏమైపోతోందో అనే బాధ కలుగుతోందన్నారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. పోలీసులు ఈ కేసును శాస్త్రీయంగా పరిశోధిస్తున్నారన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడికి త్వరగా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. లైంగిక దాడికి గురైన బాలికతో పాటు పాప తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభం శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడే ఇటువంటి మానవ మృగాలను బెయిల్ తెచ్చి వారికి రక్షణ కల్పించవద్దని ఆమె ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. చిన్నారిపై జరిగిన దాడిని ఖండిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అమరావతి పర్యటనలో ఉన్న ఆయన ఈ సంఘటన వివరాలు తెలిసిన వెంటనే స్పందించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. చిన్నారిపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆయన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌ను ఆదేశించారు. అభం శుభం తెలియని మూడున్నర ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన దోషిని కఠినంగా శిక్షించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. కేసును వీలైనంత త్వరగా విచారించి, నిందితుడికి కఠిన శిక్ష పడేటట్లు చూడాలని ఆయన సూచించారు. గంట్యాడ మండలంలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి ఈ సందర్భంగా ఆయన సానుభూతి తెలిపారు. ఇదే సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు పూర్తయిందని ఆయన తెలిపారు. సమాచారం అందిన వెంటనే మహిళా పీఎస్‌లో పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు దాడికి పాల్పడిన వ్యక్తిని కూడా అరెస్టు చేశామన్నారు. అన్ని సాంకేతిక ఆధారాలు సేకరించామని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా ప్రాసిక్యూషన్ పూర్తి చేసి శిక్ష పడేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

# కాణిపాకం ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెన్షన్

## తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించారనే అభియోగం

**కాణిపాకం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఉద్యోగంలో ప్రవేశానికి...ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు ధృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారనే అభియోగంపై రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు దేవస్థానం ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న సోమశేఖర్ గురుకుల్ దేవస్థానంలో ఉద్యోగంలో చేరేందుకు, అనంతరం ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు దృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికంగా వున్న న్యాయవాది ఒకరు రాష్ట్ర దేవాదాయ దర్మాదాయశాఖ కమీషనర్‌కు గత ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని కమీషనర్ గత ఈఓను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు గత ఈఓ వెంకటేశు విచారణ జరిపి కమీషనర్‌కు గత కొంత కాలం క్రితం నివేదిక అందజేశారు. అయితే ఈనివేదికపై కమీషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో న్యాయవాది దేవాదాయశాఖ కమీషనర్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమశేఖర్ గురుకుల్ ఉద్యోగంలో చేరేందుకు, ప్రధాన అర్చకులుగా పదోన్నతి పొందేందుకు తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు రుజువు కావడంతో సదరు అర్చకుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గత రెండు మూడు రోజులు క్రితం కమీషనర్ నుండి దేవస్థానంకు ఆదేశాలు అందాయి. ఈమేరకు సోమవారం ప్రధాన అర్చకుడిగా వున్న సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ పట్టెం గురుప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమశేఖర్ గురుకుల్ స్థానంలో దేవస్థానంలో ముఖ్య అర్చకుడిగా పనిచేస్తున్న గణేష్ గురుకుల్‌ను ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ ఈఓ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

# మృత్యుంజయునికి షోడశాభిషేకాలు స్వామి అమ్మవార్లకు కళ్యాణం



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహా పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

మృత్యుంజయినికిషోడషాభిషేకాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# మిస్టరీగా అటెండర్ రామాంజినమ్మ అదృశ్య కేసు

## - కేసు 3 టౌన్ నుంచి వన్‌టౌన్‌కి బదలీ

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలో కలెక్టర్ ఆఫీసుకు సమీపంలో పశుసంవర్ధక శాఖ ఏడి కార్యాలయంలో అటెండర్‌గా పని చేసే రామాంజినమ్మ అదృశ్యం కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఆమె హత్యకు గురైందా..? లేక కిడ్నాప్ చేసి ఎక్కడైనా దాచి పెట్టారా అన్నది సస్పెన్స్‌గా మారింది. సంఘటన జరిగిన 15 రోజులైనా కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకపోవడంతో ఆమె పని చేసే కార్యాలయం సిబ్బంది అధికారులు, కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. అనంతపురం పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నారు. రామాంజినమ్మ భర్త పోలీస్‌శాఖలో భర్త చనిపోవడంతో ఆయన ఉద్యోగాన్ని రామాంజినమ్మకి ఇచ్చినట్లు సమాచారం. బళ్లారి రోడ్డులోని ఎంఐఆర్ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న కాలనీలో రామాంజినమ్మ కుటుంబం నివాసం ఉంటోంది. రామాంజినమ్మ ఇంటిలో ఉన్నప్పుడే ఏదో సంఘటన జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి 15 రోజుల క్రితం అదృశ్యం అయ్యారు. ఇంట్లో చూస్తే రక్తపు మరకలు కనిపించినట్లు తెలుస్తోంది. ఇంటికి అమర్చిన సిసిటివి కెమెరా దాని హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లారు. ఇంటిలో బీరువా తాళాలు పగలగొట్టబడి ఉన్నారు. తల్లి రామాంజిమ్మకు కూతురు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో కూతురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం త్రీ టౌన్ పోలీసులు చొరవ తీసుకుని రామాంజినమ్మ కుటుంబ సభ్యులతో తాళాలు పగలగొట్టించి ఇంట్లో చూశారు. బీరువా తాళాలు పగలగొట్టబడి, ఇంట్లో రక్తం మరకలు ఉన్న దృశ్యాలు.. రోకలి బండకు రక్తం అంటుకున్న దృశ్యాలు కనిపించినట్లు తెలియవచ్చింది. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే సస్పెన్స్ వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ సంఘటనకు ఎవరైనా కిరాయి హంతకులు పాల్పడ్డారా..? సమీప బంధువుల పాత్ర ఏమైనా ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున ఆనరు. రామాంజినమ్మ బతికే ఉందా..? లేక కిడ్నాప్‌కు గురై చంపబడిందా అన్నది తెలియాల్సి ఉంది. రామాంజినమ్మ నివాస ఉన్న ఇల్లు అనంతపురం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అందులో భాగంగా కుటుంబ సభ్యులు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే రామాంజినమ్మ పని చేసే కార్యాలయం అనంతపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధికి వస్తుందని ఆ కేసును వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# మన ప్రభుత్వంలో కూడా మనకు అన్యాయం జరగాల్సిందేనా..

## - గత ప్రభుత్వంలో కక్ష సాధింపుతో రేషన్‌కార్డులు తొలగించారు - ఇప్పుడు పింఛన్లు రావడం లేదు.. ఉచిత గ్యాస్ సిలిండర్లు రావు - మంత్రి సవితకు మండల కన్వీనర్ల విజ్ఞప్తి

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** .ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని, శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీర్లు, ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను పెనుకొండలో కలిసి విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్షసాధింపుతో ఎన్డీయే సానుభూతి పరులకు సంబంధించిన రేషన్‌కార్డులు ఇష్టానుసారంగా తొలగించారని, దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకుచెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్‌తో సమావేశమై రేషన్‌కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. అనంతరం అంతాకలిసి పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్‌సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపాశలి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుపై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోందని కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంత మంది ఈ పథకం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తలకు సంబంధజంచిన రేషన్‌కార్డులు తొలగించారన్నారు. అర్హత ఉన్నా వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేసేందుకు ఇలా చేశారన్నారు. దీని కారణంగా వారు గత ఐదేళ్లలో ఎంతో నష్టపోయారని, పైగా అర్హత లేని వైసీపీకి చెందిన ఎంతో మందికి తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేశారన్నారు. వారికి అర హ్వత లేకపోయినా సంక్షేమ పథకాలు తీసుకున్నారని, ఇందులో నేటికీ ఎలాంటి మార్పు లేదని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా వారికి ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లో కూడా వారికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్లరేషన్‌కార్డులను పునరుద్దరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డుల తొలగింపు వలన ఎంతో మందికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే తామంతా కలిసి ఈ విషయాన్ని ప్రభుత్వంలో అందరి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వివరించారు.




మంత్రితో మాట్లాడుతున్న ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి నాయకులు

# స్వామీజీల ఆరోపణలు సరికాదు:టిటిడి

**తిరుమల, అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** అడిగిన దర్శనం టిక్కెట్లు పెద్దసంఖ్యలో జారీ చేయలేదని. తమవారికి దర్శనాలు చేయించ లేదని శ్రీకాకుళంజిల్లా కృష్ణాపురంగ్రామం ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతిస్వామిచేసిన ఆరోపణలు సరికాదని టిటిడి ఖండించింది. అదనపు ఈఓ పేరుచెప్పి స్వామి ఆరోపణలు చేయడం, విమర్శలకు దిగడం మంచిదికాదన్నారు. ఆ స్వామి ఏకంగా ఆదివారం భక్తుల రద్దీ అదికంగా ఉన్న సమయంలో 50మందికి బ్రేక్ దర్శనం, 550మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనంతోబాటు తిరుమలలో వసతి కల్పించాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి రాస్ 50 లక్షల విరాళం

**రేణిగుంట, అక్టోబరు 28 ప్రభాతవార్త:** విపత్తుల నివారణకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ సంయుక్త కూటమి చేస్తున్న సేవలు అభినందనీయమని రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్రీయ సేవా సమితి(రాస్) సంస్థ విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు, సంయుక్త కార్యదర్శి మమత, సూపరింటెండెంట్ నాగరాజు 50 లక్షల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్‌ను ముఖ్యమంత్రి సహాయ నిధికి 20 సూత్రాల పథకం మాజీ చైర్మన్ శేష సాయిబాబా సమక్షంలో విజయవాడ వరద బాధితుల పునరావాసం కోసం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు రాస్ సంస్థను, సంస్థ ప్రతినిధులను అన్ని రంగాల్లో ప్రజలకు సేవలు చేస్తూ ప్రజాభివృద్ధి, ప్రజల జీవన విధానాలు మెరుగు పరచడం, మహిళలు స్వసక్తిపై జీవించడం, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం, రైతుల కోసం నిరంతరం ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ రైతులను రాజులు చేసే ఉద్దేశంతో శ్రమిస్తున్నందుకు అభినందించారు. రాస్ సంస్థకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయం కావలసిన అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్టు రాస్ సమన్వయకర్త నాగేశ్వరరావు తెలిపారు.



ముఖ్యమంత్రికి 50 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ అందజేస్తున్న రాస్ ప్రతినిధులు

# నవంబర్ 3న గాజుల మహోత్సవానికి గాజుల కానుక

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 28, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారి కి నవంబర్ 3న నిర్వహించనున్న గాజుల మహోత్సవానికి అలంకరణ నిమిత్తం శ్రీ కనకదుర్గా లలితా పారాయణ బృందం వారు 99,360 గాజులను (690 తోడాలు- 1 తోడా -12 డజన్లు) సోమవారం ఇఓ కెవెస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అలాగే విజయవాడ గొల్లపూడికి చెందిన ఆర్యవైశ్య సేవా సంఘం వారు (195 తోడాలు) 37,400 గాజులను కానుకగా సోమవారం ఆలయ డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మకు నెక్లెస్ కానుక: బెజవాడ దుర్గమ్మవారి అలంకరణ నిమిత్తం రాజమండ్రికి చెందిన కేశవ శ్రీనివాసరెడ్డి, మరియు కుటుంబసభ్యులు 18 గ్రాముల బరువైన బంగారు ఫ్యాన్సీ నెక్లెస్‌ను సోమవారం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు కు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదా శీర్వచనాలు పలికారు.

- దుర్గమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి బెజవాడ దుర్గమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టిసిడి శేఖర్ సోమవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - భక్తిరసభరితంగా ప్రవచనామృతం: దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై సోమవారం అద్దంకికి చెందిన శ్రీ రామసుందరి అందించిన ప్రవచనామృతం భక్తిరసభరితంగా కొనసాగింది. శ్రీ అమ్మవారి రూపవర్ణనతో పాటు నాసికా భరణ విశిష్టతలను వివరిస్తూ ప్రవచనాన్ని ఆద్యంతం శ్రీ అమ్మవారి వైభవాన్ని ప్రస్తుతిస్తూ భక్తులను ఆకట్టుకుంది.



# ఎల్ఐసి పాలసీలో తీసుకొచ్చిన మార్పులు వెంటనే ఉపసంహారించుకోవాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎల్ఐసి పాలనలో అనేక రకాల మార్పుల వలన జీవిత భీమా సంస్థ పాలసీదారులకు ఏజంట్లకు ఇబ్బందికర సమస్యలు ఉత్పన్నమయ్యాయని వెంటనే పాలసీదారులకు ఇబ్బందికరమైన మార్పులను ప్రభుత్వం ఉపసంహారించుకోవాలని ఎల్ఐసి యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద కోనసీమ జిల్లాలో ఉన్న ఏజెంట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోల మంచి పేరున్న జీవిత భీమా సంస్థ యొక్క పాలసీలకు ఏజెంట్లుగా కొత్త విధానం వలన ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీలు ఉండవని దీనివలన వ్యవసాయ దారులకు చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని ప్రస్తుతం ఆ పాలసీని రెండు లక్షలకు పెంచారని దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు భారంగా మారిందన్నారు. లక్ష రూపాయలు పాలసీ గ్రామీణ ప్రాంతంలో సులభతరంగా ఉండేదని దీనివలన ఇబ్బందులు ఏర్పడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేసి పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలన్నారు. ఏజెంట్లకు తగ్గించిన కమీషన్ పెంచి యదావిధిగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1950 వ సంవత్సరంలో ఇచ్చిన కమిషన్ రేట్ పెంచాలన్నారు. తగ్గించిన పాలసీదారులు వయసు 50 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాలు పెంచాలని లక్ష రూపాయలు పాలసీ కొనసాగిఅంచాలని క్లైమ్యాడ్ ఆఫ్ కమీషన్ను తీసివేయాలని ఏజెంట్ పై గ్రేడ్ రిక్వెస్టింగ్ ఉండాలని పాలసీదారులకు బాండ్స్ రేట్ పెంచాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారిచ్చిన పిలుపు మేరకు గత 15 రోజులుగా అన్ని ఎల్ఐసి కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్నామన్నారు.

# బాంబు బెదిరింపుతో విమానం ఆలస్యం




గోపాపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గుర్తుతెలియని వ్యక్తి విమానంలో బాంబు ఉందని సమాచారం ఇవ్వడంతో విశాఖ విమానాశ్రయంలో సోమవారం ఉత ్కంఠ పరిస్థితి నెలకొంది. అయితే బాంబు బెదిరింపు ఉత్తిదేనని తేలడంతో అధికారులు భద్రత సిబ్బంది తోపాటు ప్రయాణీకులు కూఅ ఊపిరి పీల్చు కున్నారు. దీని కారణంగాసదరు విమానం నాలుగు గంటల పాటు ఆలస్యమైంది. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి విశాఖ మీదుగా ముంబై చేరుకోవాల్సి న ఇండిగో విమానం విశాఖపట్నంకు మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రాంతంలో ల్యాండ్ అయింది కాగా సదరు ఇండిగో విమానంలో బాంబు ఉందని గుర్తు తెలియని వ్యక్తి హైదరాబాద్ విమాన్రాశయానికి ఫోన్ చేయడంతో అక్కడి అధికారులు విశాఖ విమానా శ్రయ అధికారులకు సమాచారం అందించారు. అప్పటికే విమానం కాస్త 3-10గంటలకు గాలిలోకి టేక్ ఆఫ్ తీసుకుంది. విషయం కాస్త పైలట్లకు తెలియపరచి విమానాన్ని వెనక్కి రప్పించారు. విమానంలో ప్రయాణిస్తున్న సుమారు 120మంది ప్రయాణీకులను కిందకు దింపి తనిఖీలు చేపట్టారు. అయితే తనిఖీలలో ఎటువంటి బాంబు లేదని గుర్తించిన అధికారులు ఇది ఉత్తుత్తి బెదిరింపుగానే ధ్రువీకరించారు. ఈ కారణంగా విమానం సుమారు నాలుగు గంటల తర్వాత ముంబైకి బయలుదేరింది.

## జిల్లాపై ప్రత్యేక దృష్టి సారిస్తాం..

### జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం : ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర




అనకాపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా పై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంధ్ర అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జి మంత్రి ఒల్లు రవీంధ్ర అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి అనకాపల్లి జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. జిల్లా అభివృద్ధికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి రాష్ట్రంలో 4500 కోట్లు నిదులు మంజూరు అయిందని, గ్రామాలలో మౌళిక సదుపా యాలు కల్పనకు ప్రాధ్యానం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 100పడకలు ఆసుపత్రి ఏర్పాటు, ఇసుక పాలసీ అమలు ద్వారా ఉచిత ఇసుక సరఫరా ఇసుకపై సీనరేజీ, జిఎసి రద్దు జిల్లాలో ఇసుక డిపోలు ఏర్పాటు చేస్తామన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గ్రామ సచివాలయాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి విలేజ్ రెవెన్యూ అధికారుల పోస్టులను భర్తీ చేయనున్నారు. పాయకరావుపేట పట్టణానికి మంచినీటి సరఫరా 180కోట్లతో చేపట్టడం జరిగిందని అయితే జాతీయ రహదారుల శాఖ అభ్యంతరాల వలన మిగతా 8లో

## రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియాగా మార్చిన జగన్..

### లిక్కర్ మాఫియాపై సీబీ సీఐడీ విచారణ జరుగుతోంది -తల్లికి, చెల్లికి న్యాయం చేయనోడు మహిళల కోసం ఏం చేస్తాడు -ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి : అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియాగా మార్చిన ఘనత వైఎస్ జగన్మోహ న్రెడ్డికే దక్కుతుందని అనకాపల్లి జిల్లా ఇన్చార్జి, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి పార్టీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తన హాయాంలోని ఐదేళ్ల పాటు నాసిరకం మద్యం ప్రజలకు అందించి వారి అనారోగ్యాలకు వైసీపీ నాయకులు కారణమయ్యారని అన్నారు. దేశమంతా బ్రాండెడ్ మద్యం దొరికితే మన రాష్ట్రంలో మాత్రం జె బ్రాండ్ దొరికేదని, అది కూడా అత్యధిక ధరలకు విక్రయించి ముదుబాబుల జేబులు కొల్లగొట్టిన ఘనుడనిఅన్నారు. ఈ కుంభకోణంలో కొన్ని లిక్కర్ తయారు చేసే కంపెనీల పాత్ర కూడా ఉందని అందుకప రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై సీబీ సీఐడీ విచారణ జరుగుతోందని అన్నారు. తల్లి చెల్లిల ఆస్తులను లాక్కున్న జగన్ ఇక మహిళలకు ఏం న్యాయం చేస్తారని అసలు మహిళల గురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదని అన్నారు. వైసీపీ హాయంలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని వీటిలో గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని అన్నారు. అలాగే సూపర్‌సిక్స్ అమలు, ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు జరుగుతుందని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజాప్రతి నిధులు కూటమి పార్టీల నాయకులుసహకారంతో కృషి చేస్తానని అన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ దోచుకోవడమే తప్ప అభివృద్ధి చేతగాని కోడిగుడ్డు మంత్రి చేతిలో అనకాపల్లి జిల్లా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అనకాపల్లి జిల్లాకు సరైన ఇన్చార్జి మంత్రిని ముఖ్యమంత్రి నియమించారని జిల్లాలో అభివృద్ధి ఇక పరుగులు పెడుతుందని అన్నారు.





#### ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు

అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో మొదటిసారిగా అనకాపల్లి వచ్చిన కోల్లు రవీంద్ర కు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. విశాఖ ఎయిర్పోర్ ్ట కు వెళ్లి ఆయనకు సాదర స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి ఆత్మీయ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఉత్తేజంగా మాట్లాడారు. ఎంపీ సీఎం రమేష్, సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, టిడిపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ సుందరపు విజయ్‌కుమార్ వీవీఎస్ఎన్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, బుద్ధ నాగదీశ్, పీలా గోవింద, మళ్ళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ముందుకు జగన్ రావటం విడ్డూరం..




రెడ్‌బుక్ దెబ్బ అంటూ తప్పుడు మాటలు వద్దు..
-వైసీపీ పార్టీ ప్రారంభంలో ఉన్న వారు నేడు లేనే లేరు -కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు :
దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మీడియా ముందుకు రావటం విడ్డూరంగా వుందని, అధికారంలో ఉన్నప్పుడు కనిపించని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరచూ మీడియా ముందుకు రావటం హాస్యాస్పదంగా ఉందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని సీతంపేటలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహ న్‌రెడ్డి అస్తమానను రెడ్ బుక్ సంప్రదాయం వచ్చిందని విశాఖలో ఇల్లు కూల్చివేతతో మొదలుపెట్టారని ఆక్షేపిం చారు. పాలన మొదలుకాగానే లోనే విశాఖలో భూము లు స్వాధీనం, ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నార న్నారు. ముద్దులు పెడతారు తరువాత రోడ్డుపైకి తీసుకు వస్తారని మాయ మాటలు ప్రజలు నమ్మరన్నారు. గుడ్ బుక్ ఎక్కడ ఉందని దొంగల దౌర్జన్యాలను ప్రోత్స హి స్తారన్నారు. శవరాజకీయాలుకు కీలకంగా నాయకుడు జగన్ అని అన్నారు. వైసీపీ పార్టీ ప్రారంభంలో ఉన్నవారు నేడు ఎవరు లేనే లేరు అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా పనిచేస్తుందని, రాష్ట్రంలో అద్భుతంగా కూటమి ప్రభుత్వం పాలిస్తుందన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియాను పెంచి పోషించిన ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. మరో నాయకుడు ఎదుగుదల అంగీకరించకుండా ఒంటరి పోకడతో పాలించిన ముఖ్యమంత్రి జగన్ అని వివరించారు. లక్షలు కోట్లు స్కాం, ఇసుక, మైనింగ్ శాఖలో చేశారు. నేడు ఉచిత ఇసుకపై మాటలాడటం విడ్డూరంగా వుందన్నారు. గత పాలనలో జరిగిన అవకతవకలు పై విచారణ చేయాలని ముఖ్యమంత్రి కోరుతున్నాం అని అన్నారు. ఎక్సైజ్ డిపార్ ్ట్మెంట్ ను నిర్వీరం చేసి అక్రమ సంపాదన వైసీపీ నాయకులు సంపాదించుకున్నారు. జగన్‌పై షర్మిల మాట్లాడిన మాటలు అన్నీ నిజాలు అని తెలిపారు. విజయసాయిరెడ్డికి అన్ని తెలిసిన జగన్ భజన చేస్తున్నారని ఆక్షేపించారు. వైసీపీ పార్టీ మునిగిపోతుం దని భయంతో గుడ్ బుక్ డ్రామ చేస్తున్నారు. జగన్ ఓడిపోవాలని వైసీపీ నాయకులకు కూడా ఓటు వేయలేదని వివరించారు. దొంగలు దౌర్జన్యాలు ప్రోత్స హిస్తారు అని, నమ్ముకున్న వారు పుట్టగతులు లేకుండా పోయారు అని అన్నారు. మోస పోయారు తలుపులు తెరిస్తే పది మంది కూడా బయటకు వెళ్లి పోతారు అన్నారు. పోలవరం పూర్తి చేయలేదు, మద్యపానం నిషేధం, రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు ఏది ఎక్కడా...? నాలుగు నెలల్లో ప్రజా వ్యతిరేకత వచ్చింది అని జగన్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎక్సైజ్ శాఖలో 20వేల మంది ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులుతో ఈ శాఖ ఉనికి కోల్పోయిందని ఇసుక ర్యాంప్‌లు మెటల్ మీద దోపిడీ చేసి బతికే వారు. వైసీపీ హాయాంలో ఎక్సైజ్ శాఖ నిర్వీర్యం అయ్యేలా ప్రభుత్వ మద్యం షాపులు ఏర్పాటు చేశారన్నారు. మిధున్‌రెడ్డి మూడు కోట్లు వంతున మిగతా 8లో

## క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాం..

### ఏయూలో శ్రీరామనేని కోదండరామయ్య క్రీడా భవనం ప్రారంభం -కోదండ రామయ్య స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉంది -మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయి -నేటితరం చిన్నారులను క్రీడలకు దగ్గర చేయాలి




విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి చేస్తామని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఎం శ్రీభరత్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ సిల్వర్ జూబ్లీ క్రైదామాధానం లో బాస్కెట్ బాల్ మైదానం ఎదురుగా భారతీయ బాస్కెట్ బాల్ కోచ్ స్వర్గీయ శ్రీరామనేని కోదండ రామయ్య స్మారక క్రీడా భవనాన్ని ఆయన ప్రారంబించారు. శ్రీరామనేని కోదండరామయ్య విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ క్రీడారంగానికి కోదండ రామయ్య చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించే దిశగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. రామనేని కోదండరామయ్య చేసిన మంచి పనులను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటితరం పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలు అవతున్నారని వీరిని క్రీడలకు దగ్గరగా చేయాలి ్సన అవసరం ఉందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చి వాలీబాల్ రంగంలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన మా ప్రాంతం వ్యక్తి కావడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కోందడ రామయ్య స్ఫూర్తిని ఆయన కుటుంబ సభ్యులు ముందుకు తీసుకువెళ్లడం మంచి పరిణా మం అన్నారు. వారి అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి క్రీడలను ప్రోత్స హిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పివిజిఆర్ నాయుడు (గణబాబు) మాట్లాడుతూ తన గురువుగా కోదండరామయ్యతో ఉన్న అనుబందం అనిర్వచనీయ మన్నారు. వాలీబాల్ కోర్టుకు పక్కనే ఈ భవనాన్ని నిర్మించడం క్రీడలకు ఎంతో ఉపయోగంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి ఏపీలో క్రీడా సంఘాలన్నింటిని ఏకం చేసి ఏకతాడిపై నిలిచిన వ్యక్తి అని అన్నారు. మాజీ మంత్రి ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ క్రీడాభివృద్ధి కి ఎనలేని కృషి ఏసిన ఏకైక వ్యక్తి కోదండరామయ్య అని ఆయనతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. కోదండ రామయ్య కుమారుడు శ్రీధర్ మిగతా 8లో

## తాగునీటి సరఫరాలో ..
## నిత్యం నాణ్యతా పరీక్షలు నిర్వహించండి

### జీవీఎంసీ కమిషనర్ డా.పి సంపత్‌కుమార్



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ నగర ప్రజలకు నిత్యం సరఫరా చేస్తున్న తాగునీటిలో కలుషితం లేకుండా నిత్యం నాణ్యతా పరీక్షలు అన్ని నీటి పంప్ హౌస్‌లలో నిర్వహించాలని శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలకు అందించాలని జీవీఎంసీ కమిషనర్ డా.పి సంపత్‌కుమార్ ఇంజనీరింగ్ మిగతా 8లో

## సముద్రంలో గల్లంతైన
## విద్యార్థుల మృతదేహాలు లభ్యం..

### -కన్నీరు మున్నీరైన విద్యార్థులు, తల్లిదండ్రులు





నక్కపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రేవు పోలవరం సముద్రతీరం ఎస్ రాయవరం మండలం సముద్రంలో ఆదివారం మధ్యాహ్నం గల్లం తయిన విద్యార్థుల మృతదేహాలు ఆ సముద్ర తీరానికే కొట్టుకొచ్చాయి. మృతదేహాలు తీరానికి సోమవారం ఉదయం కొట్టుకొచ్చిన విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని కన్నీరు మీరే వినిపించారు మృతదేహాలు లభ్యమైన విష యాన్ని గమనించిన స్థానిక పోలీసులు మెరైన్ పోలీ సులు రేవుపోలవరం జెట్టీ ప్రాంతంలో ఒకరు మరి కొద్ది దూరంలో మరొకరి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. ఆదివారం మధ్యాహ్నం మిగతా 8లో

## 134 పరుగుల ఆధిక్యంలో హిమాచల్‌ప్రదేశ్

### డబుల్ సెంచరీకి చేరువలో హిమాచల ప్రదేశ్ కెప్టెన్ ఆర్ఆర్ దావన్ -హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసిన ఆంధ్ర బౌలర్లు



8లో

## శ్రీకరకచెట్టు పోలమాంబ దేవస్థానంలో హుండీ లెక్కింపు



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పెదవాల్తేరులో వేంచేసి యున్న శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవాస్థానంలో సోమవారం హుండీలు లెక్కింపు జరిగింది. హుండీల ద్వారా రూ.7,47,605 నగదు వచ్చినట్లుగా ఈఓ కె గాయిత్రి తెలిపారు. ఈ క్రార్యక్రమంలో పెదవాల్తేరు గ్రామ సేవ సంఘం అధ్యక్షులు చిల్లా రామారావు, 3టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, శ్రీహరిసేవ సభ్యులు రెవెన్యూ సిబ్బంది దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి పిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పర్యాటక అభివృద్ధితో ఉజ్వల భవిత- జెఎల్ఎల్

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖ సుందరమైన బీచ్‌లు చారిత్రిక ప్రదేశాలు అరకులోయ బొర్రా గృహాల వంటి సహజ అద్భుతాలతో సహా విభిన్న ఆకర్షణలను అందిస్తుంది. ప్రధాన అవస్థాపన అభివృద్ధిలో రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాని మొదటి దశలో ఏటా–6మిలియన్ల యంది ప్రయాణీకు లను నిర్వహించగలదని ఆంచనాఒక ప్రధాన పర్యాటక కేం ఉరదంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి జరిగిన సిఐఐ టూరిజంట్రావెల్ సమ్మిట్ విడుదలత చేసిన నివేదిక ప్రకారం విశాఖ పర్యాటక రంగాన్ని ఆన్‌లాకింగ్ చేయడం వ్యూహాలు, అవకాశాలు అనే విషయంలో జెఎల్ఎస్ ఇలా వివరించింది. ఈప్రాంతం సుమారు 24శాతం అందించింది. రుషికొండ, బీచ్ వంటి బౌద్ధ సముదాయలు వంటి చరిత్రక ప్రదేశాలు గహలు వంటి సహజ అద్భుతాలు సింహాచలంఆలయం విశాఖ పర్యాటకరంగంలో పవర్‌హౌస్‌గా మారడానికి సిద్ధంగా ఉంది. ఎకో టూరిజం అడ్వెంచర్ టూరిజం స్థిరమైన ప్రయాణ పద్ధతులపై పెరుగుతున్న దృష్టిని కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి హోటల్, రిసార్ట్ డెవలప్‌మెంట్ , థీమ్ పార్కులు చలనచిత్ర పరిశ్రమ, సంబందిత ప్రాజెక్టలలో దాని సహాజ సౌందర్యం సాంస్కృతిక సంపద కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో విశాఖ ఒక ప్రముఖ పర్యాటక కే ంద్రంగా మారడానికి సిద్ధంగా ఉంది. అర్ధిక వృద్ధి ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ ప్రాంతం అనేక పెట్టబడులకు అవకాశాలను అందిస్తుంది. పర్యాటక ఆఫర్లను వైవిధ్యపరచడానికి ప్రభ్వు కారవాన్ టూరిజం వంటి వినూత్న భావనలను కూడా అన్వేసిస్తోంది.

# టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

## తక్షణ వైద్య సహాయం అవసరం -అపోలో ప్లాస్టిక్ సర్జన్ డా॥ పీఆర్కే ప్రసాద్

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త




టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుందని, దీపావళి పండుగ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూ అపోలో హాస్పటల్స్ సీనియర్ కన్సల్టెంట్, ప్లాస్టిక్ సర్జన్ డా॥ పీఆర్కే ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండగను దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని, ఈ సందర్భంలో పిల్లలు, యువకులు ఎక్కువగా గాయాలపాలవుతున్నారన్నారు. శరీరంలోని సున్నితమైన భాగాలకు గాయాలు అయినప్పుడు అధికంగా నొప్పి, ఎర్రగా ఉన్నా, జ్వరం వంటి లక్షణాలు, తెల్లగా లేదా కాలినట్టు కనిపించినా చికిత్స తీసుకోవాలన్నారు. కాలిన గాయాలకు ఇంట్లోనే మెనేజ్ చేయాలన్న భావన సహజమేనని, కానీ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల తీవ్రమైన సమస్యలు ఉత్పన్నం కావచ్చన్నారు. కాలిన గాయాలనికి 24 నుంచి 72 గంటల లోపు చికిత్స చేయాలన్నారు. ఒక వేళ ఆలస్యం జరిగితే శాశ్వతమైన చర్మ మార్పులు, గాయం పెరగడం, అవసరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాలిన గాయాలకు అపోలో బర్న్ కేర్ యూనిట్ ఎంతో ప్రసిద్ధి చెందిందని, క్లిష్టమైన కేసులను కూడా సమర్ధవంతంగా నిర్వహిస్తుందన్నారు. సీనియర్ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందం, శిక్షణ పొందిన సిబ్బంది, ఆధునాతన డ్రెస్సింగ్ యూనిట్, ఆపరేటింగ్ థియేటర్‌తో అమర్చబడి ఉందని, రోగులకు సమగ్ర సంరక్షణ కల్పించడం సాధ్యమవుతుందని, ఇది తీవ్ర పరిస్థితుల్లో కూడా ప్రత్యేక సంరక్షణ అందించనుందన్నారు.

# టపాసులు కాల్చేటప్పుడు రక్షిత నల్ల కళ్ళద్దాలు వాడండి

## ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులు డా.శిల్పాతారిణి

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



దీపావళి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, టపాకాయలు కాల్చేటప్పుడు పగలని రక్షిత నల్ల కళ్ళద్దాలను పెట్టుకోవాలని ఎల్వీప్రసాద్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శిల్పాతారిణి సూచించారు. టపాసులు వెలిగించడానికి ఒక పొడవైన కొవ్వొత్తు లేదా కాకరపువ్వొత్తును ఉపయోగించాలని, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే టపాసులు వెలిగించాలని తెలిపారు. పిల్లలు టపాసులతో ఆడుకునే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కంటికి గాయమయితే వీలైనంత త్వరగా గాయపడిన వ్యక్తిని నేత్ర సంరక్షణా నిపుణుని సంప్రదించాలన్నారు. కంటిలో ఏవైనా నులకలుంటే, శుభ్రమైన నీరు లేదా సెలైన్ ద్రావంతో మృదువుగా కడగాలని, ఏ ఇతర పదార్ధాలను ఉపయోగించకూడదన్నారు. గాయాన్ని నివారించడానికి కంటి మీద ఒక శుభ్రమైన పొడి బట్ట లేదా కంటి మాసికను ఉంచాలన్నారు. వృత్తిపరమైన మార్గదర్శకత్వం లేకుండా కంటిమీద ఆయింట్‌మెంట్లు, క్రీమ్‌లు, లేదా ఇంటి వైద్యాలు చేయకూడదన్నారు. కంటిమీద పడిన తునకలను మీ అంతట మీరు తొలగించడానికి ప్రయత్నించవద్దని తెలిపారు.

# విద్యార్ధి దశ నుంచే భవిష్యత్తు పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలి : ద్వారకా ఏసీపీ రాంబాబు



ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక 13వ వార్డు శ్రీకృష్ణాపురం బిఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయుధాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ వారు విద్యార్థులకు నియమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్వారకా ఏసీపీ రాంబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి దశ నుంచే నేర్చోకోవల్సిన ఐదు ముఖ్యమైన నియమాలు లేదా పాఠాలను చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ నియమాలు లేదా పాఠాలు భద్రత, నైతికత మరియు సమాజంలో ఒప్పుకోవాల్సిన ప్రమాణాలను తెలియజేశారు. విద్యార్థులు వారి భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో నైతికత, గౌరవం వంటి విలువలను పాటించడం, గౌరవించడం దేశంలోని చట్టాలను గౌరవించడం మరియు అవి ఎందుకు అవసరమో అవగాహన కలిగి ఉండడం, విధుల్లో మరియు వ్యక్తిగత జీవనంలో కొన్ని ఆచరణా నియమాలు పాటించాల్సిన అవసరం చిన్ని వయసు నుండే శ్రద్ధ, విద్యార్థులపై చిన్న వయస్సులోనే భవిష్యత్తు పట్ల శ్రద్ధ పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల ఎస్.ఐ. వై. కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# చింతూరు ఎం.పి.డి.ఓగా బాధ్యతలు చేపట్టిన చైతన్య

చింతూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త




చింతూరు యం.పి.డి.వోగా చైతన్య కళ్యాణ్ భాధ్యతలు చేపట్టారు. 2023 గ్రూప్ 1 బ్యాచ్‌కు చెందిన చైతన్య మొదటి పోస్టింగ్ ఐ.పోల వరంలో దాదాపు 6నెలల పాటు పనిచేశారు. అక్కడి నేరుగా చింతూరు యంపిడివోగా బదిలి చేశారు. యూపియస్‌సి పరీక్షల కోసం చైతన్య కళ్యాణ్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. యువకుడు, విద్యార్థి దశలోనే మంచి ఉద్యోగం రావటం, సివిల్స్ పరీక్షలే టార్గెట్ కావటంతో ఈ ప్రాంతంలో ప్రశాంతంగా చదువుకునే వెసులుబాటు సైతం ఆయనకు లభించవచ్చు.

# కోతులగుట్ట కమ్యూనిటీ విజయవంతమైన వేస్కూలర్ వైద్య శిబిరం..!

## 230 మందికి పరీక్షలు -ఆపరేషన్ల కోసం 65 గుర్తింపు



కూనవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

హైదరాబాదుకు చెందిన వేస్కులర్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో సుమారు 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వేస్కులర్ ఆపరేషన్లు అవసరమైన 65 మందిని ఈ వైద్య శిబిరంలో గుర్తించడం జరిగింది. వీరందరికీ హైదరాబాదులో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని వేస్కులర్ కేర్ సెంటర్ హాస్పిటల్ మేనేజర్ కుమార్ తెలిపారు. వేస్కులర్ కేర్ సెంటర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేస్కులర్ సర్జన్‌లు డాక్టర్ సోమాచారి డాక్టర్ స్వాతి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనవరం సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు, కూటూరు హెల్త్ సూపర్‌వైజర్ డి.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాం..

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ తన తండ్రికి క్రీడలు తప్ప వేరే ధ్యాస ఉండేది కాదన్నారు. ఆయన పేరు మీదుగా చిరస్థాయిగా నిలిచే పని చేయాలని ఏయూలో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. అనంతరం ఒలంపిక్ క్రీడాకారిణి ఏర్రాజీ జ్యోతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు ఐదు లక్షల రూపాయల చెక్కు ను దాతలు బహూకరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు, ఏయూ వీసీ ఆచార్య ఇ ఎన్ ధనుంజయరావు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహ రావు, రామనేని కొందడ రామయ్య సోదరుడు ఏ పి ఒలింపిక్ అసోసియేషన్ మెంబర్ రామలింగ ప్రసాద్, క్రీడా విభాగాధిపతి ఆచార్య పల్లవి సంచాలకులు ఆచార్య ఎన్ విజయ మోహన్, విశ్రాంత ప్రిన్సిపల్‌ఆచార్య బి ప్రసాదరావు, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొ.షారోన్‌రాజు, ఒలింపిక్ విశాఖ సెక్రటరీ కె సూర్యనారాయణ ఒలింపిక్ మాణిక్యాలు నాగేశ్వరరావు, క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సముద్రంలో గల్లంతైన..

7వ పేజీ తరువాయి..

కొర్పుప్రోలు గ్రామానికి చెందిన పదకొండు మంది విద్యార్థులు రేవుపోలవరం తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లగా వారిలో తురాల అర్జున్, బుంగా ప్రవీణ్‌కుమార్ అలియాస్ బబ్లూ లు సముద్రంలో స్నానానికి దిగి కెరటాల ఉధృతికి మునిగి గల్లంతైన విషయం పాఠకులకు తెలిసినదే...! సాయంత్రం వరకు మెరైన్ పోలీసులతో పాటు సీఐ లద్దు రామకృష్ణ ఆద్వర్యంలో ఎస్సై విభూషణరావు ధైర్య సాహసాలతో సముద్రంలోకి ప్రత్యేకంగా బోటు ఫైర్లు రాత్రంతా గాలింపు చర్యలు పెట్టారు. ఏ సమయానికైనా మృతదేహాలను గుర్తిస్తారని ఆశతో ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకపోవడంతో బంధువులు రాత్రంతా ఒడ్డునే ఉండి పోయారు తెల్లవారిన తరువాత మృతదేహాలను బాధిత కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు.

# తాగునీటి సరఫరాలో ..

7వ పేజీ తరువాయి..

అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి శివప్రసాద్ రాజు నీటి సరఫరా పంప్ హౌస్ ను పరిశీలించారు ఈపరిశీలనలో బర్మా కాలనీ పంప్ హౌస్ వద్ద సరఫరా జరుగుతున్న నీటి నాణ్యతను పరిశీలించారు. ఈ పంప్ హౌప్ ద్వారా సరఫరా జరుగుచున్న తాగునీటిలో రోజుక ఎన్ని శాంపిల్స్ పరీక్షిస్తున్నారని కమిషనర్ ఆరా తీయగా పర్యవేక్షక ఇంజనీర్ స్పందిస్తూ బర్మాకాలనీ బ్లాక్ 18పంప్ హౌప్ 2270కిలోలీటర్ల సంపు కలిగి ఉన్నదని, 18,182 నీటి సర్వీస్ కనెక్షన్ల ద్వారా ఈ ప్రాంతంలో ఒక లక్ష మంది ప్రజలకు రోజుకు 10ఎం ఎల్ డి తాగునీటిని మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆరు గంటల వరకు సరఫరా చేయడ ంజరుగుచుననదని రోజుకి 18నీటి శాంపిల్స్ను పరీక్షించడం జరుగుతుందని కమిషనర్‌కు వివరించారు. అనంతరం సమీపంలో నున్న ఒక ఇంటి వద్ద వ్యక్తిగత నీటి కొళాయిలో వస్తున్న నీటిని కమిషనర్ స్వయంగా పరిశీలించారు ఈపరీక్షలో నీటి నాణ్యత 2పిపిఎం ఈసీ 320గా నమోదయిందని రీజనల్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ సీనియర్ ఎనలిస్ట్ శివరామకృష్ణ కమిషనర్ కు వివరిస్తూ సరఫరా జరుగుతున్న నీరు నాణ్యత కలిగి ఉన్నదని ఎటువంటి కలుషితం లేదని కమిషనర్ కు తెలిపారు. ఈ పరిశీలన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర పాలక సంస్థ ప్రజలకు అందించవలసిన తాగునీటిలో ఎటువంటి కలుషితం లేకుండా నిత్యం సుమారు 2500 క్లోరిన్ పరీక్షలు వ్యక్తిగత కొళాయిలు పబ్లిక్ కుళాయిలు రిజర్వాయర్లు పంప్ హౌస్ లు వద్ద నీటి సరఫరా విభాగం ఏజెన్సీల ద్వారా జరుపుతూ రోజుకు 300ఎంఎల్‌డి తాగునీటి ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇకపై నగరంలో గల ఏ ప్రాంతం లోనైన తాగునీటి పరీక్షలను నిర్వహించేందుకు మొబైల్ టెస్ట్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు చేయడమైనదని అన్నారు. తద్వారా నీటి కలుషితలను వెంటనే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. కాలువల వద్ద కలిసే 398నీటి పైప్ లైన్లను గుర్తించి అందులో 375పైపులైన్లను వేరే చోటకి మార్పు చేయడం జరిగిందని మిగిలిన 23మార్పు చేయడం జరిగిందని మిగిలిన 23మార్పు చేయాల్సి ఉందని అన్నారు. అలాగే పైప్ లైన్ లీకులను సుమారు గా రోజుకు 25నుంచి 30వరకు గుర్తించగా వాటిని వెంటనే అరికట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అలాగే భూగర్భ మురుగునీటి కాలువల మాన్ హోల్ పొంగిపొరలి కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. నగర ప్రజలు డయేరియా వ్యాధి బారిన పడకుండా నీటి కలుషితాలను అరికడుతూ జీవీఎంసీ నిత్యం శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం జరుగుచున్నదని ఒక నిరంతరం ప్రక్రియగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ప్రజలకు అందించవలసిన నీటి సరఫరాలో ప్రత్యేక జాగ్రత్తలు చేపడుతుందని, అలాగే వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు కలిగిన నివాసితులు ఇంటిలో అంతర్గత పైప్ లైన్ కనెక్షన్లలో గల నీటిని కలుషితం కాకుండా , అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యపరమైన రక్షణ చర్యలు జాగ్రత్తలు చేపడుతూ జీవీఎంసీకి సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ మురళీకృష్ణ బిఎస కెమికల్స్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 134 పరుగుల అధిక్యంలో హిమాచల్ ప్రదేశ్

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్ రంజీ ట్రోఫీ మ్యాచ్ విశాఖ పీఎం పాఎలంలోని ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో రోజు హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ బరి లోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ మూడో రోజు మ్యాచ్ సమయం ముగిసేసరికి 150ఓవర్లలో 9వికెట్లు నష్టానికి 478పరుగులు చేసి 134పరుగులు అధిక్యంలో ఉంది. బ్యాటింగ్ బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ క్రీడాకారులు ఆకాష్ పి వశిష్ట్ 85 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. జట్టు కెప్టెన్ రిషి ఆర్ దావన్ గ్రౌండ్లో బ్యాట్ తో చెలరేగిపోయాడు 318 బంతుల్లో 19ఫోర్లు రెండు సిక్స్‌లతో 195పరుగులు చేసి డబల్ సెంచరీకి చేరువలో నిలిచారు. ముకుల్ నేగి 42పరుగులు చేసి అర్ధ సెంచరీకి చేరువలో అవుట్ అయ్యాడు. బౌలింగ్ లో సత్తా చాటినా ఆంధ్ర బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ కె వి శశికాంత్ తన అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసి నాలుగు వికెట్లను కైవసం చేసుకున్నాడు. పి సత్యనారాయణరాజు కూడా అద్భుతంగా రానించి మూడు వికెట్లను కైవసం చేసుకున్నాడు టి విజయ్ జి మనీష్‌లు తలొక వికెట్ ను సొంతం చేసుకున్నారు.

# జిల్లాపై ప్రత్యేక దృష్టి సారిస్తాం..

7వ పేజీ తరువాయి..

నిలిచిపోయిన సమస్యను పరిష్కరించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లా డుతూ మాకవరంపాలెం వద్ద రాచపల్లి వద్ద ఆన్ రాక్ అల్యూమినియం ఫ్యాక్టరీ ఒప్పందాలు అమలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. భూమి పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ పరిశ్రమలలో కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాకు సీఎస్ఆర్ నిధులు ఎక్కువ మొత్తం కేటాయించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ ప్రాంతంలో సమస్యలు సమావేశం దృష్టికి తీసుకవ చ్చారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జాయింట్ కలెక్టర్ జాహ్నవి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీడియా ముందుకు జగన్ రావటం విడ్డూరం..


7వ పేజీ తరువాయి..

ముడుపులు వసూలు చేశారు. మైన్స్ రెండు కోట్లు వసూలు చేశారు. రాజ్‌రెడ్డి ద్వారా మిధు న్‌రెడ్డి లీలలు బయటకు వస్తాయి. ఈ కుంభకోణాలు మీద విచారణ చేయాలని సీఎం ను కోరానన్నారు. ఎంవీవీ అవినీతి పరుడు, దుర్మార్గుడు అని, అక్రమంగా నిర్మాణాలు చేయటం ఎంవివికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. విజయ సాయిరెడ్డి మాట వింటారు అనే ఒక్క సాకుతో విసి ప్రసాద్‌రెడ్డి ఏయూని భ్రష్టు పట్టించారు అని తెలిపారు. జగన్‌కు షర్మిల, తల్లి అన్న లెక్క లేదు. విజయసాయిరెడ్డి నీవాడుకుని వదిలేస్తారు అని తెలుసు మాజీ ఎంపీ ఎంవీవి, కాటరాజు ఇద్దరూ వెధవలు అని విమర్శించారు. జీవీఎంసీ జోన్ 3ని జోన్ 2లోకి మారుస్తామనీ తెలిపారు. వన్‌టౌన్ విక్టోరియా ఆసుపత్రినీ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు.

# కీచక రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఘాతుకం

## బాలికల ప్రైవేట్ పార్ట్‌లను టచ్ చేస్తూ పైశాచిక ఆనందం.. -నిందితుడి ఇంటిని చుట్టుముట్టిన బాధితులు స్థానికులు -పోలీస్ కమిషనర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు -పోలీసుల అదుపులో కీచకుడు

(విశాఖ క్రైం- ప్రభాతవార్త)



పెద్ద మనిషిగా మంచి బుద్ధులు నేర్పాల్సిన ఓ ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి బాలికల పట్ల కీచకుడుగా తయారయ్యాడు. తండ్రి వయసులో చిన్నారులను ఆదరించాల్సిన సదరు ఆర్మీ ఉద్యోగి కామాంధుడుగా మారి పోయాడు. పీఎం పాలెం పరిధిలోని మధురవాడలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి అబ్రహం నివాసముంటున్నాడు. ఇతడు పలువురు బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రైవేట్ పార్ట్‌లను టచ్ చేస్తూ లైంగికంగా ఆనందం పొందడం చేస్తూ ఉన్నాడు. ఇందులో భాగంగా అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికను తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ప్రైవేట్ పార్ట్ లను టచ్ చేస్తూ పైశాచిక ఆనందం పొందాడు. అయితే ఆ ఆర్మీ ఉద్యోగి లైంగిక వేధింపులు భరించలేక బాలిక అతడి నుండి తప్పించుకొని ఏడ్చుకుంటూ తల్లిదండ్రుల వద్దకు వెళ్ళింది. తల్లిదండ్రులకు ఆర్మీ ఉద్యోగి చేసిన ఘనకార్యం ఆ చిన్నారి చెప్పడంతో తల్లిదండ్రులు ఆగ్రహంతో కామాంధుడు అబ్రహం ఇంటికి వెళ్లి అతనిని నిలదీశారు. దీంతో విషయం వెలుగులోకి రావడంతో స్థానికులు పెద్ద ఎత్తున అతని ఇంటి నుంచి చుట్టుముట్టారు. ఈ తరుణంలో పోలీస్ కమిషనర్ టోల్ ఫ్రీ నెంబర్ ఫిర్యాదు చేయడంతో వెంటనే సంఘటనా స్థలం వద్దకు స్థానిక పోలీసులు చేరుకున్నారు. వెంటనే పోలీసులు ఇంట్లో దాక్కొని ఉన్న కీచక రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి అబ్రహమును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని కామంధుడు అబ్రహాన్ని శిక్షించాలని ఆందోళన చేశారు. అబ్రహం స్థానికంగా ఉన్న బాలికలను ఇదేవిధంగా వేధించేవాడని వారంతా పోలీసులకు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు మేరకు పోలీసులు అబ్రహాన్ని విచారిస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంద్రజాలికుడు బిఎస్ రెడ్డికి డాక్టర్ ఆఫ్ మ్యాజిక్ యోగ్యతాపత్రం

జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భారతీయ ఇంద్రజాలికుడు బిఎస్ రెడ్డికి ప్రశంసల ఖాతాలోకి మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఐదురోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన థాయిలాండ్ ఇంటర్నేషనల్ మ్యాజిక్ ఎక్స్‌ట్రావగంజా–2024 పేరిట బ్యాంకాక్‌లో నిర్వహించిన ప్రపంచస్థాయి మ్యాజిక్ కన్వెన్షన్‌లో భారతదేశం తరుపున ఐదురోజులు జ్యూరీ (జడ్జి)గా వ్యవహారించిన తొలి భారతీయ మహేంద్రజాల దిగ్గజం మన బిఎస్ రెడ్డి. ఈ థాయిలాండ్ మహేంద్రజాల మహోత్సవం–2024లో జపాన్, అమెరికా, చైనా, ఆస్ట్రేలియా, ఇరాన్, కువైట్‌కొరియా థాయిలాండ్, ఫిలిప్పైన్స్, హ్యాంగ్‌కాంగ్, వియత్నాం, సింగపూర్, తైవాన్, మొరాకో తదితర దేశాలకు చెందిన 150 మంది మెజీషియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అమెరికాకు చెందిన ఇంటర్నేషనల్ మెజీషియన్స్ సొసైటీ–మ్యాజిక్ అకాడమి నిర్ధేశించిన కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన బిఎస్ రెడ్డికి డాక్టర్ ఆఫ్ మ్యాజిక్ డిప్లొమా యోగ్యతాపత్రాన్ని ,బంగారుపతకాన్ని సొసైటీ చైర్మన్ టోనీ హాస్సినీ (యుఎస్ఎ) చేతుల మీదుగా సభికులహర్షధ్వానాల మధ్య అందచేసారు. 150 మంది లబ్ధప్రతిష్టులైన ఇంద్రజాల, మహేంద్రజాల నిపుణులు సమక్షంలో ఒక భారతీయుడిగా తాను డాక్టర్ ఆఫ్ మ్యాజిక్ పట్టా, బంగారుపతకం అందుకోవడం మహాదానందంగా ఉందని బిఎస్‌రెడ్డి తెలిపారు.

# అలరించిన స్వర సుధా స్రవంతి సంగీత విభావరి




జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

స్వరసుధా స్రవంతి సాంసంృతిక సంగీత సంస్థ విశాఖపట్నం ఆద ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సోమవారం 'వేదం అనువనువున నాదం' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీతప్రియులను అలరించింది. ఈ సందర్భంగా పలువురు గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించి అందరి మన్ననలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గాయకుడు ప్రభాకర్ ఆలపించిన 'నా మొర వినరా...భక్తి పాటను సిహెచ్‌వి సత్యనారాయణ, భయ్యాశ్రీనివాస్, ఎమ్మెస్ మాధవ్, రంజిత, నాగలక్ష్మి, తదితరులు ఆలపించిన భక్తి గీతం అందరిని భక్తిపారవశ్యంలో ముంచెత్తి ప్రేక్షకుల కరతాలధ్వనులతో హాలు మారుమ్రోగింది. సోమేష్ బృందం వాద్య సహకారం అందించారు.

# సైన్స్ఎగ్జిబిషన్‌లు విజ్ఞానతంతోపాటు సృజనాత్మకతను కలిగిస్తాయి : ఎంపి శ్రీభరత్




మధురవాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి.ఒ.ఇ)లో జోనల్ లెవెల్ 'ఫ్యూచరన్–24' జోన్–1 సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమాన్ని ఈనెల 28,29 తేదీల్లో రెండు రోజులపాటు జరుగుతుంది. ఉమ్మడి ఉత్తరాం ధ్ర మూడు జిల్లాల నుండి దాదాపు 33 పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్దులు, 88 రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదానంగా నాలుగు అంశాలలో ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసారు. సైన్స్, సోషల్ సైన్స్, మ్యాథ్స్, ఐసిటి అనే అంశాల నుండి జూనియర్స్ సీనియర్స్ విభాగాలుగా ప్రదర్శించారు. వీటితోపాటు చిత్రలేఖనం, హస్తకళలు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ అంశాలలో కూడా ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐ సొసైటీ కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆద్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర ఎం.ఎన్ హరీందర్‌ప్రసాద్ పర్యవేక్షణలో ఈకార్యక్రమం సోమవారం ప్రారంభమయ్యింది. కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలంకరణ చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ 'ఫ్యూచరన్–24' వంటి కార్యక్రమాలు విద్యార్థిలోకానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. న ఇతర విద్యార్దులకు కూడా ఇటువంటి ఎగ్జిబిషన్స్ విజ్ఞానంతోపాటు సృజనాత్మక ఆలోచనలు కలిగిస్తాయన్నారు. ఈ గురుకులాల్లో చదివే విద్యార్దులు ఆర్తికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారు కనుక బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం గ్జిబిషన్‌కు సంబంధించి ఏఏ అంశాలలో ఎంతమంది విద్యార్దులు పాల్గొంటున్నారో అడిగి తెల్సుకుని వారిని అభినందించారు. ప్రారంభోపనా ్యసంలో ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ చిరంజీవిరావు ఫ్యూచరన్–24లో ఉన్న నాలుగు ముఖ్య అంశాలను కూలంకషంగా వివరించారు. సైన్స్ మానవజీవితానికి ఎంత ముఖ్యమో హ్యూమానిటీస్ కూడా అంతే ముఖ్యమనీ, మానవతా విలువలు వాటి ద్వారానే నేర్చుకుంటారనీ, అప్పడే సమాజం అభివృద్ధిపథంలోనడుస్తుందన్నారు. ఈకార్యక్రమానికి ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఐ సొసైటీ జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ విచ్చేసి ప్రాజెక్టులన్నింటిని పరిశీలించారు. అధేవిధంగా శ్రీకాకుళం జిల్లా డిసిఒ ఎన్.బాలాజీనాయక్, విశాఖపట్నం జిల్లా డిసిఒ ఎస్ రూపవతి, విజయనగరం జిల్లా డిసిఒ ఫ్లోరెన్స్ విద్యార్థులనుద్దేశించి ప్రపంగించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ప్రధానాచార్యులు ,న్యాయనిర్ణేతలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి ప్రోత్సహించి ప్రదర్శనను తిలకించారు. భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి విశాఖ జిల్లా డిసిఒ రూపవతి మాట్లాడుతూ 'ఫ్యూచరన్–24' కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముఖ్య ఉద్దేశ్యాలను విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, నైపుణ్యాలను వెలికితీసి ప్రోత్సహించడానికి తోడ్పడతాయన్నారు. గతంలో ఇదే పాఠశాల (సిఒఇ)లో చదివిన విద్యార్థినులు అమెరికా, రష్యా వంటి దేశాలలో జరిగిన సైన్స్ శిక్షణా కార్యక్రమాలకు ఎంపికయా ్యరని తెలియచేసారు.

# పులి సంచారం...!

## భయాందోళనలు చెందవద్దు..జాగ్రత్తగా ఉండాలి

కూనవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా కూనవరం మండలం లింగాపురం గ్రామ సమీపంలో పెద్దపులి రోడ్డు ప్రక్కన అరుస్తూ ఉండగా చింతూరు నుండి కారులో వస్తున్న విఆర్‌పురం గ్రామస్థులకు కనిపించింది. ఇది వారిపై ఎటువంటి దాడి చేయలేదు. ఈ విషయాన్ని దారిలో కనిపించిన వారికి వారు తెలపడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న అటవీశాఖ మరియు పోలీసుశాఖ అధికారులు అప్రమత్తం కావడంతో పాటు పహారా కాయడం జరిగింది. చింతూరు నుండడి కూనవరం వైపు వాహనాలను వెళ్ళనీయకుండా దారి మళ్ళించడం జరిగింది. ఈ విషయంపై చింతూరు సిఐ దుర్గాప్రసాద్ చింతూరు పరిసర ప్రాంతాల ప్రజలకు రాత్రుల్లు బయట తిరగవద్దని, అలాగే పశువులు మేపడానికి, అడవిలో వేటాడేందుకు గాని అడవిలోకి వెళ్లవద్దని హెచ్చరించడం జరిగింది. అటవీశాఖ వారు పులిజాడ గురించి దర్యాప్తు చేసు ్తన్నారని, ప్రజలు భయ భ్రాంతులకు గురికావద్దని, జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నారు.



# పెండింగ్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలన్నారు. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి పరిష్కారం చూపాలని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను వివరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి సుబ్బలక్ష్మీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



అనకాపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త

ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికుల ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు గంటా శ్రీరాం డిమాండ్ చేశారు. అనకాపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జీవీఎంసీ మున్సిపల్ కార్మికుల ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈసందర్భంగా గంటా శ్రీరామ్ మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కారం చేయాలని కోరారు. గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ ఏడో జోన్ ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న పర్మినెంట్ పారిశుధ్య కార్మికులుకి రావాల్సిన సౌకర్యాలు సమయానికి అందడం లేదని. సరెండర్ లీవ్లు, ప్రమోషన్ స్కేల్ ఇంక్రిమెంట్లు, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వలేదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్మికుల యూనిఫాం, చెప్పులు, నూనె, సబ్బులు తువాళ్ళు రాలేదని. నాణ్యత కలిగిన పనిముట్లు లేక పనిచేయడానికి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల సర్వీస్ రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేయడం లేదని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడం వలన కార్మికులపై పనిభారం విపరీతంగా పెరుగుతున్నదని అన్నారు. జీవీఎంసీ పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు, ప్రమోషన్ స్కేల్,ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలి. డి.సి. ఏరియాల్స్ ,ఎర్న్ లీవులు ఇవ్వాలి. క్లాప్ డ్రైవర్లకు ఇంజనీర్ కార్మికులకు జివో 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, ఖాళీలు భర్తీ చేయాలని. అన్ని రకాల మృతి చెందిన, రిటైర్ అయిన కార్మిక కుటుంచాలకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంసి కాంటాక్ట్ వర్కర్ యూనియన్ కార్యదర్శి ఎర్రంశెట్టి శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు నిమ్మకాయల అజయ్, పర్మినెంట్ కార్మిక యూనియన్ కార్యదర్శి ఎర్రం శెట్టి ఓం శివ, గూడుప పోల రావు, గోవిందు, నాగరాజు, ఎస్ నూకరాజు, శేఖర్, బొమ్మల రాము సత్యనారాయణ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కలిసిన పోల్నాటి

అనకాపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త



జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ను అనకాపల్లి జనసేన నాయకులు పోల్నాటి అప్పారావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఇన్చార్జి మంత్రి హోదాలో మొదటిసారిగా వచ్చిన కొల్లు రవీంద్ర ను ఆయన శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసారు.

# గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్...

## ఐటీడీఏ పిఓ సింహాచలం

రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అక్రమంగా బియ్యం నిల్వ చేయడంతో బాటు విద్యార్థినులుతో బియ్యం బస్తాలు మోయించినందుకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24వ తారీకున కళాశాలలో అక్రమంగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతిని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నివేదిక ఆధారంగా, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈబియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు సహకరించిన సిబ్బందిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను 10 రోజుల లోపు సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజును విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. విచారణలో రుజువైతే బియ్యం అక్రమనిల్వకు సహకరించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన తెలిపారు. 25 తేదీన “”గురుకుల కళాశాలలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం” అంటూ వార్తలో ప్రచురితమైన విషయం తెలిసిందే. తాత్కాలికంగా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యంకు కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ పి.ఓ ఆదేశాలు జారీచేసినట్లు గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు



నక్కపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం శివారు అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించిన దేవతామూర్తుల ఆలయాల్లో సోమవారం గ్రామస్తులు గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన వారిలో అమలాపురం టీడీపీ నాయకులు సర్పంచ్ శంకరావు, ఏరిపిల్లి అప్పలరాజు, ఏరిపిల్లి సత్తిబాబు, వంకా గోపి, పారా జోగులు, రాకతి రాజు, వంకా సూరిబాబు తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ గ్రౌండ్‌లో క్రీడా సదుపాయాలు కల్పనకు

# ఎంపీ డాక్టర్ తనూజ రాణి హామీ

## ఎంపీని కలిసిన ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



అరకులోయ, అక్టోబర్, 28 ప్రభాతవార్త

అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో ఇండోర్ స్టేడియం, స్టేజి , టాయిలెట్లు ప్రధాన ముఖ ద్వారం, ఫ్లడ్ లైట్లు తదితర సదుపాయాలు కల్పినకు అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్స్ అసోసియేషన్ నాయకులు బురిడీ ఆనంద్ రావు, మధు ఎస్ఐ, పౌలు మాస్టారు, అప్పల రాం, రంగరాజు, కొర్రా రామారావు, దేవ భక్తుల వెంకటరావు , రాధా పాడి , భాస్కర రావు తదితరులు పాడేరులో ఎంపీ నివాస గృహం వద్ద ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి వినయ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్స్ అసోసియేషన్ నాయకులు అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో నెలకొన్న సమస్యలను వివరించి, క్రీడా మైదానం అభివృద్ధి , క్రీడా సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి సానుకూలంగా స్పందించి 20 లక్షల రూపాయలు ఎంపీ నిధులతో అరకు వాలీబాల్ క్రీడా మైదానంలో ఇండోర్ స్టేడియం , స్టేజి నిర్మాణం, టాయిలెట్లు, గేట్లు, ఫ్లడ్ లైట్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు విలేకరులకు తెలియజేశారు. కాగా క్రీడా సదుపాయాలు కల్పన విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన ఎంపీ డాక్టర్ తనూజరాణి కి ఈ సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్స్ అసోసియేషన్ నాయకులు తమ కృతజ్ఞతలు ను తెలియజేశారు.

# సులువు పద్ధతి బోధనతో విజ్ఞానం

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 28, ప్రభాతవార్త



సులువు పద్ధతి బోధనతో చిన్నారుల్లో విజ్ఞానం పెంపుకు దోహదపడుతుందని సమగ్ర శిక్ష పాడేరు మానిటరింగ్ అధికారి (ఏ ఎం ఓ) భాస్కరరావు అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులకు మూడు రోజుల బేస్ లైన్ శిక్షణ లో భాగంగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన సందర్శించారు. చిన్నారుల విజ్ఞానం పెంపకం క్షేత్రస్థాయిలో సులువు పద్ధతి విద్యాభివృద్ధికి బేస్ లైన్ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని, దీన్ని పాఠశాలలో అమలుపరిచి వికాసాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బాలికల పాఠశాలలో అదనపు గదులు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయిని సునీత, సీఆర్పీలు నాగేంద్ర, సింహబలుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ కార్యాలయానికి కుర్చీలు బహూకరణ



రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయానికి 20 మంది ఉపాధ్యాయులు ( 2002 సం. బ్యాచ్) ఉపాధ్యాయులు ఐక్యంగా 20 కుర్చీలను మండల విద్యాశాఖాధికారులకు సోమవారం కార్యాలయంలో అందించారు. ఆఫీస్ లో కుర్చీలు సమస్య రాకుండా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులను యం.ఇ.ఓలు అభినందించారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, సి.ఆర్పీ విష్ణువర్ధన్, శ్రీనివాస్, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 28, ప్రభాతవార్త

:తెదేపా సభ్యత్వ నమోదు తో కార్యకర్తలకు భరోసా నిస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అన్నారు. మండలంలోని సాగర పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచి తౌడమ్మ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. సభ్యత్వాన్ని పొంది భరోసాను ఇచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెదేప సభ్యత్వ నమోదు తో బీమాను పొందాలని ఆయన కోరారు. అరకు నియోజకవర్గ సభ్యత్వ సమన్వయకర్త రాజ్ కుమార్, బూత్, యూనిట్ ఇన్చార్జులు బాబురావు, కమలాకర్, కామరాజు, దొన్ను, మొద్దు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తెదేపా నాయకుడి మృతి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని గుంట గన్నెల పంచాయతీ తెదేపా నాయకుడుపిత్తగుడ గ్రామానికి చెందిన తాంగుల సీతారాం అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆ పంచాయతీ సర్పంచి మోతిలాస్, తెదేప మండల ప్రధాన కార్యదర్శి చిన్న గెన్ను బాధ్య కుటుంబానికి పరామర్శించారు. ఆ గ్రామంలో సందర్శించిన వారు ఆయన భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి బాధ కుటుంబానికి ఆదుకోవాలని విన్నవిస్తామని వారన్నారు.

# ప్రశాంతంగా రెవెన్యూ గ్రామసభ- పలు వినతుల స్వీకరణ..

నక్కపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త





మండలంలోని ఎన్ నర్సాపురం గ్రామంలో సర్పంచ్ పళ్ళ నాగరత్నం ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ గ్రామసభను ప్రశాంతంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సర్వే వివరాలను సర్వేర్ సత్తిబాబు, ఉప తాసిల్దార్ అన్నాజీ రావు ఆధ్వర్యంలో వివరించారు. అనంతరం పలు సర్వే అభ్యంతరాలు తదితర రెవిన్యూ పరమైన వివరాలు పై సర్పంచ్ భర్త పల్ల చిన్నబ్బాయి ఆధ్వర్యంలో పలు వినతి పత్రాలను అందజేశారు. గ్రామ రెవెన్యూ కార్యదర్శి తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 ఫిర్యాదులు

అనకాపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 35 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్,ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



నక్కపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నక్కపల్లి మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పైన అవగాహన ర్యాలీని వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు. వెలుగు కార్యాలయం నుండి సంత బయలు మెయిన్ రోడ్డు వరకు రహదారి భద్రత పై అవగాహన ర్యాలీ కొనసాగింది. కార్యక్రమం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మనోహారం నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని,ద్విచక్ర వాహనలు పై ఇద్దరికి మించి ప్రయాణం ప్రమాదకరమని నిదానమే- ప్రధానం. అతివేగం -. ప్రమాదకరం మద్యం సేవించి వాహనాలు నడప రాదని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే శిక్ష తప్పదని. భద్రత ఆలోచనతో ఉన్న- ప్రమాదము సున్న. భద్రత పాటిస్తే సుమాంజలి- భద్రత లోపిస్తే భస్మాంజలి. భద్రతను తెలుసుకో- బంధాన్ని పెంచుకో అంటూ గీతాలాపన చేశారు. తల మీదే- రక్షణ మీదే. నీ మీద నీ జీవితం కాదు మీ కుటుంబ సభ్యుల జీవితాలు కూడా ఆధారపడి ఉన్నాయని, ఈ సందర్భంగా మానవహారంలో శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తెలియజేశారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల అతి ప్రమాదం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , సీసీలు, రాజు ,సన్యాసిరావ్ ,అప్పారావ్ ,నాగ ప్రసాద్ , వి.ఓ.ఏ లు, డ్వాక్రా మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 120 కుటుంబాలకు పొగరాని పొయ్యిలు పంపిణీ

రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త



దూసరపాము గ్రామంలో సోమవారం క్రాప్ జోన్ ఆగ్రో ఫారెస్టీ ప్రవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పొగరాని పొయ్యిలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 120 ఎస్టీ, బి.సి కుటుంబాలకు దూసరపాము సర్పంచ్ చీడి శివ పొయ్యిలను పంపిణీ చేశారు. పొగరాని పొయ్యిలు వలన తక్కువ కట్టెలతో ఆహారం తయారీని చేసుకోవచ్చునని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, వార్డ్ మెంబర్ మార్తి త్రిమూర్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ కనిగిరి వీరబాబు, నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేశాకే

# మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 28, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో,అరకు బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు జిఓ నెంబర్ 3.ని పునరుద్ధరణ చేసి, చట్ట బద్ధత కల్పించాకే మెగా డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, గిరిజన సంఘం జిల్లా కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పాయం.లక్ష్మణరావులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజన ప్రాంతంలో చదువుకున్న యువతి,యువకులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆదివాసీ నిరుద్యోగ జె.ఎ.సి ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులు, యువతి, యువకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వై.సరస్వతి అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంతోష్ కుమార్, లక్ష్మణ్ రావులు మాట్లాడారు. మెగా డి.ఎస్.సి లో ఏజెన్సీ పోస్టుల పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు.గిరిజన ప్రాంతంలో చదువుకున్న ఆదివాసీ గిరిజన విద్యార్దులకు జిఓ నెంబర్ 3.ఒక వరమన్నారు. అట్టి జిఓ ను 2020,ఫిబ్రవరి 20.న సుప్రీంకోర్టు రద్దుచేసి, గిరిజనులకు తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రభుత్వాలకు ఆదివాసి నిరుద్యోగుల పట్ల ప్రేమ ఉంటే జిఓ నెంబర్ 3.ని వెంటనే పునరుద్ధరణ చేసి, ఏజెన్సిలో 100 కు, 100% ఉద్యోగాలు ఆదివాసీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలన్నారూ. 3.జిఓ లేకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే, ఆదివాసీ గిరిజనులకు 6% రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే ఏజెన్సిలో ఇ.డబ్ల్యూ.ఎస్ కి 10.శాతం రిజర్వేషన్ కల్పించి గిరిజనులకు 6% కల్పించడం ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు. ఆదివాసీ నిరుద్యోగి సోడే.చందు మాట్లాడారు. పై డిమాండ్ల సాధన కై చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో విద్యార్దులు, ఉపాధ్యాయులు, ఆదివాసీ నిరుద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా ఆదివాసీ గిరిజన నాయకులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నిరుద్యోగులు పులి.అశోక్, ముత్యాల.రెడ్డి, గౌతమ్, విశ్వంత్ ,దుర్గాప్రసాద్, చంటి, కవిత, లక్ష్మి, చిట్టి, వెంకట్ , జై రాజు ,కరుణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన ‘కొప్పిశెట్టి’

నక్కపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీందర్ ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లిలో జరిగిన కూటమి సమావేశంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కలసి నక్కపల్లి కి సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. ఆయనతోపాటు మాజీ జడ్పీటిసి కురం దాసు నూకరాజు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,గుణగాల రామకృష్ణ, గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## పెన్షన్లు సకాలంలో అందజేయాలి - నిర్లక్ష్యం వద్దు

### ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త

నవంబర్ నెల కు సంబంధించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా తో పాటు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సంభవించకుండా శానిటేషన్ పనులు పూర్తిచేసి ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని, నీటి నిర్వహణ ప్రదేశాల్లో క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పంచాయతీలకు సంబంధించిన పలు విషయాలను ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పూర్తిస్థాయిలో వివరాలను పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. అనంతరం ఉప తాసిల్దార్ అన్నా జీ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఎడ్లబళ్లు ట్రాక్టర్లు గృహ నిర్మాణాలు విషయమై అందుబాటులో ఉన్న రాంపల్లి నుంచి తీసుకుని విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలియజేశారు. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల లోపల ఎటువంటి మిషన్ ఉపయోగించకుండా ట్రాక్టర్లకు ఇసుకను లోడ్ చేసుకోలే తప్ప మిషన్లతో చేయడం వీలులేదని ప్రధానంగా గృహ నిర్మాణాలకు మాత్రమే ఉపయోగించాలని వివరించారు. రాంపులకు 50 మీటర్ల దూరంలోనే తవ్వకాలు చేపట్టాలి తప్ప నిబంధనలు దాటి చేపట్టడానికి వీలు లేదని వివరించారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తుంటారని అన్నాజీ రావు అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు నర్సింగరావు, పివిపి రాజశేఖర్ ఉన్నారు.

## అరకులో హాట్ ఎయిర్ బెలూన్ అద్భుతం

### ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, అక్టోబర్, 28 ప్రభాతవార్త



అరకులోయ లో పర్యాటకులను మరింత ఆకర్షించేందుకుగాను పాడేరు ఐటిడిఏ ఇటీవల ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యానవన కేంద్రం లో అందుబాటులోకి తీసుకువచ్చిన హాట్ ఎయిర్ బెలూన్ అద్భుతంగా ఉందని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం. సోమవారం అ పద్మావతి గార్డెన్ ను సందర్శించిన ఎమ్మెల్యే హార్ట్ ఎయిర్ బెలూన్ ప్రాంతానికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాట్ ఎయిర్ బెలూన్ లో అరకు టౌన్షిప్ అందాలను వీక్షించారు. అనంతరం మీడియా తో ఎమ్మెల్యే మాట్లాడుతూ హాట్ ఏయిర్ బెలూన్ అద్భుతంగా ఉందన్నారు. పర్యాటకులకు కచ్చితంగా కనువిందు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అరకులోయ ను పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, మరియు నాయకులు, శుక్ర, అధికారులుబితదితరులు పాల్గొన్నారు.

## సులభతరమైన బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ





రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కు సులభతర బోధనపై మూడు కాంప్లెక్స్ కు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. మూడోతరగతి నుండి పదోతరగతి వరకూ లెక్కలు, గణితం బోధనపై కె.ఆర్. పి.లు మఠం చంద్ర శేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపిలు శిక్షణలో ఉపాధ్యాయులకు వివరించారు. బోధనపై సంబంధిత అనుబంధ కృత్యాన్ని చేసి చూపారు. ఈసందర్భంగా యం.ఇ.ఓ కె.వి.వి సత్యనారాయణదొర మాట్లాడుతూ మండలంలో ఆరు కాంప్లెక్స్ లను రెండు విభాగాలుగా విభజించి మూడు కాంప్లెక్స్ లకు మూడు రోజులు శిక్షణ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓ లు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, కె.ఆర్.పిలు మఠం చంద్రశేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపి, సి.ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు వర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణ రెడ్డి, 55 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కసింకోటలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

### శిబిరంలో సుమారు వందమందికి పైగా రక్తదానం..



కశింకోట అక్టోబర్, 28, ప్రభాతవార్త

రక్తదానం మరొకరికి ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలని ఎస్వీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మేజర్ పంచాయతీ కశింకోట సామాజిక భవనం లో మెగా వైద్య శిబిరాన్ని. సిఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా సూపరిటెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదాన శిబిరాలను మా డిపార్ట్మెంట్ తరపున ప్రోత్సహిస్తామని అన్నారు. శిబిరం లో ఎక్కువమంది రక్తదానం చేసే విధంగా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. శిబిరాన్ని డిఎస్పీ బి. అప్పారావు , ఎస్సై లక్ష్మణరావు నిర్వహణకు సహకరించారు. ఈ శిబిరంలో ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ , సంజీవని బ్లడ్ బ్యాంక్, విశాఖ వెంకటరమణ హాస్పిటల్, ఎన్టీఆర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది వారి సేవలు అందజేశారు. సిఐ స్వామి నాయుడు పోలీస్ సిబ్బంది యువకులు కలిపి సుమారు 100 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





చింతూరు, అక్టోబర్, 28, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని, చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీస్ అమర్ వీరుల దినోత్సవం లో భాగంగా చింతూరులోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల, మోతుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కోకో వకృతం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు చింతూరు ఎస్పీ ఫంగస్ కుమార్ మీనా చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ కమాండెంట్ %జూ%. దివాకర్, వారి సిబ్బంది, డిగ్రీ కళాశాల విద్యార్థులు, రక్త దానాన్ని చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అత్యవసర అవసరాల కోసం, సేకరించిన రక్తాన్ని నిల్వ చేయనున్నారు. 23 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు చింతూరు ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ దుర్గాప్రసాద్ ఎస్సై రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న మాణిక్యం, తాసిల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి కెర్రమ్స్ పోటీలకు డిపిఎన్ విద్యార్థి

కశింకోట అక్టోబర్, 28, ప్రభాతవార్త



విశాఖపట్నం శారదా నిలయం హై స్కూల్ సీతమ్మధార లో జరిగిన 68వ ఉమ్మడి జిల్లాల కెర్రమ్స్ పోటీలలో కశింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చె%శీ%దిన ప్రేమబత్తుల.యస్వంత్ అండర్ 17 బాలుర విభాగములో రాష్ట్ర స్థాయి కెర్రమ్స్ పోటీలకు ఎంపిక ఐయినట్టు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి సోమవారం తెలిపారు. ఎంపిక అయిన ఈ విద్యార్థి త్వరలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాలుగుంటాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి. ప్రభాకర్ తెలిపారు. ఈ విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు ఎమ్. ఆర్. వి. అప్పారావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ నక్కా నాగమణి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

### విచారణ చేపట్టి - కాలనీవాసులకు

## రోడ్డు నిర్మాణానికి సహకరించాలి



మాకవరపాలెం అక్టోబర్, 28, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం జీ.కోడూరు నూకాంబిక కాలనీ వాసులకు చేస్తున్న రోడ్డుకు న్యాయపరమైన చిక్కులు తొలగించి రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కోడూరు టిడిపి నాయకులు మళ్ళా జగన్నాథరావు (జయబాబు) జనసేన నాయకులు సేనాపతి శేషు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎంపీడీవోని కలిసి రోడ్డు సమస్య వివరించారు. కోడూరు పంచాయతీ నూకాంబిక కాలనీలో 20 సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక నాయకులు జయబాబు చొరవతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్మాణానికి రూ, 5లక్షల మంజూరు చేసినట్లు పలనివాస తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చవ్వాకుల కళ్యాణం ఇంటి వరకు సిమెంట్ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డుని ఆనుకొని ఉన్న గనిశెట్టి గంగ బాబు అనే వ్యక్తి రోడ్డు నిర్మించే స్థలము తనదే అంటూ స్థానానికి తప్పుడు సమాచారం ఇచ్చారని కాలనీవాసులు ఫిర్యాదుల పేర్కొన్నారు. గంగబాబు అందించిన తప్పుడు సమాచారంతో కోర్టు స్టే విధించిందని కాలనీవాసులు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి చేపట్టిన స్థలముపై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక కోర్టుకు సమర్పించి రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.కాస్త వర్షం పడితే చాలు నానా అవసర పడుతున్నామని, గతంలో మండల స్థాయి అధికారులు పర్యటించి పరిస్థితి గమనించిన విషయం కాలనీవాసులు గుర్తు చేశారు. దీనిపై ఎంపీడీవో సీతామాలక్ష్మి స్పందిస్తూ కాలనీవాసులకు రోడ్డు నిర్మాణం బస్సులో ఉన్న విషయం అధికారులకు తెలిసిన అన్నారు. తాను ఇతర అధికారులతో పర్యటించి అక్కడ పరిస్థితి గమనించినట్లు తెలిపారు. ఏది ఏమైనా న్యాయస్థానం పరిధిలో ఉండగా అధికారులుగా నిర్ణయం తీసుకోలేమన్నారు. కార్యక్రమంలో కోడూరు నూకాంబికా కాలనీవాసులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులోనే భూ సమస్యల పరిష్కారం

మాకవరపాలెం అక్టోబర్, 28, ప్రభాతవార్త



రైతులకు చెందిన భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని రీ-సర్వే డి.టి కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని పోతిన పత్తి అగ్రహారం (పి.పి అగ్రహారం)లో రెవెన్యూ సదస్సు జరిగింది. సందర్భంగా డి,టీ కృష్ణమూర్తి మాట్లాడుతూ రీ-సర్వే నిర్వహించిన రెవిన్యూ గ్రామాల్లో సధస్సులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రైతులకు చెందిన భూమికి సంబంధించి సమస్యలను సదస్సులో తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోస్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతు రాజబాబు మాట్లాడుతూ రీ-సర్వే జరిగిన భూముల్లో రైతులు సాగు చేస్తున్న భూమికి రికార్డులో నమోదైన సంఖ్యకు తేడాలు ఉన్నాయి అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి రైతులు సాగు చేస్తున్న భూములను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతు శీను సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చిత్తులాట ఆడుతున్న ఐదుగురుపై కేసు నమోదు

గొలుగొండ అక్టోబర్, 28 ప్రభాతవార్త



మండలంలో కసిమి పంచాయతీ శివార్లో చిత్తులాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు గొలుగొండ ఎస్సై రామారావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయగా ఐదుగురు వ్యక్తులు తిత్తులాట ఆ డుతున్నారని వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించామన్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి 11 వేల 250 రూపాయలు నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. బెల్ట్ షాపులు నిర్వహణకు అనుమతి లేదని అతిక్రమించి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త



జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు డి వి గోపాలకృష్ణ , పాఠశాల విద్యాకమిటీ వైస్ చైర్మన్ ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో 1992 సం. పూర్వ విద్యార్దులుఐక్యంగా 2024 సం.లో పదోతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్దులకు, వివిధ సబ్జెక్టుల వారిగా అత్యున్నత మార్కులు పొందిన మరో ఏడుగురు విద్యార్దులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. వీరిలో తోలాటి జ్యోతి. 532/600 మార్కులు, ద్వితీయ ఉత్తమ విద్యార్థి అయినవిల్లి ఆనంద్ 527/600 మార్కులు, తృతీయ ఉత్తమ విద్యార్థి మన్నేపల్లి స్నేహలత 524/600, చతుర్థ ఉత్తమ విద్యార్థి అపూర్వ సుప్రియ...517/600 మార్కులను సాదించినందుకు, మరో ఏడుగురు విద్యార్థులు సబ్జెక్టులు వారీగా ప్రతిభ కనబర్చినందుకు ఒకొక్కరికి మెమొంటో ప్లాంకు, పెన్ బాక్సు, కుర్చీ, రూ.1000లు నగదును కొంపెల్ల శ్రీనివాస్ శర్మ, నాగేశ్వరరావు, చిన్ని రాంబాబు అందించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొంపెల్ల శ్రీనివాస శర్మ, బొజనపల్లి నాగేశ్వరరావు, చిన్ని రాంబాబు, ఉపాధ్యాయులు సి.హెచ్.వి.ఎస్.ఎన్. మూర్తి , శివకృష్ణ, ఉదయ్, రాజమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

### సచివాలయాల్లో బయోమెట్రిక్

## హాజరును పాటించాలి..

### ఎంపీడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త

సచివాలయాల్లో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా పాటించాలని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు సూచించారు. . సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్సులు, సచివాలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశం జరిగింది. చెత్త సంపద కేంద్రాలు నిర్వహణ, డ్రై డే ఫ్రైడే, శ్రమదానం, త్రాగునీటి పథకాలు క్లోరినేషన్, పింఛన్లు మ్యాపింగ్ వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వపథకంలో మంజూరైన ఇల్లు వేగంగా పూర్తి అవ్వడానికి లబ్ధిదారులను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు కోటేశ్వరరావు, కిషోర్, వంశీ , శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, పాల్గొన్నారు

## శ్రీ నూకాంభిక అమ్మవారి హుండీ లెక్కింపు



అనకాపల్లి, అక్టోబర్, 28, ప్రభాతవార్త

శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో సోమవారం హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. భక్తులు హుండి ద్వారా తే 27-06-2024 ది నుండి 28-10-2024 ది వరకు మొత్తం 123రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండపములో హుండీ లెక్కింపు జరిగింది. సదరు లెక్కింపులో నగదుగా రూ? 52,88,674/- లు, బంగారం 57.400 మిల్లి గ్రాములు? వెండి 2 కేజి 200 గ్రాములు వచ్చింది. హుండీ లెక్కింపులో ఆలయ డిప్యూటీ కమీషనరు & కార్యనిర్వహణాధికారి ఎం సుజాత , జిల్లా ఏసి సుధారాణి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

## శివదీక్షలు ప్రారంభం



రాజవొమ్మంగి అక్టోబర్, 28, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామంలో స్వయంగా భూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో సోమవారం శివమాలదీక్షలు కార్యక్రమం జరిగింది. పండితులు జలసూత్రం సాంబశివరావు మాల దీక్షా పరులుతో వినాయకుడు పూజ, పుణ్యాహ వచనం, శివలింగాలకు పంచామృతాభిషేకాలను చేయించారు. అనంతరం 18 మందికి మాలధారణను చేశారు. 41 రోజులు పాటు చేసే దీక్షా నియమాలను సాంబశివరావు వివరించారు. మద్యం, మాంసాహారం, దూమపానం చేయరాదని అన్నారు. ప్రతీ రోజు పూజా విధానాన్ని క్రమం తప్పకుండా చేయాలన్నారు. అసత్య మాడరాదన్నారు. ఒక్కపూట భోజనం, చాపపై నిద్ర , చన్నీటి స్నానం చేయాలని, ఒంటరి జీవనాన్ని సాగించాలంటూ పలు నియమాలను సాంబశివరావు వివరించారు. దీక్షలను చేపట్టిన అందరూ ఆలయం వద్ద బస ఏర్పాట్లు చేసుకొన్నారు.

# ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలి

## గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్. రజిని

అరకులోయ, అక్టోబర్, 28 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు బాధ్యత యుతంగా వ్యవహరించాలని గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్. రజిని స్పష్టం చేశారు. అరకు లోయ గురుకుల బాలుర (పివిటిజి) ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గిరిజన విద్యార్థి బద్నాయిని ప్రవీణ్ కుమార్ మృతిపై గురుకుల పాఠశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు, విద్యా చట్టాలు మేరకు ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని చెప్పారు. నిబంధనలను అతిక్రమించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. నాణ్యమైన విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏజెన్సీలో గంజాయి సాగు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి పీ ఎస్ ఎన్ మూర్తి, ఏ టి డబ్ల్యు మల్లికార్జున, గురుకుల కళాశాల కన్వీనర్ ప్రిన్సిపాల్ పారయ్య, పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మవరం సర్వేనెంబర్ 59లో ఆక్రమదారులను తొలగించాలి... హక్కుదారుడు లోవరాజు ఆవేదన



గొలుగొండ అక్టోబర్, 28 ప్రభాతవార్త

మండలంలో కసిమి పంచాయతీ జమ్మవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 59 లో ఉన్న అక్రమ దారులను తొలగించి భూమి అప్పగించాలని హక్కుదారుడు మంగళగిరి కృష్ణారావు కుమారు లోవరాజు డిమాండ్ చేశారు. సోమవారం గొలుగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1952 లో కొనుగోలు ద్వారా హక్కు కలిగిన కలిగిన భూమిని నర్సీపట్నం చెందిన ఘట్టమనేని చెంచురామయ్య కుమారులు ఆక్రమించుకున్నారని తెలిపారు. వీరి కుమారులు ఘట్టమనేని వెంకటేశ్వరరావు,హరిబాబు వారి కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ భూమిపై సవహక్కులు కలిగి ఉన్న తనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు కూడా పంపించారని ఆవేదన చెందారు. గత 15 ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నానని అయినప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని రోదించాడు. ప్రస్తుతం గొలుగొండ తహసిల్దార్, ఎస్ ఐ స్పందించి కేసులు పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇదిలా ఉండగా 1952 లోనే తన తండ్రి మంగళగిరి కృష్ణారావు కొనుగోలు ద్వారా భూమి సంక్రమించిందని అన్నారు. 51, 52, 59 సర్వే నెంబర్లలో 20 ఎకరాల 70 సెంట్లు భూమి ఉందన్నారు. అందులో 59 సర్వే నెంబర్లు సుమారు 6 ఎకరాలు భూమిని చెంచురామయ్య కుమారులు ఆక్రమించారన్నారు. నా తండ్రి మరణించిన తర్వాత కూడా వివాదాల్లో ఉన్న భూమిని కోర్టు ద్వారా తనకు న్యాయం జరిగిందని తెలిపారు. 2003 తర్వాత కేసులు పెట్టి తనను పలు రకాలుగా ఇబ్బంది పెట్టారని అన్నారు. చెంచు రామయ్య కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న సర్వే నెంబర్ 59 లో సుమారు ఆరెకరాల భూమి తనదైనని తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. వీరికి మద్దతుగా దళిత సంఘాలు, అంబేద్కర్ మిషన్ తరుపున సంఘీభావంగా పారేదేందుకు ముందుకు వచ్చారు. లోవరాజు రెల్లి కుటుంబంకు చెందినవాడు కావడంతో ఇన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వీరికి మద్దతుగా డి వి యం సి కమిటీ సభ్యులు చెట్లు చలపతి, ఏ ఐ యం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు సరమడ వీరబాబు, దళిత ఐక్య వేదిక సభ్యులు కిడారి మల్లేష్, బుంగా మాణిక్యం పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ ఏ,బి,సి,డిల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి





నర్సీపట్నం అక్టోబర్, 28 ప్రభాతవార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నర్సీపట్నంలో ఎన్జీహెూం లో ఆదివారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యలక మల్లిబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తర కోస్తా జిల్లాల ఇన్ చార్జీ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏబీసీడీ లు వర్గీకరణ వెంటనే చేయాలని అంతవరకు ప్రభుత్వపరంగా ఉద్యోగ ప్రకటనలు ఎటువంటివి చెయ్యరాదని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఏబిసిడి వర్గీకరణ జరగకుండా ఉద్యోగ ప్రకటన చేసినట్లయితే మాదిగలు విద్యార్థి నిరుద్యోగులకు ఎక్కువ నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి ఏ బీసీడీలు వర్గీకరణ వెంటనే చేయాలని కోరారు. మందకృష్ణ మాది 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం ఏ బీసీలు వర్గీకరణ అని కృష్ణమాదిగను కొనియాడారు. అలాగే ఎమ్మార్పీఎస్ ను జిల్లా లో అన్ని నియోజకవర్గాల నుండి క్రొత్త నాయకత్వాన్ని పెంచాలని కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నూతన నాయకులు స్వాగతం పలుకుతూ సీనియర్ నాయకత్వం పూర్తి సహాయ సహకారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అతిదీలు గా పాల్గొన్న ఉత్తరాంధ్ర ఎం ఎస్. పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తొత్తర మూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఒక మహాశక్తి అని మందకృష్ణ మాదిగ మాదిగల దేవుడు మాదిగ మహాత్ముడని కొనియాడారు ఆ మహాత్ముడు 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి ఏబీసీలు వర్గీకరణ తీర్పు అని కృష్ణ మాదిగను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు పెట్టి వెంకటరమణ, సీనియర్ నాయకులు కనితి సాధు రావు, వెలుచూరి ఘాటీలు, కట్టుమూరు మంగరాజు, కొల్లి చిన్న అప్పారావు, నర్సీపట్నం నియోజవర్గం సీనియర్ నాయకులు మారేడి సతీష్ మారేడుపూడి లోకేష్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కాకినాడ కనకేశ్వర్ రావు,సత్యనారాయణమరి,మారుడిపూడి సతీష్ %మీగ్రా% నియోజకవర్గ నాయకులు మరియు మారుడిపూడి లోకేష్, మహిళలు మరి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ యూత్ భారీ స్థాయిలో ర్యాలీ జరిగినది మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# గుండుపోటుతో మృతి చెందిన మాజీ సర్పంచ్ త్రిమూర్తులు



మాకవరపాలెం అక్టోబర్, 28, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం తూటిపాల మాజీ సర్పంచ్ చిటికెల త్రిమూర్తులు(50) గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు సోమవారం తెల్లవారుజామున విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కె. తూటిపాల చెందిన త్రిమూర్తులు ఉమ్మడి తూటిపాల పంచాయతీకి గతంలో సర్పంచ్ గా కొనసాగారు. త్రిమూర్తులు స్వతాహ మితభాషి, మితస్వభావిగా మంచి పేరు సంపాదించుకున్నారు. త్రిమూర్తులు రాజకీయ జీవితంలో ఏనాడు చిన్న మచ్చ లేని మంచి వ్యక్తిగా గుర్తింపు సంపాదించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో సన్నిహితంగా ఉండే త్రిమూర్తులు మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తున్నారు.మాజీ సర్పంచ్ మృతి పట్ల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వబ్బల రెడ్డి వెంకటరమణ(గోవింద) కె.తూటిపాల సర్పంచ్ గవిరెడ్డి ప్రసాదు గ్రామ పెద్దలు శీరం రెడ్డి వెంకటరమణ తదితరులు విచారం వ్యక్తపరిచారు. చిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేసి తూటిపాల సర్పంచిగా గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. త్రిమూర్తులు మృతితో సొంత గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మాజీ సర్పంచ్ త్రిమూర్తులకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు రామవరం విద్యార్థులు

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని రామవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనకాపల్లిలో ఈ నెల 24న జరిగిన బేస్ బాల్ పోటీలలో 14ఏళ్లు లోపు బాలుర విభాగంలోలో ఒకరు, బాలికల విభాగం నుంచి ముగ్గురు, 17 ఏళ్లు లోపు బాలురు విభాగం నుంచి నలుగురు, బాలికల విభాగం నుంచి ముగ్గురు చొప్పున ఎంపికయ్యారు. అలాగే ఈ నెల 26 వ తేదిన భీమిలిలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలలో 14 ఏళ్లు లోపు బాలురు విభాగం నుంచి ఒకరు, 17ఏళ్ళు లోపు బాలుర విభాగం నుంచి ముగ్గురు, బాలికల విభాగం నుంచి అయిదుగురు చొప్పున ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ యర్ర పైడిరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ సదప రామచంద్ర పాఠశాలను సందర్శించి విద్యార్థులను, హెచ్ఎం నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయుడు నారాయణ మూర్తిలను అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఉక్కు యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది

## హెచ్.ఆర్.ఎను పునరుద్ధరించండి -పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి -ఎక్స్‌గ్రేషియాను చెల్లించండి -ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు ధర్నా



గాజువాక,అక్టోబర్ 28 ప్రభాతవార్త

నిలిపివేసిన హెచ్ఆర్ఎను ఉక్కు ఉద్యోగులకు తక్షణమే చెల్లించాలని, ఉక్కు టౌన్ షిప్‌లో నివాస ముంటున్న ఉద్యోగులకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఎక్స్ గ్రేషియాను చెల్లించాలని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. మహా ధర్నా నుద్దేశించి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్‌లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సి.హెచ్ .నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఉక్కు యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఏక పక్షంగా సుమారు 7వేల మంది ఉక్కు ఉద్యోగులకు హెచ్ఆర్ఏను రద్దు చేసిందని అన్నారు. ఉక్కు టౌన్ షిప్‌లో నివాసముంటున్న సుమారు 5 వేల మందికి విద్యుత్ చార్జీలు భారీగా పెంచిందని అన్నారు. దసరా పండుగకు ఇవ్వాలిన ఎక్స్ గ్రెషియాను ఇవ్వలేదని కార్మిక సంఘాల నాయకులు మండి పడ్డారు. ఉక్కు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని తప్పు పట్టారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బ తీస్తూ, కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురి చేయడాన్ని ఖండించారు. ఉక్కు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినడంతో కార్మిక వర్గం తీవ్ర నిరాశకు గురి అవుతుందని అన్నారు. కార్మిక ప్రయోజనాలను అమలు చేయని యాజమాన్యం వి.ఆర్ ఎస్ పేరుతో కార్మికులను తగ్గించాలని చూడడం సరైంది కాదన్నారు. తక్షణమే ఉక్కు యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మహా ధర్నా ఉదయం 8గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2గంటల వరకు కొనసాగింది. స్టీల్ ఏఐటియూసి అధ్యక్షులు కె.ఎస్.ఎన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో కార్మిక సంఘాల నాయకులు జె.రామకృష్ణ, మసెన్ రావు, నరేష్‌కుమార్, కె.రాజబాబు, జె.అయోధ్య రామ్, యూ.రామ స్వామి, ఎన్.రామారావు, నీరు కొండ రామచంద్రరావు, పి.వి రమణ మూర్తి, విల్లా రామ్మోహన్ కుమార్, గణపతి రెడ్డి, దొమ్మేటి అప్పారావు, డేవిడ్, మహాలక్ష్మి నాయుడు, వరసాల శ్రీనివాస రావు, సి.హెచ్.సన్యాసిరావు, దాసరి సురేష్ బాబు, కె.పరంధామయ్య, రాంకుమార్, ఎస్.మోహన్‌బాబు, జి.ఆనంద్‌తో పాటు ఉక్కు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారిశుధ్య మెరుగుకు తక్షణ చర్యలు చేపట్టాలి



ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో డా.జానకి ఆదేశించారు. ఆమె సోమవారం మండలంలోని గిడిజాల, తర్లువాడ పంచాయితీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానకి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు. తడి, పొడి చెత్తలు సేకరణ, ఎరువులు తయారీ, మొక్కల పెంపకం వంటి అంశాలను పరిశీలించారు. పాఠశాలను సందర్శించి విద్యార్థులు సామర్థ్యాలను పరీక్షించారు. ఆమె వెంట కార్యదర్శి ధనంజయ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి



గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

పెదగంట్యాడ గవర్నమెంటు ఆసుపత్రిలో డా.రమేష్ అధ్యక్షతన ఆశా వర్కర్లతో సోమ వారం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి గా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు పాల్గొన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్యసదుపాయం గల ఆయుస్మాన్ భారత్ కార్డులను, రెండు లక్షల రూపాయల ఉచిత బీమా గల ఈ-శ్రమ్ కార్డుల కొరకు బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో అప్లికేషన్లు నమోదు చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు లక్షల రూపాయల ఉచిత బీమా గల ఈ-శ్రమ్ కార్డులు,చేతి వృత్తుల కళాకారులకు ఉచితంగా పదిహేను వేల రూపాయల పనిముట్లు అందించే పియం విశ్వకర్మ, ఇరవై లక్షల వరకు ముద్రలోన్లు, ఇల్లు కట్టుకుంటే లక్షా ఎనభై వేల రూపాయలు సహాయం అందించే పియం ఆవాస్ యోజన, ఉచిత కరెంటు కొరకు సోలార్ పలకలపై ముప్పై నుండి డబ్బై ఎనిమిది వేల వరకు సబ్సిడి గల పియం సూర్య ఘర్ వంటి పలు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా తమవంతు కృషి చేస్తామని అన్నారు. అభా కార్డులు అందజేసారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీషర్ సత్యనారాయణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి

## కమిషనరేట్ పరిధిలో వైద్య శిబిరం, రక్తదాన శిబిరం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా నగర కమిషనరేట్ పరిధిలో సోమ వారం వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసారు. నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగర ఆర్మడ్ రిజర్వ్ లో నిర్వహించిన వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలతో పాటుగా కంటి వైద్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్, ఎన్.టి.ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్, విశాఖ బ్లడ్ సెంటర్, కే.జి.హెచ్ వారిచే రక్తదాన శిబిరాలు నిర్వహించబడగా శ్రీ షిరిడీ సాయి, 4డి డెంటల్ పోలీ క్లినిక్, డా.అగర్వాల్ ఐ హాస్పిటల్, కే.జి.హెచ్ వారిచే వైద్య శిబిరాలు నిర్వహించారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 89 వినతులు

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి -ప్రజా ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి :జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 89 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమ వారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరం లో ఆమె జివిఎంసి కమీషనరు డా.పి.సంపంత్ కుమార్‌తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 89 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 02, 2వ జోన్‌కు 17, 3వ జోన్‌కు 12, 4వ జోన్‌కు 05, 5వ జోన్‌కు 22, 6వ జోనుకు 10, 8వ జోన్‌కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 45, ఇంజినీరింగు విభాగమునకు 12, యు.సి.డి విభాగానికి 11 కలిపి మొత్తంగా 89 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు..అనంతరం జీవీఎంసీ కమిషనరు మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు మరలా తరచుగా వస్తున్నాయని, పీజీఆర్‌లో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై సంబంధిత సీనియర్ అధికారులు వారితో చర్చించి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, సిసిపి ఎ.ప్రభాకరరావు, సిపి మీనాకుమారి, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ అండ్ ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, సంపత్ కుమార్, డిపిఓలు చంద్రిక, ఎం.వి.డి ఫణిరామ్, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, ఏసిపి హరిదాసు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

## -నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాల నే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణా లను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపథ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహ కరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# జివిఎంసి 2వ జోన్‌లో నవంబరు 1న వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం - ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ పరిధిలో పలు కళ్యాణ మండపములను గుత్తకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రెండవ జోనల్ కమిషనర్ పి.సింహాచలం పత్రికా ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు.రెండవ జోన్ పరిధిలోని (మధురవాడ) ఆరిలోవ లాస్ట్ బస్సు స్టాప్ వద్ద కళ్యాణమండపం, మారికవలస ఆర్.జి.కె కళ్యాణమండపం, ద్రోణంరాజు కళ్యాణమండపం గుత్తకు ఇచ్చేందుకు నవంబర్ 1 న ఉదయం 11 గంటలకు జీవీఎంసీ 2వ జోనల్ కార్యాలయం (మధురవాడ)లో బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనకు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని, పూర్తి వివరాలకు జీవీఎంసీ జోన్-2 కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# గోవా సముద్రంలో ప్రజలను రక్షించే పరికరాలను పరిశీలించిన కార్పొరేటర్ల బృందం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్ల బృందం గోవా రాష్ట్రంలో పనాజీ రాజధానిలో మీరా మీర్ బీచ్‌ను సందర్శించారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గోవా రాష్ట్రంలోని పనాజీ రాజధాని మేరా మీర్ సముద్రపు బీచ్ ను సందర్శించి, సముద్రంలో లోపల ప్రజలు ఆటవిడుపులో అనుకోకుండా మునిగిపోతున్నప్పుడు ఏ విధంగా రక్షించాలి అనే అంశంపై పరికరాలను మూడు దశల్లో ప్రాక్టికల్‌గా వివరించి ప్రదర్శించారని కార్యదర్శి తెలిపారు. సముద్రపు ఒడ్డున ప్రజలను అప్రమత్తం చేయుటకు వాడుతున్న సమాచార యంత్రాలు అయిన రోబో మిషన్, అనౌన్స్మెంట్, సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం గజ ఈతగాలను నిఘా వుంచి ప్రజల ప్రాణాలను రక్షించి ప్రథమ చికిత్స అందించడం తదితర అంశాలపై వివరించి క్షుణ్ణంగా పదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాదని..

# కార్మికులకు అండగా ఉంటామని తక్షణమే కేంద్రం ప్రకటన చేయాలి

## -స్టీల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి విల్లా రామ మోహన్ కుమార్



గాజువాక, అక్టోబర్ 28, ప్రభాతవార్త


విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాదని... కార్మికుల భద్రతకు ముప్పు లేదని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు, స్టీల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి విల్లా రామమోహన్ కుమార్ డిమాండ్ చేసారు. సోమవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. మహా ధర్నా నుద్దేశించి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు, స్టీల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి విల్లా రామమోహన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఉక్కు యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సుమారు 7 వేల మంది ఉక్కు ఉద్యోగులకు హెచ్ఆర్ఏను రద్దు చేసిందని, ఉక్కు టౌన్ షిప్‌లో నివాస ముంటున్నా సుమారు 5 వేల మందికి విద్యుత్ చార్జీలు భారీగా పెంచిందని, దసరా పండుగకు ఇవ్వాలిన ఎక్స్ గ్రెషియాను ఇవ్వలేదని మండి పడ్డారు. ఉక్కు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినడంతో కార్మిక వర్గం తీవ్ర నిరాశకు గురి అవుతుందన్నారు. వి.ఆర్.ఎస్ పేరుతో కార్మికులను తగ్గించాలని చూడడం సరైంది కాదన్నారు. తక్షణమే ఉక్కు యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. స్టీల్ ఏఐటియూసి అధ్యక్షులు కె.ఎస్ ఎన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో కార్మిక సంఘాల నాయకులు జె.రామకృష్ణ, మసెన్ రావు, నరేష్ కుమార్, కె రాజబాబు, జె.అయోధ్యరామ్, యూ.రామస్వామి, ఎన్.రామారావు, నీరు కొండ రామ చంద్రరావు, ఉక్కు ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పనాజీ మున్సిపల్ కార్పొరేషన్ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణను పరిశీలించిన కార్పొరేటర్ల బృందం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహావిశాఖపట్నం నగరపాలక సంస్థ కార్పొరేటర్ల బృందం సోమవారం గోవాలో పనాజీ మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శిం చారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ గోవా నుండి సోమవారం తెలిపారు. కార్పొరేటర్ బృందం పనాజీ మున్సిపల్ కార్పొరేషన్ యందు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్రైమరీ కలెక్షన్ వద్ద పొడి -తడి చెత్త విభజించుట నేరుగా ఆర్ఆర్ఆర్ సెంటర్లకు పంపుట, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ద్వారా వచ్చిన గ్యాస్ ను హెూటల్స్‌కు, సామూహిక గృహాలకి నేరుగా వంట గ్యాస్ కొరకు సరఫరా చేయుట, మిగిలిన చెత్తని నేరుగా ల్యాండ్ ఫిల్లింగ్‌నకు ఉపయోగించుట, పనాజీ నగరాన్ని రహిత నగరంగా తీర్చిదిద్దుట అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనాజి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వివరించారని కార్యదర్శి తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం పనాజీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ క్లీన్ మధిరను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు సన్మానించడం జరిగిందని కార్యదర్శి తెలిపారు.

# అలరించిన కళాశాల విద్యార్థుల ఫ్లాష్మాబ్



విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పోలీసు సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా వైఎంసిఏ బీచ్ రోడ్డులో 40 మంది విద్యార్థులతో శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫ్లాష్మాబ్ నిర్వహించారు. దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులందరికీ విద్యార్థులు సెల్యూట్ స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు కొన్ని పాటలకు నృత్యాలు చేశారు. కరస్పాండెంట్ టి.ఆర్.ఎస్. వర్మ మాట్లాడుతూ విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన పోలీసు అధికారులను సన్మానించే దినం పోలీసు సంస్మరణ దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.నారాయణ మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.జోత్స్నా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు







నర్సీపట్నం అక్టోబర్, 28 ప్రభాతవార్త

చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు అర్థరాత్రి నుండి ఆత్మీయ వాతావరణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు పద్మావతి, విజయ్, రాజేష్ సతీమణి దివ్యశ్రీ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, మిత్రబృందం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదినం సందర్భంగా శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు రాజేష్ బాబుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆయనకు ఆశీర్వాదాలు అందించారు. ఉదయం నుంచే నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, రాజేష్ ఫాలోవర్స్ పుష్పగుచ్చాలు, కేకులతో రాజేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి : సిఐ

శృంగవరపుకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :



బాణసంచా విక్రయాలకు సంబందిత అధికారుల నుంచి తప్పనిసరిగా తాత్కాలిక అనుమతులు తీసుకోవాలని సిఐ వి.నారాయణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడతూ బాణసంచా విక్రయాలకు అనుమతులు తీసుకున్న లైసెన్స్ దారులు షాపులను జనవాసాలు మద్య ఏర్పాటు చేయకూడదని నివాస ప్రాంతాలకు ఆసుపత్రులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే షాపుల వద్ద అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందుస్తు జాగ్రత్తలు రక్షణ చర్యలు అగ్ని ప్రమాదాల నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్దంగా బాణాసంచా షాపులు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిఐ నారాయణ మూర్తి హెచ్చరించారు.

## అక్రమ మందుగుండు నిల్వలపై చర్యలు తప్పవు

చీపురుపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :



దీపావళి సందర్భంగా మందుగుండా సామాగ్రి అక్రమ నిల్వలు జరిపిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి సిఐ జె.శంకరరావు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లిలో ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ దీపావళి సందర్బంగా చీపురుపల్లి సర్కిల్ పరిధిలో ఏ ఒక్కరైనా అక్రమం మందుగుండు నిల్వలు ఉంచినట్లు గాని, అక్రమ రవాణా జరుపుతున్నట్లుగాని తమ పరిశీలనలో తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి సిఐ జె.శంకరరావు అన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్ దారులు మాత్రమే బాణ సంచాలను విక్రయాలు జరపాలనానరు. చీపురుపల్లి సర్కిల్ పరిధిలో చీపురుపల్లిలో ఒకటి, గుర్లలో రెండు, ఆపులకు బుదరాయవలసలో మూడు షాపులకు బాణా సంచా విక్రయాలకు అనుమతులు తీసుకున్నారన్నారు. అనుమతులు తీసుకున్న వారు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు అమ్మకాలు జరపాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. విక్రయ కేంద్రాలకు సమీపంలో అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన నిర్వాహకులకు హెచ్చరించామన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరిగిన సంబందిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా బాణ సంచాలు తయారు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలో గల ఎస్.ఐల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను సోదాలు జరిపి అక్రమ రవాణాలపైన చర్లఉ చేపట్టనున్నారు. ఈ కార క్రమంలో చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడితల్లమ్మ విగ్రహాలు ఆవిష్కరణ

రామభద్రపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలో ఆరికతోట గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి, చిన్నమ్మతల్లి, బంగారం తల్లి విరగహాలు వేదమంత్రోచ్చరణలతో ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. మిర్తిపాటి సురేష్ దంపతులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించారు. వేద పండితులు వై.ప్రసాద్ శర్మ కె.శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి యాగశాల ప్రవేశ విఘ్నేశ్వర పూజ బూతబలి పున్యాహాసనం పంచగవ్యం దీక్ష దారుణ అఖండ జ్యోతి కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. అలాగే వాస్తు పూజ కోడా పురోహితల వేదమంత్రోచ్చరణల మద్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారు విగ్రహావిష్కరణ వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ శివచార శ్రీనివాస చార్య హారంబదీక్షితచార్య తదితర పురోహితులు మద్య నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## ఏడికి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :



సాలూరు మండలంలో కూర్మరాజుపేట పంచాయతీలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. సోమవారం ఉదం చిన్నవలస అలాగే పునికిలవలస గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ గిరిజనులు విద్యుత్‌శాఖ వల్ల పడుతున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్ళి ఫిర్యాదు చేశారు. వేలాది రూపాలు కరెంటు బిల్లులు వస్తున్నాయని బిల్లులు చెల్లించలేదని విద్యుత్ సరఫరా నిలిపివేశారని తమగోడు వెళ్లబుచ్చారు. వెంటనే మంత్రి విద్యుత్‌శాఖ ఏడికి ఫోన్ చేసి సమస య పరిష్కరించి నాకు తెలియజేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

## యువత రక్తదానానికి ముందుకు రావాలి



గరివిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలబట్టే వారవుతారని ఆయన అన్నారు. రక్తదానం వల్ల ఎటువంటి దుష్ప్రరిణామాలు జరగవని ఆయన పేర్కొనానరు. పోలీసు అమరవీరులు సంస్మరణ సందర్భంగా గరివిడి పోలీస్టేషన్‌లో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని డిఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానానికి స్ఫూర్తదాతలు కావాలని పేర్కొన్నారు. శిబిరంలో 107 మంది విద్యార్థులు పోలీసులు, స్థానికులు రక్తదానం చేసి తమ సేవా దృకృథాన్ని చాటుకున్నారు. విజయనగరం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదాన శిబిరానికి మంచి స్పందన రావడంతో అధికారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐ శంకరరావు, గరివిడి ఎస్.ఐ లోకేష్, చీపురుపల్లి ఎస్.ఐ ఎల .దామోదరరావు, బుదరాయవలస, గుర్ల ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా చెకుముకి పోటీల్లో కురుపాం విద్యార్థులకు ద్వితీయస్థానం

కురుపాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాస్థాయి చెకుముకి పోటీల్లో కురుపాం జడ్పీ ఉన్నత పాఠశాల వద్యార్థులు ద్వితీయస్థానం సాదించినట్లు ప్రదానోపాధ్యాయులు తోట శంకరరావు తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పార్వతీపురంలో జరిగిన పోటీల్లో కురుపాం హైస్కూల్‌కి చెందిన పంటల రోహిత్, కందుల లక్ష్య, కె.సాయికుమార్‌ల టీమ్ రెండిసా ్థనం సాధించారు. వీరికి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.టి.నాయుడు, షీల్డ్ అందజేశారని చెప్పారు.

## కూరగాయల సూర్య మండల నమూనా



పాచిపెంట, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పాచిపెంట గిరిజన బాలికల హైస్కూల్లో ప్రకృతి సిబ్బంది ఆధ్వర్యంలో కూరగాయలతో సూర్యమండల నమూనాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ సూర్య మండల నమూనాలో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ రకాలు కూరగాయలను పండించవచ్చని భూమి అంతటిని గాలి వెలుతురు ధారాళంగా ప్రవహించడం వల్ల పీడ పీడల ఉధృతి ఈ నమూనాలో తక్కువగా ఉంటుందన్నారు. ఈ నమూనాలో చిన్నచిన్న బెడ్స్ ఏర్పాటు చేసి వాటిలో ఆకుకూరలు కాయకూరలు వేస్తూ పాదు రకాల కూరగాయాలను వేసుకుని వారానికి ఒక్కసారి ఆరోగ్యవంతమైన కూరగాయలు లబిస్తాయని తెలిపారు. హెచ్.ఎం కె.వి శారదాదేవి, డిప్యూటీ వార్డెన్ స్వర్ణలత ఎల్.ఎల్.ఎ విద్యార్థులతో కలిసి కూరగాయలు నాటారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు తోట బడి కార్యక్రమం ద్వారా కూరగాయల పెంపకం వంటి వ్యవసాయ విధానాలు వివరిస్తే మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎల్.ఎన్.శ్రీరాములు నాయుడు, సిఆర్పిలు కర్రి శ్రీను, తిరుపతినాయుడు, విజయ్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఐసిలో యాజమాన్యం ప్రవేశపెట్టిన మార్పులు రద్దు చేయాలి

బొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



భారతీయ జీవిత బీమా సంస్థ ఇటీవల యాజమాన్యం ప్రవేశ పెట్టిన మార్పులను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఐఆర్‌డిఎ రాజకీయ వ్యవహారాల చైర్మన్ ఎస్.గజపతిరావు అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన దర్నా కార్యక్మంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ నిర్మాణంలో బాగస్వాములైన ఏజెంట్లకు అన్యాయం చేయడం తగదనానరు. ఇటీవల యాజమాన్యం తీసుకున్న తిరోగమన నిర్ణయాల వల్ల ఏజెంట్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెంట్లకు మనుగడకు ముప్పు వాటిల్లే నిర్ణయాలను విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కమిటీ సభ్యుడు కె.వి.రమణ, జోనల్ కమిటీ సభ్యుడు బడ్డుకొండ వెంకటరమణ, బ్రాంచ్ అద్యక్షుడు చిల్లా రామకృష్ణ, కార్యదర్శి ఇల్లాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చండి మాస్రో కమిషనర్‌కు వినతి

సాలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



సాలూరు మున్సిపాలిటీ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు అలాగే దీర్ఘకాలంగా పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ సత్యనారాయణ వినతి పత్రం అందించారు. సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన చేపట్టారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ పట్టణాల విస్తరణ మేరకు కార్మికుల సంఖ్య పెంచాలని అలాగే జీతం 20 వేలకు పెంచాలని పనిముట్లు రక్షణ పరికరాలు భద్రత సౌకర్యాలు కల్పించాలని అనేక సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాముడు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల కోసం విద్యార్థులకు అవగాహన

కురుపాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :



అమరవీరుల త్యాగాలు మరువలేనివని కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ సి.అప్పల నాయుడు అన్నారు. సోమవారం పోలీసుల అమరవీరుల త్యాగాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ బాలిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనిన్నారు. సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాలు మహిళలపైఔ నేరాలు, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పెదనడపల్లి విద్యార్థులు

చీపురుపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఈ నెల 24న ఎస్.కోట గవర్నమెంటు హై స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి బాల్ బాడ్మింటన్ ఎస్టీఎఫ్ నిర్వహించబడిన అండర్ 14,17 బాలబాలికల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన పెదనాడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంహాటిణి బి.విష్ణుకుమార్, అండర్ 17గాను ఎం.యోగేశ్వరరావు, బి.రేష్మ అండర్ 14గాను ఎంపికయ్యారు. అదేవిధంగా అక్టోబర్ 21 మండలంలో నిర్వహించబడిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి బి.జ్యోతి 9వ తరగతి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులను ప్రదానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పోలీసు అమరవీరుల సంస్మరన వారోత్సవాలు

బొబ్బిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



బొబ్బిలి పోలీస్ స్టేషన్ పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం బొబ్బిలి పోలీస్టేషన్‌లో జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ ఆదేశాల మేరకు బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, డిఎస్పీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీంట్లో భాగంగా 154 మంది రక్తదానంలో పాల్గొని వారి ఉదారతకు చాటుకున్నారు. దీనిపై వారికి బొబ్బిలి పోలీసుస్టేషన్ తరపున ఎస్హెచ్ఒ కె.సతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు కృతజ్ఞతలు తెలిపారు.

## వాలంటీర్లకు న్యాయం చేయాలి: ఏఐటియుసి




పార్వతీపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఏఐటియుసి పార్వతీపురం జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి వినతిపత్రం డిఆర్ఒ కేశవనాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలో రెండు లక్షల ఇరవై వేల మంది వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారిదిగా సేవలు చేయడం జరిగిందన్నారు. గత నాలుగు నెలలుగా వాలంటీర్లకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇవ్వలేదని, కనీసం అటెండెన్స్ కూడా వేసుకునే అవకాశం కల్పించడం లేదని ఎన్నికలకు ముందు పెద్దలైన మీరు మా వాలంటీర్స్ అందరికీ న్యాయం చేస్తామని నెలకు పది వేల రూపాయులు గౌరవ వేతనం ఇస్తామని వాలంటీర్లు అందరికీ సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు వత్తిడి చేసే బలవతపు రాజీనామాలు చేయడం వల్ల వారిలో చాలా మంది వాలంటీర్లు వత్తిడికి తట్టుకోలేక బలవంతంగా రాజీనామాలు చేశారన్నారు. దయ చేసి వాలంటీర్లందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని మీర్చిన మాట ప్రకారం గౌరవ వేతనం పది వేలు రూపాయలు ఇప్పించాలని గత నాలుగు నెలలుగా బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని విడుదల చేయించాలని రాజకీయ వత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మన్నించి తిరిగి విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా వాలంటీర్లకు జాబ్‌చార్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అద్యక్షుడు సింహాద్రి దుర్గారావు, ఉపాధ్యక్షురాలు బలగ రాధ, పెద్ద ఎత్తున వలంటీర్లు పాల్గొన్నారు.

## జీవితాలను తెరచి చూపిన కవిత్వం కరవాక



విజయనగరం, అక్టోబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి

వివిధ శ్రామిక సుమూహాల జీవితాలను తెరచి చూపిన కవిత్వం కరవాక అని ప్రదాన వక్తలు మల్లిపురం జగదీష్, ఆల్తి మోహనరావు విశ్లేషించారు. అద్యయనం, పరిశీలన వలనే కవిత్వంలో సరళిత సాధ్యమయిందన్నారు. జీవితానికి ఆరిథక అంశాలకి మధ్య ఉన్న సంబంధాన్ని బతుకు చిత్రంలో చూపించారన్నారు. గురజాడ స్వగృహంలో కరవాక పుస్తక ఆవిష్కరణ సభ విఎంకె లక్ష్మణరావు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన విధానంలో ఎన్నో మార్పులు, చోటు చేసుకున్నాయన్నారు. మార్కెట్ మీద ఆధారపడే విధానం శరవేగంగా మన అనుభవంలోకి చొచ్చుకుని వచ్చాయన్నారు. వస్తు విస్తృతితో పాటు మార్కెట్ విస్తరణ కూడా ఈ కాలంలో మనకి కనిపించే ప్రదాన మార్పు అని చెప్పారు. కరవాక పుస్తకాన్ని ప్రముఖ కవి రెడ్డి రామకృష్ణ ఆవిష్కరించగా ఈ పుస్తకాన్ని ఎందుకు ముద్రించారో మిత్ర సాహితీ నిర్వాహకులు నారాయణ వేణు వివరించారు. గతం కన్నా కరవాకలో పొందుపరిచన కవిత్వాలలో కొంత మెరుగుదలను సాధించడానికి వివిధ పుస్తకాలు ప్రేరణగా నిలిచాయని రచయిత మొయిద శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ అభిమానులు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## శంబర ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సమావేశం

మక్కువ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :



శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి ఆట జరిగే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 సంవత్సరానికి సంబందించి ఆసు పత్రి అభివృద్ధి సమావేశం సభ్యులతో సోమవారం డాక్టర్ కిరణ్ కుమార్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పనులకు సంబందించి కమిటీ సభ్యులు తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంపిడివో డి.డి స్వరూపరాణి, సర్పంచ్ వెదుళ్ల సింహచలం, అమ్మ, ఎంపిటిసి తీల్ల పోలినాయుడు, మాజీ సర్పంచ్ ఎ.తిరుపతిరావు, అభివృద్ధిపై సమావేశమై సభ్యులు పలు సూచనలు, సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో యుడిసి పి.సాయి కృష్ణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో హేమసుందరరావుకు రజత పతకం



నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త

కర్నూలులో ఆంధ్రప్రదేశ్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో నెల్లిమర్ల నగర పంచాయితీ లోని గాంధీనగర్ కాలనీకి చెందిన తాతిపూడి హేమసుందరరావు రజత పతకం సాదించినట్లు కోచ్ మద్దిల సంతోషి భారతి చెప్పారు. కర్నూలు నుంచి ఆమె ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో హేమసుందరరావు 14-18 సంవత్సరాల కేటగిరీలో పాల్గొని ఈ పతకం సాదించినట్టు తెలిపారు. అలాగే ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్‌బాద్‌లో డిసెంబరు 27,28 తేదీల్లో జరుగునున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు హేమసుందరరావు ఎంపికయినట్లు ఆమె తెలిపారు. ఈ బాలుడు ప్రస్తుతం విజయనగరం జమ్మునారాయణపురంలోని ఎంజెపి ఎపి బిసి బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్బంగా ఆ బాలుడ్ని కోచ్ మద్దిల సంతోషి భారతితో పాటు తల్లి తాతిపూడి రమాదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనితను కలిసిన 'నెల్లిమర్ల' నాయకులు

నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త



రాష్ట్ర హోమ్ మంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అయిన వంగలపూడి అనితను పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్, ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధర్యంలో నెల్లిమర్ల నియోజక వర్గంలోని పార్టీ నాయకులు అనకాపల్లిలో సోమవారం కలిశారు. ఆమెతో సమావేశమయ్యారు. నియోజక వర్గానికి సంబంధించి సమస్యలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల గురించి సమగ్రంగా మాట్లాడారు.ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హోమ్ మంత్రి అనితను కలిసిన వారిలో నియోజక వర్గ ఇన్‌చార్జ్, ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో పాటు రాష్ట్ర కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు, సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖర్, పార్టీ నాయకులు కడగల ఆనంద్‌కుమార్,కర్రోతు సత్యనారాయణ, పతివాడ అప్పలనారాయణ, పల్లె భాస్కరరావు,గేదెల రాజారావు, అవనాపు సత్యనారాయణ ఉన్నారు

## విద్యాశాఖాధికారులకు ఎండిఎం అధికారులు వినతి

మక్కువ, అక్టోబర్ 28 ప్రభాతవార్త




మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వర్కర్లు సోమవారం మండల విద్యాశాఖాధికారికి సిఐటియు మక్కువ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిని అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మధ్యాహ్న భోజన పథకం వర్కర్లను తొలగించకుండా అలాగే నూతన మెనూ ప్రకారం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి కనీసం 20 రూపాయలు చొప్పున చెల్లించాల్సిందిగా ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు కూడా పెంచాలని కోరారు. వంట గదులు లేని పాఠశాలకు వంట గదులు మంచినీరు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని వాళ్లు తెలియజేశారు.

## దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల క్రీడాకారులు ఎంపిక

నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త



తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఈ నెల 30 నుంచి నాలుగు రోజుల పాటు జరుగునున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ చాంపియన్ షిప్‌లో పాల్గొన బోయే ఆంధ్రయూనివర్శిటీ కబడ్డీ జట్టుకు నెల్లిమర్ల నగర పంచాయితీకి చెందిన క్రీడాకారులు గంద్రేటి జనార్ధన్, లెంక కైలాష్ ఎంపికయినట్లు వారికి కబడ్డీలో తర్ఫీదునిచ్చిన రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు తెలిపారు. వీరిని రామారావుతో పాటు నెల్లిమర్ల కబడ్డీ అసోసియేసన్ అధ్యక్షుడు బోని సూర్యనారాయణ (నాయుడు) అభినందించారు.

## రైలు పట్టాల దాటుతుండగా వ్యక్తి మృతి

దత్తిరాజేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా నేమునేని సత్యనారాయణ (37) రైలు బండి ఢీ కొని మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతుడిది విజయనగరం జిల్లా గుంకలాం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. రైల్వే ఎస్.ఐ వి.బాలాజీ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎస్‌విజె విద్యార్థి ప్రతిభ



కవిటి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

కర్నూలులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కవిటి ఎస్‌విజె పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.తిరుపతి (సీమూరు) 4 ఇంటు 400 రిలేలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థికి పీఈటీ జె.ముకుందరావుకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు, ఎస్‌విజె కరస్పాండెంట్ బివివి.ప్రసాదరావు అభినందనలు తెలిపారు. ఎస్‌విజె హెడ్‌మాస్టర్ బి.జగ్గారావు, ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తి, త్యాగనిరతి కలిగి ఉండాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



సమాజంలో విద్యార్థులు దేశభక్తి, త్యాగనిరతి కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ కు చెందిన ఆర్ఎస్ఐ కె.శివకుమార్ అన్నారు. ఈ నెల 21 నుంచి 31 వరకు జరుగుతున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో అమరవీరుడైన రొక్కం శ్రీనివాసరావు సంస్మరణ సభను నిర్వహించారు. ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి 1994లో కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి 1998 జూలై 4న ఒప్పంగి ప్రాంతంలో నక్సలైట్లు జరిపిన ఎదురు కాల్పుల్లో శ్రీనివాసరావు అమరుడైన విషయాన్ని గుర్తు చేసి విద్యార్థులకు సైనికులలో ఉన్న పట్టుదల దేశభక్తి, త్యాగనిరతిని వివరించారు. అంతకు ముందు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు, ఉపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ ఎస్.తారకరామారావు, ఉపాధ్యాయులు సన్యాసమ్మ, వెంకటరావులు పాల్గొన్నారు.

# కిష్టుపురంలో కొట్లాట... ఇరువర్గాలపై కేసు నమోదు

కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

కిష్టుపురం గ్రామానికి చెందిన చల్ల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన చల్ల అప్పలరాజుపై అలాగే చల్ల అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చల్ల శ్రీనుతో పాటు మరో ఏడుగురుపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. ధర్మాన శ్రీనుకు చెందిన కారుపై చల్ల అప్పలరాజు మూత్రవిసర్జన చేశాడనే విషయంపై తగాదా పడి కొట్లాడుకున్నారని, గాయపడ్డ ఇరువర్గాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సారూ... మాకు పెన్షన్లు ఇప్పించరూ...!

## ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న కడకెల్ల కళాకారులు



వీరఘట్టం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

సారూ... తామంతా నిరుపేద కుటుంబానికి చెందినవారం. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు మావి. మాకు పెన్షన్లు ఇప్పించి తమకు బతుకుదారి చూపాలంటూ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వద్ద వాపోయారు. మండలంలోని కడకెల్ల గ్రామానికి చెందిన తప్పెటగుళ్ల కళాకారులు సోమవారం ఎమ్మెల్యే స్వగృహం ఎం.రాజుపురం గ్రామంలో తనను కలిసి తమ బాధలను ఏకరువు పెట్టుకున్నారు. తరతరాలుగా మేము అందరం తప్పెటగుళ్ల కళని నమ్ముకున్నామని, తమ తాత తండ్రుల నుంచి ఈ వృత్తిని కొనసాగిస్తున్నామని వారంతా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఇంత వరకు ఈ తప్పెట గుళ్ల కళకి గుర్తింపు లేదని ఈ కూటమి ప్రభుత్వంలోనైనా తప్పెటగుళ్ల కళకి ప్రత్యేక గుర్తింపు తీసుకు రావాలని కోరారు. ఈ తప్పెటగుళ్ల కళాకారులకు ఆదుకుని పింఛన్లు ఇప్పించాలని వారంతా వేడుకున్నారు. ఈ సందర్భంగా ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రిల దృష్టికి తీసుకు వెళ్తానని న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే జయకృష్ణ హామీ ఇచ్చారు.

# రక్తదాతలే ప్రాణదాతలు

## పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించాలి -అమరవీరుల స్మారక ఉత్సవాల్లో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్యశిబిరం, రక్తదాన శిబిరాలు

శ్రీకాకుళం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పోలీస్ సిబ్బంది చేసిన రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో వేరే వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడుతుందని, రక్తదాతలే ప్రాణదాతలు అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం, అదే విధంగా రిమ్స్ ప్రభుత్వ హాస్పిటల్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించగా, మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి బ్లడ్ డొనేషన్ ధృవీకరణపత్రాలతో పాటు రెడ్‌క్రాస్ పతకాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ చేతుల మీదుగా అందజేశారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. సిబ్బంది కొరకు మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కూడా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని, రక్తదానం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సబ్ డివిజన్ డీఎస్పీ సిహెచ్ వివేకానంద, ఎల్.శేషాద్రి, సీఐలు అవతారం, ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ, సూర్యనారాయణ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ బి.జగన్నాధం, ప్రతినిధులు చైతన్యకుమార్, మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సూర్యప్రకాష్, రంగనాథ్, శ్రీనివాస్, మురళీకృష్ణ, రిమ్స్ హాస్పిటల్ వైద్య అధికారులు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఆర్‌ఓగా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



శ్రీకాకుళం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జిల్లా రెవెన్యూ అధికారిగా మారెళ్ల వెంకటేశ్వరరావు సోమవారం సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వెంకటేశ్వరరావు 2014-19 మధ్య టెక్కలి ఆర్డీఓగా పని చేసి బదిలీపై రంపచోడవరంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేశారు. గతంలో పలాస, ఇచ్ఛాపురం, పోలాకి మండలాల్లో వివిధ స్థాయిల్లో పని చేశారు. డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి సాధించిన తర్వాత ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కూడా శ్రీకాకుళం జిల్లాలో పని చేశారు. జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

# హార్టికల్చర్ అసిస్టెంట్‌లను మాతృశాఖలోకి విలీనం చేయండి

మెళియాపుట్టి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



హార్టికల్చర్ అసిస్టెంట్‌లను మాతృశాఖలోకి విలీనం చేయాలని గ్రామ ఉద్యాన అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు జిల్లా ఉద్యాన అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడారు. హార్టికల్చర్‌లో రెష్నలైజేషన్ చేసి క్లస్టర్ విధానం అమలు చేయాలని, హార్టికల్చర్ అసిస్టెంట్లుకు రెండో విడతగా 661 మందికి హెచ్‌ఈఓ పదోన్నతులు కల్పించాలని అన్నారు. మన రాష్ట్రంలో ఉద్యాన పంటలు 18.23 లక్షల హెక్టార్లలో సాగుచేయబడుతుందని 366.49 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి జరుగుతుందని, పండల ఉత్పత్తిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. ఆయిల్‌పామ్, బొప్పాయి, కోకో, నిమ్మ, టమాటో, కొబ్బరి, మిరప పంటలు ఉత్పాదకతో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. మామిడి, బత్తాయి, పసుపు పంటల ఉత్పాదకతలో దేశంలోనే రెండోస్థానంలో ఉన్నాము. డ్రిప్ మరియు స్ప్రింకర్ పరికరాల సరఫరాలో దేశంలో ఉద్యానరంగంలో మన రాష్ట్రం మంచి ప్రగతి పథంలో ఉంది. ఇటీవల తరుణంలో రాష్ట్రంలో ఉద్యానశాఖ మాత్రం అరకొర నిధులతో సిబ్బంది లేమితో సతమతమవుతూ నిర్లక్ష్యానికి గురైంది. ఇలాంటి ఉద్యానరంగం గతంలో మాదిరిగా మరింత ప్రగతి సాధించాలన్నా రైతన్నకు ఆదాయం రెట్టింపు కావాలన్నా, దేశానికి ఆదర్శంగా నిలవాలన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఉద్యాన హబ్‌గా చేయాలన్నా ప్రభుత్వం ఉద్యాన శాఖపై దృష్టి సారించాల్సి ఉందని అన్నారు.

# నవంబర్ 6, 7 తేదీల్లో నాక్ బృందం పర్యటన

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎన్.స్వామి



ఆముదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగంగా ఆముదాలవలస డిగ్రీ కళాశాలలో నవంబర్ 6, 7 తేదీల్లో నాక్ బృందం పరిశీలించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్ స్వామి తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ 2016లో నాక్ బృందం పరిశీలించి 2.02 క్రెడిట్ గ్రేడ్ పాయింట్స్ ఆన్ ఎవెన్యూస్ అందించారని వివరించారు. ఈ స్థాయి నుంచి ఏ ప్లస్ గ్రేడ్‌కు తీసుకు వెళ్లే దిశగా నిరంతరం తమ అధ్యాపకులతో కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఐదేళ్లకొకసారి ఈ బృందం పరిశీలన చేస్తుందని అన్నారు. అవసరమైన మౌళిక సదుపాయాలు, వనరులు కల్పనలో నాక్ బృందం గ్రేడ్ పాయింట్ అందించడంలో నిర్ణయం చేస్తుందన్నారు. గతంలో అరకొర వసతులు ఉండడం వలన రెండో సైకిల్లో నవంబర్ 6, 7 తేదీల్లో బృందం పరిశీలించనుంది. ఏడు అంశాలపైన బృందం పరిశీలన ఉంటుందన్నారు. ఏడు అంశాలకు 4వేలు మార్కులు ఉంటాయని, ఫోర్ పాయింట్ ర్యాంకు వస్తే ఏ ట్రిబుల్ ప్లస్ వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలు ఏ స్థాయిలో ఉన్నాయి, విద్యార్థులకు ఎంత వరకు అర్థమవుతున్నాయి అనే అంశంపైన అలాగే బోధన అభ్యాసం మూల్యాంకనం పైన పరిశోధనాత్మక అంశం సమాజాభివృద్ధికి తోడ్పాటు వంటి కార్యక్రమాలపైన బృందం పరిశీలన చేస్తుందన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్ ప్రొగ్రెసివ్ పరిపాలనాపరమైన అంశాలు ప్రత్యేకమైన పోకడలు వంటి వాటిపై గ్రేడులు నిర్ణయించి పడతాయన్నారు.

### బీఏ, బీకాంలలో అదనపు సెక్షన్లు..

ఇప్పటికే బీఏ, బీకాంలలో జనరల్ తరగతులు నడిచేవని, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా డిగ్రీలో సింగ్ మేజర్ కోర్సులు ప్రవేశపెట్టగలిగామని వివరించారు. బీఏలో పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బీకాంలో కంప్యూటర్ సైన్స్ అదనపు తరగతులు మంజూరయ్యాయని అన్నారు. 5 ఎకరాల ఆవరణలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి కావల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు యూనివర్శిటీ కమిషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తాను కూడా నాక్ బృందంలో ఎంపికయ్యానని, ఇతర రాష్ట్రాల్లో డిగ్రీ కాలేజీల పరిశీలనకు వెళ్లనున్నానని కూడా తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామయని అన్నారు. నాక్ బృందం పరిశీలించిన తర్వాత మంచి గ్రేడ్ వస్తే మరిన్ని నిధులతో కళాశాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇరువర్గాల కొట్లాట... 11 మందిపై కేసు నమోదు

కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలం విశ్వనాధపురం పంచాయతీ గొల్లపేటకు చెందిన వంజరాపు లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంగూరు హరికృష్ణతో పాటు మరో ఐదుగురుపైన, అదే గ్రామానికి చెందిన అంగూరు హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వంజరాపు లక్ష్మణరావుతో పాటు మరో నలుగురుపైన కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వి.సత్యన్నారాయణ తెలిపారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం హరికృష్ణ ఇంటిలో పోయిన బంగారం, లక్ష్మణరావు భార్య తవిటమ్మ దొంగిలించిందని అనుమానంతో వీరి మధ్య విభేదం చోటు చేసుకుని ఆదివారం కొట్లాటకు దారి తీసింది. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాయపడిన వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# పీజీహెచ్‌ఎంలుగా ఐదుగురికి పదోన్నతి

సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ శాఖలో గత కొంతకాలంగా భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న పీజీహెచ్‌ఎంలుగా ఐదుగురికి పదోన్నతి కల్పించారు. వీరికి సోమవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి కౌన్సిలింగ్ జరిపి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు అందజేశారు. సీతంపేట బాలికల పాఠశాలకు వసంతలక్ష్మి, పిఎల్‌పురం పాఠశాలకు మురళీ, ఎస్.ఎల్.పురం పాఠశాలకు ఎస్.వి.ప్రసాద్, దోనుభాయి పాఠశాలకు సుకుమార్, సవర సిద్ధి మనుగు పాఠశాలకు అబ్బాయి పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, ఉప విద్యాశాఖాధికారి నారాయుడు, ఏఎంఓ కోటిబాబు, సీఎంఓ చిరంజీవి, జిసిడిఓ రాములమ్మ, సూర్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగతో సమస్యలకు శాశ్వత పరిష్కారం

సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పల్లె పండుగతో గ్రామాల్లో సమస్యలు శాశ్వత పరిష్కారం అవుతాయని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం సీతంపేట మండలంలోని పొల్ల గ్రామ సచివాలయంలో పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆదివాసీల నుంచి 192 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కె.సత్యం, వీఆర్వో సుబ్బారావు, ఐటిడిపి ఇన్‌చార్జ్ హిమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



జలుమూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

దివ్యాంగుల సమస్యలపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, నరసన్నపేట ఎమ్మెల్యే రమణమూర్తికి, తెలుగుదేశం పార్టీ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు గురువిల్లి రమణమూర్తి వినతిపత్రం అందజేశారు. వీలైనంత మేరకు త్వరగా దివ్యాంగులు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కొత్తూరు మండల యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొత్తూరు మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని జిల్లా శాఖ అధ్యక్షులు ఎల్.బాబూరావు సోమవారం విలేకర్లకు తెలిపారు. బాబూరావుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించగా, జిల్లా కార్యదర్శులు బి.శ్రీను, జి.మాధవరావులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం కొత్తూరు మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా అవలంగి శోభన్‌బాబు, అధ్యక్షులుగా కరకవలస విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా వాన మధుసూదనరావు, సహాధ్యక్షులుగా దేవరశెట్టి స్వర్ణలత, కర్ర బాలకృష్ణ, కోశాధికారిగా బూడిద వీరభద్రయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పోరెడ్డి దినేష్, సీపీఎస్ కన్వీనర్‌గా తొగిరి రవికుమార్, జిల్లా కౌన్సిలర్లుగా కుదమ తిరుమలరావు, తూతిక సురేష్, డి.ప్రకాష్, ఆర్.ఆర్.ఎం కొండలరావు, బి.సంతు, టి.గణపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా మండల శాఖ కార్యదర్శులుగా బి.రోజా, జి.కృష్ణారావు, పి.ధనుంజయ, ఎన్.లక్ష్మీనారాయణ, జి.గోపి, ఎం.వరదరాజు, జి.గౌరీకుమార్, ఎన్‌సంగమేశు, ఎం.మోహనదాసు, కె.రామకృష్ణలతో పాటు పాఠశాల సముదాయాల ప్రతినిధులుగా వి.గోపాలం, బి.గణేష్, వి.హరనాధరాజు, డి.కృష్ణారావు, ఎం.కొండయ్య, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా ప్రతినిధులు నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

# ఎన్డీఏ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి

ఆముదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఎన్డీఏ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. తొగరాం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 1.39 కోట్ల రూపాయలతో నిర్మించిన అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తొగరాం గ్రామంలో 1.39 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లెపండుగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, బీటీ రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్దఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. ఉపాధి నిధులతో ఆముదాలవలస మండలంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరావు, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షులు నూకరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు మొదలవలస రమేష్, బోర గోవిందరావు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ప్రతి ఇంటిలో దీపావళి జ్ఞానజ్యోతి వెలుగులు వెలగాలి

నరసన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఈ నెల 31న దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక తలసముద్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పోలాకిలోని జగన్నాథ పురంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞానవేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాన్నితో శిష్యుల తలలో జ్ఞానజ్యోతి వెలగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంటిలో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివశించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంది అని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగలోని నిజమైన రహస్యం. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని చెప్పారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్ రాము, జ్యోతి, రమేష్, గోపాల్, ప్రదీప్, తిరుమల, సాయి, మౌనిక, కళ్యాణి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఖండ్యాంలో ఘనంగా జాతీయ ఆయుష్ వారోత్సవాలు

రేగిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలం ఖండ్యాం గ్రామంలో ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 9వ జాతీయ ఆయుష్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆయుర్వేద ఔషదాలు రెగ్యులర్‌గా అలవాటు చేసుకోవాలని, రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని, రోగాలు రాకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు బాల్యం నుంచే యోగాసనాలు వేయడం, ధ్యానం, వాకింగ్ చేయడం, ఆటలు ఆడుట మొదలగు మంచి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. తర్వాత ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ధన్వంతరి జయంతి సందర్భంగా ఖండ్యాం గ్రామం రామాలయం దగ్గర ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మోకాళ్ల నొప్పులు, కీళ్లనొప్పులు, వాతరోగాలు, చర్మరోగాలు, శ్వాసరోగాలు, జీర్ణకోశ రోగాలు, స్త్రీరోగాలు మొదలగు వాటికి ఉచితంగా ఆయుర్వేద మందులు ఇవ్వబడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖండ్యాం జెడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు గులివిందల నాగభూషణదొర, సహాయకురాలు నక్క హేమలత పాల్గొన్నారు.

# గ్రామసభలతో భూసమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గ్రామాల్లో రైతులకు ఉన్న భూమి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మున్సిపాలిటీలో 20వ వార్డు రావికంటిపేట గ్రామంలో భూమి రీసర్వే గ్రామసభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భూములు రీసర్వే చేసిన గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని, ఈ సభల ద్వారా ఎటువంటి సమస్యలు ఉన్నా రైతులు నేరుగా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో భూములు రీసర్వే చేసిన సమయంలో రైతుల సర్వే నెంబర్లు, పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఉంటే వాటిని సరి చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ సమస్యలను ఈ సభల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూశాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డులు తారుమారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ టైటిలింగ్‌లో జరిగిన మోసాలపై రైతులకు వివరిస్తూ ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని తెలుపుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, సనపల ఢిల్లేశ్వరరావు, బోర గోవిందరావు, కింజరాపు శివ, పొన్నాన ఆదినారాయణ, తహశీల్దార్ రాంబాబు, ఆర్ఐ పప్పల గోవిందరావు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జోరుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు

కొత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మరియు కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరిపినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ రైతాంగం పండించిన జునుములు, గుమ్మడికాయలు, అరటిపళ్లు, బెల్లం, అరటికాయలు, దురదకంద, సీమ పెండలం, వంకాయలు తదితర పంటలు అమ్మకం జరిపినట్లు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 31 దీపావళి కావడంతో అమ్మకాలు మరింత జోరందుకున్నాయన్నారు. అలాగే వచ్చేవారం చవితి కావడంతో చిలగడ దుంపలు, గుమ్మడికాయలు, జనుములు, బెల్లం, అరటిపళ్లు కావాలని కోరుతూ వినియోగదారులు పోటెత్తడం విశేషం. వినియోగదారుల అభీష్టం మేరకు ఆ వారంలో అన్ని రకాల ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేస్తామని మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ వినియోగదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఎ.లలిత, కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, దమణమ్మలతో పాటు వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

# సీతంపేట హౌసింగ్‌లో రెగ్యులర్ ఏఈని నియమించాలి



సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఐటీడీఏ కేంద్రంగా నిర్వహిస్తున్న హౌసింగ్ కార్యాలయంలో ఐదు సంవత్సరాలుగా రెగ్యులర్ ఏఈ లేకపోవడం గృహ నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని వెంటనే ఏఈని నియమించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు, సీఐటియు నాయకులు భాస్కరరావు అధికారులకు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో 1170 ఇళ్లు నిర్మాణం పూర్తి కాక బిల్లులు రాక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. గత 5 సంవత్సరాల నుంచి గృహ నిర్మాణశాఖకు శాశ్వత ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్ లేరని ఈ విషయంపై పీఓ, జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనకు ఇవ్వడం లేదన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలి

సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సీతంపేట ఐటిడిఎ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి అవసరాలను ప్రతి ఆవాసంలో గుర్తించాలని మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని స్పష్టం చేశారు. ఏ గ్రామంలో కూడా తాగునీరు లేదు అనే ప్రశ్న తలెత్తరాదని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీరు కొరత లేకుండా శాశ్వత సర్వే చేయాలని ఆయన స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ పనుల ప్రగతి వివరాలు అందించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. రహదారుల పనులను క్వాలిటీ తనిఖీలు పూర్తయిన తర్వాత మాత్రమే బిల్లులు చెల్లింపు జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్య నిర్వహక ఇంజనీర్ సింహాచలం, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SAVALAPURAPU RAJARAO S/o late Moyiyya, R/at Plot no 20, 3rd line, near amma residency Indiranagar Colony, Srikakulam town, Post & Mandal and District. A.P. State Pin-532001. my wife name is changed from UMA SAVALAPURAPU (old name)to SAVALAPURAPU AKKAMMA (new name) in my passport. Shall henceforth be known as AKKAMMA SAVALAPURAPU for all practical purposes.

29-10pg10fSO.qxd:29-10pg10fSO.qxd 1/1/02 7:35 AM Page 1



# ఆసియా కప్ ఛాంపియన్‌గా అఫ్ఘాన్



## 7 వికెట్ల తేడాతో శ్రీలంక చిత్తు

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ జట్టు చరిత్ర సృష్టించింది. ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసి తొలిసారిఛాంపియన్‌గా ఆవిర్భవించింది. ఈ టోర్నీలో ఇంతకు ముందు 5 ఎడిషన్లు ఇప్పటి వరకూ ఈకప్‌ను టీమిండియా ఒక సారి గెలుచుకోగా, పాకిస్థాన్, శ్రీలంకలు 2సార్లు కైవసం చేసుకున్నాయి. ఒమన్‌లోని అల్ ఎమిరేట్స్ మైదానంలో శ్రీలంక-ఎ టీమ్‌పై జరిగిన ఎమర్జింగ్‌టీమ్ ఆసియా కప్ ఫైనల్లో ఆఫ్ఘనిస్థాన్-ఎ జట్టు 7 వికెట్ల తేడాతో ఓడించి తొలిసారిగా ఛాంపియన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో తొలిసారి ఫైనల్‌కు అర్హత సాధించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఛాంపియన్ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ నువానిందు ఫెర్నాండో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 133 పరుగులుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టుకు శుభారంభం లభించ లేదు. కేవలం 15 పరుగులకే ఆ జట్టు 4 వికెట్లు పడిపోయాయి. దీని తర్వాత, సహాన్ అరాచ్చి జట్టుకు ముఖ్యమైన ఇన్నింగ్స్ ఆడి హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ అతనికి జట్టులోని ఇతర బ్యాటర్ల నుండి మద్దతు లభించలేదు. పవన్ రత్నాయక్ 20 పరుగులు చేయగా, లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ నిమేష్ విముక్తి కూడా 19 బంతుల్లో ఒక సిక్సర్, ఒక బౌండరీ సహాయంతో 23 పరుగుల ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను ఆడాడు. సహాన్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించి 47 బంతుల్లో 6 బౌండరీల సాయంతో 64 పరుగులు చేశాడు. ఆఫ్ఘనిస్థాన్ తరపున బిలాల్ సమీ 3 వికెట్లు తీయగా, అల్లా గజన్‌ఫర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు కూడా శ్రీలంక ఇచ్చిన తొలి షాక్ తగిలింది. ఓపెనర్ జుబైద్ అక్బరీ ఇన్నింగ్స్ తొలి బంతికే ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరుకున్నాడు. ఆ తర్వాత సెడికుల్లా అటల్, కెప్టెన్ దర్విష్ రసూలీ రెండో వికెట్‌కు 42 పరుగులు జోడించాడరు. కానీ ఈసారి కెప్టెన్ రసూలీ 20 బంతుల్లో 24 పరుగులు చేసి వికెట్‌ను లొంగిపోయాడు. నాలుగో స్థానంలో వచ్చిన కరీం జనత్ 27 బంతుల్లో 3 భారీ సిక్సర్లతో 33 పరుగులుచేసి పెవిలియన్ చేరాడు. చివరి వరకూ నిలిచి ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు విజయ ఇన్నింగ్స్ ఆడిన సెడికుల్లా అటల్ 55 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో అజేయంగా 55 పరుగులు చేసి జట్టుకు చారిత్రాత్మక విజయం అందించాడు. ఆఖర్లో కేవలం 6 బంతుల్లోనే 16పరుగులు చేసిన మహ్మద్ ఇషాక్ కూడా జట్టు విజయానికి కారణమయ్యాడు.



మనీషా నితేశ్ శివరాజన్ సుకంత్

## జపాన్ పారా బ్యాడ్మింటన్ టోర్నీలో..
# శివరాజన్‌కు 2 స్వర్ణాలు
### ఒక్క చివరి రోజే 5 పతకాలు

**న్యూఢిల్లీ:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత్‌కు రికార్డు స్థాయిలో పతకాలు దక్కాయి. ఇటీవలే పారిస్ వేదికగా ముగిసిన పారాలింపిక్స్-2024లో రికార్డు స్థాయిలో పతకాలు సాధించిన భారత్ పారా షట్లర్లు జపాన్ ఇంటర్నేషనల్ టోర్నీలోనూ అమోఘమైన ప్రదర్శన చేశారు. పారా షట్లర్లు తమ సత్తా జపాన్ పారా బ్యాడ్మింటన్‌లో కూడా చూపించడంతో భారత్ ఖాతాలో ఏకంగా 24 పతకాలు నమోదయ్యాయి. ఇందులో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 9 కాంస్య పతకాలే ఉన్నాయి. ఎస్‌హెచ్-6 సింగిల్స్‌లోను, అలాగే డబుల్స్ కేటగిరీల్లో శివరాజన్ సొలైమలై 2 స్వర్ణాలు కొల్లగొట్టాడు. ఎస్‌హెచ్-6 ఫైనల్లో శివరాజన్ 21-16, 21-16తో వియత్నాంకు చెందిన వొంగ్‌ను చిత్తు చేశాడు. మరో షట్లర్ సుకంత్ కదం సైతం పురుషుల సింగిల్స్ ఎస్ఎల్-4 విభాగంలో స్వర్ణ పతకం నెగ్గగా, ఎస్ఎల్-3, ఎస్ఎల్-4 డబుల్స్ ఈవెంట్స్‌లో దినేశ్ రాజ్యతో కలిసి రజతం సాధించాడు. పారాలింపిక్స్ ఛాంపియన్ కుమార్ నితేశ్ ఎస్ఎల్-3ఫైనల్స్‌లో ఓడి రెండో స్థానంలో రజతంతో సరిపెట్టుకున్నాడు. ఇక మహిళల ఎస్‌యూ-5 విభాగంలో మనీషా రామదాస్ బంగారు పతకం సాధించింది.

## యూరోపియన్ కప్ విజేత చెస్ క్లబ్
### కీలక పాత్ర పోషించిన భారత్ ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరోపియన్ చెస్ క్లబ్ కప్ (యూసిసిసి) టీమ్ టోర్నమెంట్ విజేతగా రిపబ్లిక్‌కు చెందిన నోవీ బోర్ చేస్ క్లబ్ జట్టు నిలిచింది. 68 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ టీమ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో నోవీ బోర్ క్లబ్ జట్టు టైటిట్ నెగ్గడం ఇది మూడోసారి. ఈ జట్టులో భారత్‌కు చెందిన ఆటగాళ్లు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్లేయరు ఉండటం విశేషం. 2013లోను, 2022లోనూ ఈ జట్టుకే టైటిట్ లభించింది. సెర్బియాలో ముగిసిన ఈ టోర్నీలో మొత్తం 84 జట్లు పోటీ పడ్డాయి. నిర్ణీత 7 రౌండ్ల తర్వాత నోవీ బోర్ క్లబ్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆరు మ్యాచ్‌ల్లో నెగ్గిన నోవీ బోర్ జట్టు ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుకొని టోర్నీని అజేయంగా ముగించింది. ఈ జట్టులో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్, చెక్ రిపబ్లిక్‌లో స్థిరపడ్డ పెంటేల హరికృష్ణ, భారత్ గ్రాండ్ మాస్టర్, మహారాష్ట్ర ప్లేయర్ విదిత్ సంతోష్ గుజరాతి నోవీ బోర్ జట్టుకు టైటిల్ దక్కడంలో కీలక పాత్ర పోషించారు. హరికృష్ణ 6 గేమ్‌లు ఆడి 3.5 పాయింట్లు సాధించగా, విదిత్ కూడా 6 గేములు ఆడి 4 పాయింట్లు సంపాదించాడు. జర్మనీకి చెందిన విన్సెంట్ కెమెర్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన డేబిడ్ నవారా, స్పెయిన్‌కు చెందిన డేవిడ్ అంటోన్ గిజరో, చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ డాయ్ వాన్ ఎన్గుయెన్, స్వీడన్‌కు చెందిన నీల్స్ గ్రాండెలియస్, పోలాండ్‌కు చెందిన మాటెజ్ బార్టెల్ విజేత జట్టులో ఇతర సభ్యులుగా ఉన్నారు. ఇక భారత్ నవంబర్ వన్, ప్రపంచ నాలుగో ర్యాంకర్ ఇరిగేశి అర్జున్ సభ్యుడిగా ఉన్న అల్కాలాయిడ్ క్లబ్ (నార్త్ మెసెడోనియా) 12 పాయింట్లతో రన్నరప్‌గా నిలచింది. అర్జున్ 7 గేములు ఆడి 5.5 పాయింట్లు స్కోరు చేశాడు. 11 పాయింట్లతో రొమేనియాకు చెందిన వాడోస్ చెస్ క్లబ్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. కాగా మహిళల విభాగంలో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్ సభ్యురాలిగా ఉన్న గడరుడ అజ్కా బీఎస్‌కే క్లబ్ జట్టు 11 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది.



## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అండర్-23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. అల్బేనియాలో ముగిన ఈ టోర్నీలో పురుషుల ఫ్రీస్టయిల్-57 కేజీల విభాగంలో భారత్ రెజ్లర్ చిరాగ్ చికారా పడిసి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కీర్గిస్తాన్‌కు చెందిన అబ్దీమాలిక్ కరాచోవ్‌తో జరిగిన ఫైనల్లో చిరాగ్ 4-3 పాయింట్ల తేడాతో విజయం సాధించాడు, పారిస్ ఒలింపిక్స్-2022లో కాంస్య పతక విజేత అమన్ సెహ్రావత్ తర్వాత ప్రపంచ అండర్-23 ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం నెగ్గిన రెండో భారతీయ రెజ్లర్‌గా చిరాగ్ గుర్తింపు పొందాడు.

# ఇక నో పెనాల్టీ రన్స్



## దేశవాళీ క్రికెట్‌లో మార్పులు
## బిసిసిఐ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం సవరణలు కూడా చేసింది. ప్రధానంగా పెనాల్టీ పరుగులకు సంబంధించి రూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లకు భారత్ క్రికెట్ బోర్డు నోట్ పంపించింది. ఇప్పటి వరకూ బ్యాటర్ బంతిని బాదినప్పుడు దానిని ఆపే క్రమంలో ఫీల్డింగ్‌కు సంబంధించిన పరికరాలు, వస్తువులను తాకినప్పుడు బ్యాటింగ్ జట్టుకు పెనాల్టీ రూపంలో అదనంగా పరుగులు ఇచ్చేవారు. కానీ ఇకపై అలా ఇవ్వడం కుదరకుండా క్రికెట్ బోర్డు మార్పులు చేసింది. ఇక నుండి అలా అనుకోకుండా జరిగినా, దానిని మోసపూరిత ఫీల్డింగ్‌గా పరిగణించరు. అప్పుడు ప్రత్యర్థికి ఎలాంటి పెనాల్టీ పరుగులు ఇవ్వరు. ఫీల్డింగ్ చేస్తున్న ప్లేయర్ నుండి పొరపాటున బంతి చేజారితే అదే సమయంలో ఆ బంతి ఏదైనా పరికరం, క్లాత్, లేదా ఇతర వస్తువులపై పడినా, దానిని ఇల్లీగల్ బంతిగా పరిగణించరు. వికెట్ కీపింగ్ గ్లోవ్‌లు, ఫీల్డర్ క్యాప్‌లుకింద పడినప్పుడు బంతి తగిలినా పెనాల్టీ పరుగులు ఇవ్వరు. బంతి ఇంకా గేమ్‌లోనే ఉన్నట్లే. అదే సమయంలో వికెట్ పడినా కూడా దానిని సరైందిగానే ప్రకటించనున్నారు.

ఈ సవరణ చేసిన నిబంధనలు ఇకపై జరగబోయే దేశవాళీ క్రికెట్‌లో అమలు అవుతాయని భారత్ క్రికెట్ బోర్డు తెలిపింది. అలాగే ఇంతకుముందు ఫీల్డర్ బంతిని పట్టుకునే క్రమంలో కింద పడి ఉన్న వస్తుకు తాకితే అప్పటితో ఆ బంతి డెడ్ అయిపోతుంది. అప్పుడు పెనాల్టీ పరుగులు ప్రత్యర్థి జట్టుకు ఇస్తారు.

ఒక వేళ అప్పటికే బ్యాటర్లు కొన్ని రన్స్ చేసి ఉంటే, అవి కూడా అదనంగా కలుస్తాయి. అదే సమయంలో ఎందుకు పెనాల్టీగా ఇచ్చాం అనేది కూడా ఇరు జట్ల కెప్టెన్లకు అంపైర్లు తెలపాలి. ఆ ఓవర్‌లో బాల్‌ను కౌంట్ చేయరు. ఇప్పుడీ నిబంధనలనే భారత్ క్రికెట్ బోర్డు సవరణలు చేసింది. ఉద్దేశ్య పూర్వకంగా బంతి సదరు వస్తువులను తాకలేదని అంపైర్లు అనుకుంటే, దానిని మోసపూరితంగా భావించక్కర్లేదు. సరైన బంతిగానే పరిగణించి, అప్పుడు ఏ రిజల్ట్ వస్తుందో దానినే అమలు చేయనున్నారు.

## వాణిజ్యం
# 80వేల మార్క్‌ను అధిగమించిన సెన్సెక్స్

**ముంబై, అక్టోబరు 28:** దేశీయమార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా గత ఐదు సెషన్లలో నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం బలంగా పుంజుకున్నా యి. ఆసియా మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలు, కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు తో బుల్ మళ్లీ పరుగులు పెట్టింది. ఫలితంగా సెన్సెక్స్ మళ్లీ 80వేల మైలురాయిని దాటగా, నిఫ్టీ 24,300పైన స్థిరపడింది. చివరికి సెన్సెక్స్ 602.75 పాయింట్లు పెరిగి 80,005.04 పాయింట్ల వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,134-24,492 పాయింట్ల మధ్య కదలాడి చివరికి 158.35 పాయింట్ల లాభంతో 24,339.15 పాయిం ట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, విప్రో వంటి షేర్లు పుంజుకున్నాయి. కోల్ ఇండియా, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచి 3.8శాతం, మెటల్ సూచి 2.5 శాతం మేర పెరిగాయి. స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీ వల వరుస నష్టాలు చవిచూశాయి. స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవల వరుస నష్టాలు చవిచూశాయి. నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటే జీవనకాల గరిష్టాల నుంచి దాదాపు 8శాతం మేర కుంగింది. ఇదే అవకాశంగా భావించి ఇన్వెస్టర్లు కనిష్టాల వద్ద కొనుగోళ్లు జరపడం సూచీల ర్యాలీకి ప్రధాన కారణంగా అనలిస్టులు విశ్లేషి స్తున్నారు. ఆసియా మార్కెట్లు లాభాల్లో ప్రారంభమవ డంతో దేశీయ మార్కెట్ సూచీలు అదే బాటలో పయనిం చాయి. జపాన్ నిక్కీ భారీ లాభాల్లో కొనసా గగా, ఆస్ట్రేలియా, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లూ పాజిటివ్‌గా కదలాడాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గమూ మరో కారణం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పటికీ, చమురు, న్యూక్లియర్ వంటి వాటి జోలికి పోకపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చు కున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన కొంతమేర తగ్గింది. దీంతో బ్రెంట్‌క్రూడాయిల్ బ్యారెల్ సోమవారం 3 డాలర్ల మేర క్షీణించి 72 డాలర్ల వద్ద కొనసాగింది.



# క్విక్ కామర్స్ రంగంలోకి టాటా గ్రూప్!

**ముంబై, అక్టోబరు 28:** ప్రస్తుతం మన దేశంలో క్విక్ కామర్స్ బిజినెస్ రంగానికి కస్టమర్ల నుంచి ఆదరణ భారీగా పెరుగు తోన్న విషయం విదితమే. క్విక్ కామర్స్ సంస్థలు ఆర్డర్ చేసిన కొన్ని నిమిషాల్లోనే ప్రొడక్ట్‌లను డెలివరీ చేస్తున్నాయి. ఆయిల్ నుంచి మొదలుకొని స్మార్ట్‌ఫోన్స్ వరకు క్విక్ కామర్స్‌లో అందుబాటులోకి వచ్చేస్తు న్నాయి. ఇప్పటికే బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో వంటి సంస్థలు క్విక్ కామర్స్ సేవలందిస్తుండగా, తాజాగా ఈ రంగంలోకి ప్రవేశించేందుకు టాటా ప్లాన్ చేస్తోంది. కాగా టాటాగ్రూప్ ఆధ్వర్యం లోని బిగ్‌బాస్కెట్ ద్వారా ఇ-కామర్స్, క్రోమా ద్వారా ఎలక్ట్రానిక్స్ టాటా క్లిక్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్ సేవలు, టాటా 1ఎంజి ద్వారా ఫార్మసీ సేవలు వినియోగదారులకు అందిస్తోంది. దీంతో వీటన్నింటినీ ఏకం చేస్తూ న్యూఫ్లాష్ పేరుతో ఈ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సేవలను ముందుగా దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో అందించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో కంపెనీకి కస్టమర్లు ఉండడంతో కొత్తగా ప్రారంభించే వ్యాపారానికి కూడా వీరి హెల్ప్ ఉంటుందని సంస్థ భావిస్తోంది.




# సుజుకి 'హాయబుసా' బైబ్యాక్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** భారతదేశంలో సుజుకి మోటార్ సైకిల్ విక్రయిస్తున్న అత్యంత ఖరీదైన బైక్ 'హాయబుసా'కు రీకాల్ ప్రకటించింది. రూ.15 లక్షల కంటే ఎక్కువ ఖరీదైన బైకుకు కంపెనీ ఎందుకు రీకాల్ ప్రకటించింది. మూవడ తరం హాయబుసా లలో బ్రేక్ సమస్య ఉన్నట్లు గుర్తించిన సుజుకి మోటార్ సైకిల్ స్వచ్ఛందం గానే రీకాల్ ప్రకటించింది. 2021 మార్చి- 2024 సెప్టెంబర్ మధ్య తయారైన సుమారు 1,056 బైకులలో ఈ సమస్య ఉన్నట్లు తెలిసింది. ఇది బైక్ రైడర్లను ప్రమాదం లోకి నెడుతుంది. ఇప్పటి వరకు ఈ సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు కాలేదు. కానీ భవిష్యత్తులో ఈ సమస్య వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భావించిన కంపెనీ ముందుగానే రీకాల్ ప్రకటించింది. త్వరలోనే దీనిని పరిష్కరిస్తుందని తెలిసింది. దీని కోసం కస్టమర్ల నుంచి డబ్బు వసూలు చేయదు. ఈ సర్వీస్ పూర్తిగా ఉచితం.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.